


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 339 • పేజీలు : 12 • శనివారం 31 ఆగస్టు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


◆ చెట్లను పెంచడం బాధ్యతగా తీసుకుందాం..

◆ రాష్ట్రంలో మియావకీ విధానంలో వనాల అభివృద్ధి

◆ తక్కువ విస్తీర్ణంలో తక్కువ ఖర్చుతో పచ్చదనం పెంపు

◆ మొక్కలను పెంచడం, సంరక్షించడం అలవాటుగా తీసుకోవాలి

◆ రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే బాధ్యతను తీసుకుందాం

◆ గత ప్రభుత్వ హయాంలో రూ.19 వేల కోట్ల ఎర్రచందనం, సహజ వనరుల దోపిడీ

◆ మేం పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం ఇస్తాం

◆ కూటమి ప్రభుత్వంలో మొక్కల పెంపకం మీద ఎక్కువగా దృష్టి పెడతాం





# భావితరాల కోసం మొక్కలు నాటాలి..

## వనమహోత్సవంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**మంగళగిరి,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** 'అరణ్య కాండమ్ చదివితే మొక్కలు, చెట్ల విశిష్టత తెలుస్తుంది. చెట్లు నుంచి మనం ప్రతి రోజూ ఎంత ప్రయోజనం పొందుతున్నామో అర్థం అవుతుంది. వృక్షాలకు మనం ఎంత రుణపడ్డామో తెలుస్తుంది. చెట్టును పదిమంది సంతానంతో సమానంగా చూస్తారు. కోనసీమ ప్రాంతంలో కొబ్బరి చెట్టును ఇంటి పెద్ద కొడుకుగా భావిస్తారు. ఓ చెట్టు చేసే మేలు అంతాఇంతా కాదు. పచ్చదనంతో రాష్ట్రం సుందరంగా, శుభకరంగా ఉంటే అది ప్రజలందరికీ మంచిద'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , అటవీ, పర్యావరణ, శాస్త్ర మిగతా 7లో

# నాలుగోసారి విజయం మాదే..!

◆ 2029 ఎన్నికల్లోనూ మరోసారి గెలిచి చూపిస్తాం..

◆ గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో మోదీ సంచలన వ్యాఖ్య

◆ విపక్షాలపైనా విరుచుకుపడ్డ ప్రధాని నరేంద్ర మోదీ

◆ 2024లో మాత్రం మెజార్టీ మార్కును సాధించలేక పోయాం

◆ గ్రామాల్లో ఇంటర్నెట్, విద్యుత్ కనెక్షన్లు లేవు అని ప్రచారం

◆ దశాబ్ది కాలంలో భారత్ గణనీయ పురోగతి సాధించింది..

**ముంబయి, ఆగస్టు 30 :** 2029 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా నాలుగోసారి విజయం సాధించి రికార్డు సృష్టిస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో భాజపా పూర్తి మెజార్టీ సాధించలేదని, దాంతో తాను ప్రజాదరణ కోల్పోయానని కొందరు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారని అన్నారు. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో పాల్గొన్న మోదీ.. 2029 ఎన్నికల్లో మళ్లీ విజయం సాధిస్తామని పేర్కొన్నారు. 'ఇది ఐదో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్. 2029లో జరిగే సమావేశాలకూ వస్తాను. గతంలో భారత్‌కు వచ్చే విదేశీ అతిథులు ఇక్కడి సంస్కృతిక మిగతా 7లో



# మరింత కఠినంగా చట్టాలు

- కోల్‌కతా ఘటన నేపథ్యంలో రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్య

**న్యూఢిల్లీ,ఆగస్టు 30 :** పశ్చిమ బెంగాల్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈనేపథ్యంలో దేశంలో మహిళల భద్రత కోసం ఇంకా ఎంతో చేయాల్సి ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం తీవ్ర మిగతా 7లో



# ఆందోళన కలిగిస్తున్న ఎంపాక్స్

- పాశ్చాత్య దేశాల్లో పెరుగుతున్న కేసులు
- అప్రమత్తం అయిన భారత ప్రభుత్వం

**న్యూఢిల్లీ,ఆగస్టు 30 :** కరోనా పీడ వదిలిందనుకుంటే ఏదో ఒక మాయదారి రోగం దాపురిస్తోంది. తాజాగా ఇప్పుడు మిగతా 7లో



# గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గేనా

**న్యూఢిల్లీ,ఆగస్టు 30 :** వచ్చే నెల 1న ప్రభుత్వం సామాన్యులకు శుభవార్త చెప్పబోతోంది. గ్యాస్ సిలిండర్ ధరలతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ మీడియాలో వార్తలు వసు_్తన్నాయి. సెప్టెంబర్ 1 నుంచి ఇంటి అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ. 50.. వాణిజ్య సిలిండర్ల మిగతా 7లో



## పట్టా భూముల నుండి ఇసుక సేకరణకు

# త్వరలో జిఓ..



◆ ఉచిత ఇసుక అమలులో జిల్లా కలెక్టర్లు రోజువారీ సమీక్షించండి

◆ గనులు,అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా

**అమరావతి,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు ఉచిత ఇసుక పంపిణీ విషయంలో రోజువారీ సమీక్షలతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా మిగతా 7లో



## బంగాళాఖాతంలో

# అల్పపీడనం

- తెలుగు రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు
- శనివారానికి వాయుగుండంగా మారే అవకాశం

**విశాఖ,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడింది. ఇది శనివారానికి మిగతా 7లో

## విద్యా ప్రమాణాలు

# మెరుగుపరచండి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి - విద్యాశాఖ మంత్రి నారా లోకేష్



**విశాఖపట్నం,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** పాఠశాలల్లో విద్యార్థుల బోధన విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మధురవాడ చంద్రంపాలెం జెడ్.పీ. హైస్కూల్ ను సందర్శించిన రాష్ట్ర విద్యా ,ఐటి మిగతా 7లో

## నేడు పులివెందులకు

# జగన్



◆ నేటి నుంచి మూడురోజుల పాటు పులివెందులలో జగన్ పర్యటన

**అమరావతి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పులివెందుల పర్యటన మిగతా 7లో

## ఆడపిల్లలకు భద్రత

# ఏదీ..?



◆ గుడ్లవల్లేరు ఘటన కలచి వేసింది..

◆ ఆడపిల్ల తల్లిగా తనకూ భయమేసింది..

◆ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ అమానవీయ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని మిగతా 7లో

## అమ్మాయిల వాష్‌రూమ్‌లో

# రహస్య కెమెరాలు



- ఆందోళనకు దిగిన హాస్టల్ విద్యార్థినులు.. - సీనియర్ విద్యార్థిపై దాడి..పోలీసులు తనిఖీలు - గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో కలకలం - విచారణకు ఆదేశించిన మంత్రి లోకేశ్

**విజయవాడ,ఆగస్ట్ 30 (ఆంధ్రపత్రిక):** తెలుగు రాష్ట్రాలను కుదిపేసే ఘోరం కృష్ణాజిల్లాలో వెలుగులోకి వచ్చింది. అమ్మాయిల హాస్టల్ బాత్రూమ్‌లో కెమెరాలు పెట్టి ఆ వీడియోలను కావాల్సిన వాళ్లకు షేర్ చేస్తున్న దుర్ఘటన ఇప్పుడు సంచలనంగా మారుతోంది. దీన్నో మిగతా 7లో

## వైసిపికి వరుస

# షాక్‌లు

◆ కర్రి పద్మశ్రీ,బల్లి కల్యాణ్ చక్రవర్తి పార్టీకి గుడ్‌బై

◆ పార్టీకి,ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా?

◆ ఏ పార్టీలో చేరుతారో అన్నదానిపై ఉత్కంఠ..




**అమరావతి,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** ఏపీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీకి ఆ పార్టీ నేతలు వరుసగా గుడ్ బై మిగతా 7లో

## విచారణ కమిషన్ ముందు

# నటి జత్వానీ

◆ జరిగిన అన్యాయంపై పూర్తి వివరాలు అందజేత

◆ గెస్ట్‌హౌస్‌లో బంధించి..వేధించిన పోలీసులపై ఫిర్యాదు

◆ ఆరోపణలు నమోదు చేసుకున్న ఏపి పోలీసులు...



**విజయవాడ,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** ముంబయి నటి కాదంబరి జెత్వానీ కేసు విషయంలో ప్రభుత్వం ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించిన క్రమంలో నటి జెత్వానీ శుక్రవారం విజయవాడకు వచ్చారు. మధ్యాహ్నం ఆమె పోలీస్ కమిషనర్‌ను కలిశారు. ఏసీపీ మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# విపత్తుల వేళ

ప్రకృతి వైపరీత్యాలు ఈ సృష్టి ప్రారంభం నుంచి ఉన్నాయి. ఈ వైపరీత్యాలకు ఎంతో జీవరాశి మనుగడ కోల్పోయింది. లక్షల సంవత్సరాల ఈ పరిణామంలో భౌగోళి క స్వరూపాలు కూడా ఎన్నోసార్లు మార్పులకు గురయ్యాయి.మానవాళి మనుగడ ప్రారంభమైన నాటినుంచి, బతుకుపయనంలో భాగంగా వలసలు జరుగుతూనే ఉన్నా యి. పల్లెలు,పట్టణాలు,నగరాలు అలా ఏర్పడినవే.మనిషికి – నీటికి ఉన్న సంబంధం విడదీయలేనిది. ఆధునికనాగరికత,సంస్కృతి వేళ్లూనుకుంది నదీ పరీవాహక ప్రాంతాల లోనే. వాగులు,వంకలు,కాలువలు, చెరువులు,బావులు,తోటలు, అడవులు, నదులు, సముద్రాలు, కొండలు,కోనలు,గుట్టల దగ్గర జనావాసాలు ఏర్పడ్డాయి. నాగరికత అభివృద్ధి చెందే కొద్దీ పట్టణ,నగర నిర్మాణాలు ఊపందుకున్నాయి.చదువు, ఉద్యోగం, ఉపాధి కోసం పల్లెసీమల నుంచి పట్నవాసాలు పెరిగాయి. ఈ ప్రగతిలో భాగంగా పల్లెలు పట్టణాలుగా,పట్టణాలు, నగరాలుగా,నగరాలు, మహానగరాలుగా రూపాంతరం చెందాయి.జనాభా,జనసాంద్రత, వాహనాలు,పరిశ్రమలు, వ్యాపారాలు, విందు వినోద కేంద్రాలు,విద్యాలయాలు, కార్యాలయాలు అసంఖ్యాకంగా పెరిగాయి.సాంకేతికత పెరిగింది, అక్షరాస్యత పెరిగింది.మనిషి అవసరాలు పెరిగాయి.అవసరాల నుంచి ఆశ, అత్యాశ,దురాశలు కూడా గణనీయంగా పెరిగాయి. వీటికి తగ్గట్టుగా పట్టణ నిర్మాణ ప్రణాళికలు పెరగలేదు.ఆరోజు సుఖం తప్ప,రేపటి గురించి ఆలోచన లేదు.ఈ కారణాల వల్లనే, ఇలా వర్షాలు,తుపాన్లు,వరదలు వచ్చినప్పుడల్లా పాట్లు పెరుగుతున్నాయి తప్ప, తరగడం లేదు.అది హైదరాబాద్ వంటి మహానగరమైనా ఆంధ్రప్రదేశ్‌లోని ఊర్లయినా తీరు ఒకటే. అవే కడగళ్ళు,అవే కన్నీళ్లు. ముంబయి, చెన్నై,హైదరాబాద్, విజయవాడ అన్ని చోట్ల ఇవే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నీళ్ల ప్రవాహంలో ఇళ్ళు,పొలాలు, పంటలు కొట్టుకుపోతున్నాయి. వాతావరణ శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం,రవాణా,కమ్యూనికేషన్ పెరిగిన తర్వాత ప్రాణ నష్టం కొంత తగ్గింది కానీ,కష్ట నష్టాలు ఇసుమంత కూడా తగ్గక పోగా, పెరుగుతున్నాయి.దీనికి కారణాలు మానవ తప్పిదాలుగానే భావించాలి.కుంటలు,చెరువులు బావులు, తోటలు, లోతట్టు ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టడం,ఇబ్బడిముబ్బడిగా ఆవాసాలు పెరగడం వల్ల ఈ కష్టాలు ఎదురవుతున్నాయి.వీటన్నింటినీ ఆక్రమించి,దురాక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. 10మంది నివసించాల్సిన చోట 100మంది ఉంటున్నారు. మారుతున్న పట్టణస్వరూపం, పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటుచెయ్యడం లేదు. కొత్తగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లోనూ ఇదే తంతు కొనసాగుతోంది.గృహ అవసరాల పేరుతో,రియల్ ఎస్టేట్ పేరుతో అడ్డగోలుగా అనుమతులు ఇవ్వడం మొదలైన కారణాల వల్ల జలవిలయంలో మనిషి చిక్కుంటు న్నాడు.విద్యుత్ ఘాతాలకు గురవుతున్నాడు. కరెంట్ పోయి కటికి చీకట్లో మగ్గుతు న్నాడు. తప్పెవరిది?వ్యక్తులదీ,వ్యవస్థలదేనని చెప్పాలి. గత టీ ఆర్ ఎస్ పాలనా కాలంలో తెలంగాణలో మిషన్ కాకతీయ అనే వినూత్న పథకానికి శ్రీకారం చుట్టారు.చెరువుల పునరుద్ధరణ ఈ పథకంలోని ముఖ్యఉద్దేశ్యం. కొంతకాలం బాగానే నడిచింది. ఎందుకో!మళ్ళీ ఆగిపోయింది. ఈ పథకం అజరామరంగా సాగితే, ఒకప్ప టి మంచి వాతావరణం మళ్ళీ వస్తుంది.ఆంధ్రప్రదేశ్ లో లోతట్టు ప్రాంతాల్లో నిర్మాణా లు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. దాని మూల్యం ఇలా వరదలు వచ్చినప్పుడల్లా అనుభవిస్తున్నారు. ఏ ప్రాంతంలో నిర్మాణాలు ఎలా ఉండాలి అన్న విషయంలో ప్రభుత్వాలకు స్పష్టత పెరగాలి. ఎంత స్థలంలో ఇండిపెండెంట్ ఇళ్ళు ఉండాలి,ఎక్కడ అపార్ట్మెంట్లు నిర్మాణం చేపట్టాలనే అంశాల్లో ప్రామాణికత ఇంకా పాటించాల్సిన అవసరం ఉంది.అడ్డగోలుగా అనుమతులు ఇవ్వకుండా ఆచితూచి వ్యవహరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. ఆదాయం అవసరమే.అదే సమయంలో, భవిష్యత్తు ప్రణాళిక అంతకంటే ముఖ్యం. ప్రణాళికా విధానాల్లో సమూలమైన మార్పులు రావాలి. డ్రైనేజి వ్యవస్థ పెరగాలి.కుంటలు, చెరువులు,బావులు,తోటలు, లోతట్టు ప్రాంతాల్లో నిర్మాణాలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఇవ్వకూడదు.రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అక్రమనిర్మాణాలు చాలా వున్నాయి. వాటిపై దృష్టి సారించి కఠినమైన చర్యలు చేపట్టాలి.అకాల ప్రకృతి వైపరీత్యాలకు భూతాపం పెరుగుతూ ఉండడం ఒక కారణం.పర్యావరణ సమతుల్యతలు పాటిస్తే తప్ప ఈ విపత్తులు తగ్గుముఖం పట్టవు. ప్రపంచంలో భారీ విపత్తులకు గురవుతున్న దేశాలలో చైనా,అమెరికా తర్వాత భారతదేశం మూడవ స్థానంలో ఉందని నివేదికలు చెబుతున్నాయి. ప్రకృతి వైపరీత్యా ల్లో వరదలది 44శాతంగా గణాంకాలు సూచిస్తున్నాయి.భీభత్సమైన వరదల ప్రభావంలో భారతదేశం రెండవ స్థానంలో ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తుపానుల నుంచి రక్షించే శక్తి మడఅడవులకు ఉంది. అవి అంతరించి పోతున్నాయి. భారతదేశంలో మడఅడవులు విశాఖపట్నం,కాకినాడ ప్రాంతాల్లో ఎక్కువగా ఉండేవి. ఎర్రమట్టి దిబ్బలు కూడా ప్రకృతి వైపరీత్యాలకు రక్షణ కవచాలుగా నిలుస్తాయి.సునామీ వంటి భీభత్సాల నుంచి ముప్పు తగ్గించడంలో మడఅడవుల పాత్ర చాలా విశిష్టమైంది.మానవ వనరులు ఒక్కటే పెరిగితే సరిపోదు.సహజ వనరులు పెరగాలి.ముందుగా వీటిని కాపాడుకోవాలి.ఏ గ్రామం, పట్టణం, నగరం, మహానగరం అభివృద్ధి పరచినా ప్రణాళికా బద్ధంగా సాగాలి.ఎప్పుడో! సింధూ నాగరికత దశలోనే డ్రైనేజీ, నగర నిర్మాణం ఎంతో ప్రణాళికాబద్ధంగా జరిగాయని చరిత్ర పుస్తకాల్లో చదువుతున్నాం. నిన్న మొన్నటి నిజాం కూడా శాస్త్రీయమైన పద్ధతిలోనే నిర్మాణాలు చేపట్టారు.ప్రపంచంలో న్యూయార్క్, వాషింగ్ టన్ గొప్ప ప్రణాళికా నగరాలుగా చెబుతారు.భారతదేశంలో ఈ మధ్యనే ఏర్పడిన చండీగఢ్ కూడా నిర్మాణంలో ప్రామాణికతలు పాటించిన ప్రణాళికా బద్ధమైన నగరంగా అభివర్ణిస్తారు.నేటి అవసరాలు,భవిష్యత్ కష్టాలు బేరీజు వేసుకుంటూ, శాస్త్రీయమార్గంలో జాగ్రత్తలు తీసుకుంటూ, అభివృద్ధి జరిగినప్పుడు, కనీసం భావితరాల వారికైనా ఈ కష్టనష్టాలు రాకుండా ఉంటాయి. ప్రపంచంలో ఉత్తమమైన పథకాలు, పద్ధతులను అనుసరించిన నగరాలు ,రాష్ట్రాలు,దేశాలను సందర్శించి, పరిశీలించి వాటిని ఆదర్శంగా తీసుకొని మన ప్రభుత్వాలు ముందుకు సాగాలి.

# అద్భుత దృశ్య కావ్యాల సృష్టికర్త బాపు

తెలుగు నాట పరిచయం అవసరం లేని పేరు బాపు. తెలుగు వారి సంస్కృతిలో ఓ భాగమైన ఆయన గీత, వ్రాత ఎన్నటికీ తెలుగు వారి గుండెల్లో నిలిచి ఉంటాయి. తెలుగు రాష్ట్రాలలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు పొందిన ఆయన చిత్రాలు ప్రచు రించని తెలుగు పత్రికలు, కానీ, కార్టూన్లు కానీ, పుస్తకాలు కానీ లేవంటే అతి శయోక్తి కానేరదు. బాపు అసలు పేరు సత్తిరాజు వెంకట లక్ష్మీనారాయణ. ఆయన 1933 వ సంవత్సరం డిసెం బరు 15 తేదీన పశ్చిమ గోదావరి జిల్లా, ఇరగవరం మండ లం కంతేరులో వేణు గోపాల రావు, సూర్యకాంతమ్మ దంపతు లకు జన్మించారు. 1955 వ సంవత్సరంలో మద్రాసు విశ్వవి ద్యాలయం నుంచి న్యాయవాద పట్టా పుచ్చుకున్న ఆయన అదే ఏడాది ఆంధ్ర పత్రిక దినపత్రికలో వ్యంగ్య చిత్రకారునిగా చేరారు. చిత్రకారులెవరైనా కుంచెతో బొమ్మలు వేస్తారు. కానీ ఆయన అదే కుంచెతో వెండితెరపై బొమ్మలు గీశారు. ఆ బొమ్మ లన్నీ కదిలి ఒయ్యారాలు పోయి, గిలిగింతలు పెట్టి ప్రేక్షకుల గుండెల్లో అపురూప చిత్రాలుగా రూపుదిద్దు కున్నాయి. అందుకే ఆయన చలన 'చిత్ర'కారుడు. బాపు వేసిన ప్రతి చిత్రం అపురూ పం. అనన్య సామాన్యం. వ్యక్తుల మనస్తత్వాలను ఆయన వేసిన ప్రతి చిత్రం తేటతెల్లం చేస్తుంది. బాపుకు చిత్రలేఖనం అంటే అమితమైన ఇష్టం. 1942లో అప్పటి మద్రాసులోని పీఎస్ హైస్కూల్లో ఐదు, ఆరు తరగతులు కలిసి చదువు కున్నప్పటి నుంచి బాపు, ముళ్ళపూడి వెంకటర మణల మధ్య స్నేహం పరిమళించింది. పాఠశాల రోజుల్లోనే 'బాల' అనే చిన్న పిల్లల పత్రికలకు 'అమ్మమాట వినకపోతే' అనే కథను రమ ణ రాస్తే, దానికి బాపు బొమ్మలు వేశారు. అలా వారి ప్రయాణం మొదలైంది. కాలానుగుణంగా వారి స్నేహ బంధం కూడా బల పడింది. ఆయన అనేక పత్రికల్లో కార్టూనిస్ట్ గా బాపు బొమ్మలు వేశారు. . బాపు బొమ్మ ప్రత్యేకమైనది. ఆయన రాత కూడా అంతే. అలాగే, రమణ రాత, బాపు గీతతో వెలువడ్డ 'కోతికొ మ్మచ్చి' 'బుడు గు'లు తెలుగు సాహితీవనంలో ఎన్నటికీ వాడి పోని అక్షర సుమాలు. బాపు వ్యంగ్య చిత్రాలలోని వంపు సొంపు లను గమ నించిన ప్రముఖ రచయిత ఆరుద్ర బా పుకు ఎప్పుడో పద్యాభిషేకం చేశారు.

**కొంటెబొమ్మల బాపు..కొన్ని తరముల సేపు గుండె ఊయలలూపు..ఓ కూనలమ్మా!**

అంటూ కూనలమ్మ పదం రాసి, ఆరుద్ర బాపుకు పద్యాభిషేకం చేశారు. బాపు బొమ్మలే కాదు, బాపు చేతిలో తెలు గు అక్షరాలు కూడా హొయలు పోయాయి. నేడు ఆయన చేతివ్రాత కూడా బాపు ఫాంటుగా అలరి స్తోంది. అందమయిన చేతిరాతకి మొదటిగా అందరికి గుర్తొచ్చే ఫాంటు బాపు ఫాంటు అంటే అతిశయోక్తి కాదు. బాపు గీసిన బొమ్మని సంతకం లేకపో యినా, తీసిన చిత్రంలో దర్శకుడిగా ఆయన పేరు చూడక పోయినా చప్పున ఎవరయి నా ఇది గీసింది, తీసింది బాపూ అని గుర్తించ గలిగేటంత విలక్షణమయిన శైలి ఆయన సొంతం. బాపు చిత్రకళ ఒక విషయానికి పరిమితం కాలేదు. 1945 నుంచి బాపు చిత్రాలనూ, వ్యంగ్యచిత్రాలనూ, పుస్తకాల ముఖ చిత్రాలనూ, పత్రికల ముఖచిత్రా లనూ, కథలకు బొమ్మలనూ, విషయాను గుణ చిత్రాలనూ పుంఖాను పుంఖాలుగా వేశారు. నవరసాలు, అష్టవిధనాయికలు, జనార్దనాష్టకం, అన్నమయ్య పాటలు, రామాయణం, భారతీయ నృత్యాలు, తిరుప్పా వై ఇలా ఎన్నో విషయాలపై బాపు ప్రత్యేక చిత్రావళిని అందించారు.



పొదుపుగా గీతలు వాడటం, ప్రవహించినట్లుండే ఒరవడి, సందర్భానికి తగిన భావము, తెలుగుదనము బాపు ప్రత్యేకత. ఆయన గీసే అమ్మాయిల బొమ్మలు అందానికి నిర్వచనంగా మారి అందమైన అమ్మాయి అంటే బాపు గీసిన బొమ్మ అనడం ఆనవాయితీగా మారింది. 1974లో ఇంగ్లీషు,ఫ్రెంచి భాషలలో పిల్లల కోసం రామాయ ణాన్ని తనదైన శైలిలో బొమ్మలతో ఆయన చెప్పారు. దీనికి కొనసాగింపుగా మహాభారతం ను, శ్రీకృష్ణలీలలను కూడా ఆయన రూపొందించారు. దర్శకుడిగా బాపు మొదటి చిత్రం సాక్షి. తరువాత ఆయన ఎన్నో వైవిధ్యమైన దృశ్య కావ్యాలను వెండితెరపై సృష్టించారు. అందులో 'ముత్యాల ముగ్గుస చిత్రానికి తెలుగు ప్రేక్షకులు నీరా జనాలర్పిం చారు. 1967లో సాక్షి చిత్ర దర్శకు నిగా సినిమారంగంలోకి అడుగు పెట్టి న బాపు మొదటి చిత్రంతోనే ప్రశం సలు అందుకున్నారు. ఆయన తన కెరీర్లో మొత్తం 41 చిత్రాలకు దర్శక త్వం వహించారు. 1969లో బాపు-రమణలు భారీ తారాగణంతో 'బుద్ధిమంతుడుస చిత్రాన్ని తీశారు.



1952లో వచ్చిన 'ద లిటిల్ వరల్డ్ ఆఫ్ డాన్ కేమిల్లో' అనే ఇటాలియన్ చిత్ర ఆధారంగా రమణ మలిచిన కథ ఈ సిని మాకు ఆధా రం. ఈ చిత్రం తరువాత వరసగా 'బాలరాజు', 'సంపూర్ణ రామాయణం', 'అందాల రాము డు', 'ముత్యాల ముగ్గుస చిత్రాలు తీసి రమణ నిర్మాతగా, బాపు దర్శకునిగా స్థిరపడి పోయారు. 1976లో పింజల సుబ్బారావు బాపుతో తీసిన 'సీతా కల్యాణం' ఓ కళా ఖండం, ఒక గొప్ప సంగీత రూపకం. రవికాంత్ నగాయిచ్ చేత గంగావతరణం చిత్రీకరణ చేసిన విధానం ఆశ్చర్యం.. అద్భు తం. లండన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రం ప్రదర్శనకు నోచు కుంది. 1976లోనే మరొక కళా ఖండం ప్రదర్శనకు నోచు కుంది. అదే సూర్యనారాయణ రాజు నిర్మించిన 'భక్త కన్నప్ప' అలాగే, భారత కథను సోషలైజ్ చేసి జయకృష్ణ నిర్మాతగా బాపు నిర్మించిన 'మనవూరి పాండవులు' మరో కొత్త కోణాన్ని చూపించింది. ఇక 'గోరంత దీపం' విషయానికొస్తే, వాణిశ్రీ మేకప్ లేకుండా నటించటం ఈ చిత్ర విశేషం. రాజమండ్రి పరిసరాల్లోనే తీసిన మరో చిత్రం 'తూ ర్పు వెళ్ళే రైలు'లో బాలు చేత సంగీత దర్శకత్వం నిర్వహిం ప జేసారు. పాటలన్నీ అద్భుతంగా వుంటాయి. మధ్యలో కొన్ని చిత్రాలు వచ్చినప్పటికీ, పెళ్ళి పుస్తకం చిత్రం బాపు దర్శక ప్రతిభకు మరో నిదర్శనంగా నిలిచింది. ఈ చిత్రంలోని ఆరుద్ర రాసిన 'శ్రీరస్తు శుభమస్తు' పాట వినిపించని పెళ్లి పందిరి ఉంటుందంటే సందేహమే. 1991లో బాపు 'మిస్టర్ పెళ్లాం' తీశారు. ఉత్తమ చిత్రంగా నంది బహుమతి వచ్చిం ది. బాపుకు స్వదేశీ, విదేశీ పురస్కారాలు ఎన్నో లభించాయి,ఆయన తీసిన సీతాక ల్యాణం చిత్రం లండన్‌లో జరిగిన ఫిలిం ఫెస్టివల్, షికాగో అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. బాపు దర్శకత్వం వహించిన ముత్యాల ముగ్గు చిత్రానికి ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా (1975 వ సంవత్సరం) భారత ప్రభుత్వ బహుమతితో పాటు సినిమాటోగ్రాఫర్ ఇషాన్ అర్యాకి ఛాయగ్రాహకుడిగా బహుమతి లభించింది. . 1986లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఎ.పి కళా వేదిక ద్వారా రఘుపతి వెంక య్య స్మారక బహుమతి మదర్ థెరిస్సా బహూకరించగా తన స్నేహితుడు ముళ్ళపూడి వెంకట రమణతో కలిసి బాసే స్వీకారించారు. అలాగే, శ్రీ రాజలక్ష్మి ఫౌండేషన్ వారి ప్రతిష్ఠాత్మ కమయిన రాజ్యలక్ష్మి పురస్కారం1982లో ఆయనకు లభించి ంది. వీటితో పాటు 1991లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి గౌరవ డాక్టరేట్ 1992లో అమెరికా తెలుగు అసోసియేషన్ వారిచే శిరోమణి పురస్కారం, 1993లో మిస్టర్ పెళ్ళాం చిత్రానికి ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా భారత ప్రభుత్వ పురస్కా రం, 1995 లో తెలుగు అసోసియేషన్ అఫ్ నార్త్ అమెరికా వారిచే తెలుగు చిత్ర కళా, సాహిత్య, సాంస్కృతిక, సినిమా రంగాలకు తన ఏభై సంవత్సరాల (గోల్డెన్ జూబ్లీ సెలెబ్రేషన్) సేవకు గాను ఘన సన్మానం, బాపు మీద ప్రముఖ తెలుగు సినిమా దర్శకుడు వంశీ తీసిన డాక్యుమెంటరీ చిత్రానికి 1996 లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నంది పురస్కారం, 2001 లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్టూనిస్ట్స్ వారిచే జీవిత సాఫల్య పురస్కారం, 2002లో తెలుగు విశ్వవిద్యాలయం నుంచి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం, అకాడమీ అఫ్ ఫైన్ ఆర్ట్స్, తిరుపతి వారిచే ప్రెసిడెంట్ అఫ్ ఇండియా పురస్కారం, బాలరాజు కథ (1970), అందాల రాముడు (1973), ముత్యా ల ముగ్గు (1975), పెళ్లి పుస్తకం (1991), మిస్టర్ పెళ్ళాం (1993), శ్రీరామరాజ్యం (2011) చిత్రాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి నంది పురస్కారాలు. 2013లో పద్మశ్రీ పురస్కా రం ఆయనకు లభించాయి. కొంతకాలం అనారోగ్యంతో బాధ పడిన బాపు చెన్నైలోని మలార్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ 2014, ఆగష్టు 31న గుండెపోటుతో మరణించారు. చిత్ర ప రిశ్రమ బతికున్నంత కాలం బాపు బతికే ఉంటారు. భారతీయ కళారంగానికి చేసిన ఆయన సేవలు ఎప్పటికీ సజీవంగా నిలిచే ఉంటాయి. అలాంటి ప్రతిభావంతుడైన దర్శక దిగ్గజం తెలుగు వాడు కావడం తెలుగు వారు చేసుకున్న పుణ్య ఫలం.

– దాసరి దుర్గా ప్రసాద్

## నాణెంపై తెలుగు... గాంధీజీ, పటేల్ నోళ్ళు మూయించిన ఆంధ్రాబ్యాంకు ఫేం

# భోగరాజు పట్టాభి సీతారామయ్య

ఒకసారి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో గాంధీజీ, నెహ్రూ, పటేల్, ఆంధ్రాబ్యాంకు వ్యవస్థాపకుడు, తెలుగుతేజం డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా పట్టాభి సీతారామయ్య "ఆంధ్రరాష్ట్ర నిర్మా ణ సమస్య "అంశాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. పట్టాభీ ! నువ్వు 'ఆంధ్రరాష్ట్రం...ఆంధ్రరాష్ట్రం' అని ఎప్పుడూ అంటూ ఉంటావు, అసలు నీ ఆంధ్రరాష్ట్రం ఎక్కడ ఉందయ్యా? మీరం తా 'మద్రాసీ'లు కదా? అంటూ పటేల్, గాంధీజీ, మరి కొంతమంది తెలుగు భాషేతరులు ఎగతాళిగా మాట్లాడారు. అప్పుడు వెంటనే పట్టాభి సీతారామయ్య తన జేబులో నుంచి అణాకాసును తీసి" సర్దార్ జీ! దీనిపై 'ఒక అణా' అని అధికార



భాష అయిన ఆంగ్లంలోను, దేశంలో అత్యధికులు మాట్లాడే హిందీ,బెంగాలీ భాషల్లోనూ ఆ తర్వాత ' ఒక అణా ' అని తెలుగులోనూ రాసి ఉంది. ఇది బ్రిటిష్ వారు తయారుచేసిన అణా నాణెం. మరి ఈ నాణెంమీద మా తెలుగుభాష ఉంది కానీ, మీ గుజరాతీ భాష ఎక్కడా లేదే ? అంటూ చురకవేశారు. పటేల్, గాంధీజి వగైరా నోరెళ్ళబెట్టారు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాక ముందే బ్రిటిష్ పాలకులు తెలుగు భాషకున్న ప్రాచీనతను, తెలుగు వ్యవహర్తల సంఖ్యను గుర్తించి, వారు ముద్రించిన నాణెం మీద అధికార భాష ఇంగ్లీషు, పెద్ద సంఖ్యలో వ్యవహర్తలున్న హిందీ, బెంగాలీ భాషలతో పాటు తెలుగుభాషను కూడా నాణెం మీద అలంకరించి గౌరవించారు.

# తెలుగు సాహిత్యంలో చెరగని ముద్ర ఆరుద్ర

**- ఆగస్టు 31... ఆరుద్ర జయంతి**

తెలుగు సాహిత్యంలో ఆరుద్రది ప్రత్యేక స్థానం. అపరాధ పరిశోధక నవలల నుంచి సమగ్ర ఆంధ్ర సాహిత్యం సంపుటా ల వరకు ఆరుద్ర స్పృశించని సాహితీ శాఖ లేదంటే అతిశయోక్తి కాదేమో. కవిగా, రచయితగా, కథకునిగా, పరిశోధకునిగా, నాటక కర్తగా, విమర్శకునిగా ఆరుద్ర సాహితీ సేవనం అనితరసాధ్యం. నిరంతరం నవ్యత కోసం పరితపించిన నిత్య శోధనా సక్తులు ఆరుద్ర. శ్రీశ్రీ తర్వాత యువతరంపై ఎక్కువ ముద్ర పడిన కవిగా పేరు పొందిన ఆరుద్ర 'అభ్యుదయ రచయితల సంఘం' వ్యవస్థాపకుల్లో ఒకరు. తెలుగు సినిమా పాటకు ఓ కొత్త ఒరవడి సృష్టించిన ఆరుద్ర సంగీత దర్శకులిచ్చిన బాణీలకు అనుకూలంగా, సునాయాసంగా, సరళంగా పాటలు రాయగలిగారు. ఆరుద్ర అసలు పేరు భాగవతుల సదాశివ శంకర శాస్త్రి. 1925 ఆగస్టు 31న విశాఖ పట్టణంలో ఆరుద్రా నక్షత్రాన జన్మించిన ఆరుద్ర పండిత వంశంలో పుట్టడం భూమికగా బాల్యం నుంచీ సాహిత్యంపై మక్కువ కలిగి, పట్టు చిక్కించు కున్నారు. తెలుగుతో పాటు అనేక భాషల్లోనూ పాండిత్యం సంపాదించారు. విశాఖపట్నం ఎ.వి.యన్. కాలేజీ ఉన్నత పాఠశాలలో, విజయ నగరంలో యం.ఆర్.కళాశాలలో ఆరుద్ర విద్యాభ్యాసం చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో చదువుకు స్వస్తి పలికి 1943-47 మధ్యకాలంలో రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్?లో గుమ్మస్తాగా పని చేశారు. మద్రాస్ కు మకాం మార్చి, ఆనందవాణి అనే పత్రికకు రెండేళ్ళు సంపాదకునిగా పనిచేసారు.1949 లో సినీరంగ ప్రవేశం చేసి, అనేక సినిమాలకు మాటలు, పాటలు వ్రాసారు.1954 లో ప్రఖ్యాత రచయిత్రి అయిన రామలక్ష్మిని వివాహ మాడారు. చిత్తూరు నాగయ్య నటించిన 'బీదలపాట్లు' చిత్రంలో తొలిసారి ఆరుద్రకు సినీ పాటల రచనకు అవకాశం వచ్చింది. అందులో ఆయన రాసిన "ఓ చిలుకరాజా నీ పెళ్ళెపుడ య్యా" పాట అలరిం చింది. ఆరుద్ర గురించి తెలిసిన ప్రఖ్యాత హిందీ నటులు రాజ్ కపూర్ తన 'ఆహ్' చిత్రాన్ని తెలుగులో డబ్బింగ్ చేస్తూ, ఆయననే రచయి తగా ఎంచుకోగా, రాజ్ కపూర్ 'ప్రేమ లేఖలు' తెలుగులోనూ మంచి ఆదరణ పొందింది. అందు లో ఆరుద్ర పలికించిన పాటలన్నీ జనాన్ని మురిపించాయి. "పందిట్లో పెళ్ళవుతున్నాదీ కనువింద వుతున్నాదీ" పాట విశేషాదరణ పొందింది. నాటి రోజుల్లో పెళ్లి పందిళ్ళలో బాజా భజంత్రీల ద్వారా బాగా వినిపించేది. ఆరుద్ర వందలాదిగా గేయాలు, గేయ నాటికలు, కథలు, నవలలు, సాహిత్య పరిశోధక వ్యాసాలు, వ్యంగ వ్యాసా లు, పుస్తకాలకు పీఠికలు, పుస్తకాలపై విమర్శలు... ప్రధానంగా సినీ గీతాలు ఒక్కటే మిటి, సకల సాహితీ ప్రక్రియల్లో వైవిధ్య రచనల్లో సాటిలేని మేటి అనిపించు కున్నారు. త్వమేవాహం, సినీవాలి, కూనలమ్మ పదాలు, ఇంటింటి పద్యాలతో పాటు వెన్నెల-వేసవి, దక్షిణ వేదం, జైలు గీతాలు వంటి అనువాద రచనలు రాదారి బంగళా, శ్రీకృష్ణదేవరాయ, కాటమరాజు కథ వంటి అనేక రూపకాలుతో పాటు కథలనూ, నవలలనూ కూడా రాశారు. మేధస్సునే కాక, ఆరోగ్యాన్ని కూడా ఫణంగా పెట్టి రచించిన సమగ్ర ఆంధ్ర సాహిత్యం (14 సంపు టాలు) ఆరుద్ర



పరిశోధనా దృష్టికి పరాకాష్ఠ. వేమన వేదం, మన వేమన, వ్యాస పీఠం, గురజాడ గురుపీఠం, ప్రజాకళలో ప్రగతి వాదులు వంటివి ఆరుద్ర సాహిత్య విమర్శనా గ్రంథాలు. రాముడికి సీత ఏమౌతుంది?, గుడిలో సెక్స్ వంటి రచనలు ఆరుద్ర పరిశీలనా దృష్టికి నిదర్శనాలు. సంగీతం పైనా, నాట్యం, ఇతర కళలపై సాధికా రికంగా రచించిన వ్యాసాలు, చదరంగం అంశాన్ని దశాబ్దాలకు పూర్వమే ఒక గ్రంథస్థం చేయడం ఆరుద్రలోని ప్రత్యేకతకు నిదర్శనం. అంతేకాదు, ఆరుద్ర క్లబ్ పాటలు కూడా విశేష సినీ ప్రేక్షకుల ఆదరణకు పాత్రాలు అయినాయి.మ్ము మ్ము మ్ము ముద్దంటే చేదా ఇపుడా ఉద్దేశం లేదా?, తీస్కో కోకాకోలా ఏస్కో రమ్ము సారాబీ మసక మసక చీకటిలో మల్లెతోట వెనకాలబీ మొదటి పెగ్గులో మజా – వేడి ముద్దులో నిషా లాంటి పాటలెన్నో ఆరుద్రనే రాశారా అన్న అనుమానం కలిగేలా చేశాయి. తెలంగాణ పోరాట ఇతివృత్తం నేపథ్యంలో రాసిన త్వమేవాహం క చదివి ఇక నేను పద్యాలు రాయక పోయినా పరవాలేదు అని మహాకవి శ్రీశ్రీ ప్రశంస పొందిన ఆరుద్ర...ఇతను 'ఆరుద్ర' కాడు, 'ఆరో రుద్రుడు' అని శ్రీశ్రీ చేత శ్లాఘించ బడిన గొప్ప వ్యక్తి ఆయన. తెలుగు సాహితీ పుస్తకంలో చెరగని సంతకం చేసిన ఆరుద్ర... మహాకవి శ్రీశ్రీకి మేనల్లుడు, ప్రఖ్యాత తెలుగు రచయిత్రి కె.రామలక్ష్మికి పతి దేవుడు.1998 జూన్ 4న ఆరుద్ర ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

–రామ కిష్టయ్య సంగన భట్ల

## పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడండి

### -డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి



**డోన్, ఆగస్టు 30,(ఆంధ్ర పత్రిక):** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని మాజీ కేంద్రమంత్రి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డోన్ పట్టణంలోని ఐటిఐ ప్రభుత్వ కళాశాలలో ఎమ్మెల్యే కోట్ల మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఐటిఐ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణం కాలుష్యపు కోరల్లో చిక్కుకొని విలవిలలాడిపోతుందని విచారం వ్యక్తం చేశారు. దీంతో ప్రజలు రోగాల బారినపడి తీవ్ర ఇబ్బందులకు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని దీంతో వాయు కాలుష్యం తగ్గి ప్రజలు ప్రశాంతతలతో జీవించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. పట్టణం లో నివసించే ప్రతి ఒక్కరు తమ ఇంటి వద్ద తప్పనిసరిగా మొక్కలు నాటాలని ఆయన కోరారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు పొలాల గట్ల వెంట చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ చైర్మన్ కోట్రికె హరికిషన్, దేశం నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, కోట్రికె పని రాజ్, పెద్ద కేశవయ్య గౌడ్, మాజీ ఎంపీపీ టి శేషఫణిగౌడ్ , వలసల రామకృష్ణ , టిడిపి మండల అధ్యక్షులు వెంకటాయనిపల్లి శీను, విజయ భట్టు, ముస్లిం మైనార్టీ నాయకులు అన్వర్ భాష , బిజెపి నాయకులు మహారాజ్ తోపాటు మున్సిపల్ కమిషనర్ జయరాం, పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా బీజేపీ సభ్యత్వ నమోదు



**హిందూపురం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు నగేష్ బాబు అధ్యక్షతన మండల బిజెపి సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం పట్టణంలోని పరిగి రోడ్డు మధుర మీనాక్షి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశానికి నగరంలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు, హిందూపురం పట్టణ పార్టీ నాయకులు ,శక్తి కేంద్ర ఇన్చార్జులు, పార్టీలో వివిధ బాధ్యతలలో గల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ మాట్లాడుతూ బలమైన భారతదేశం కోసం బిజెపిని బలపరచాలని, పట్టణంలోని ప్రధాన సమస్యలను కూటమి ప్రభుత్వంలో భాగంగా అధికారుల దృష్టికి నాయకులు తీసుకెళ్లాలని తద్వారా ప్రజలకు చేరువ కావాలని, ప్రతి పోలింగ్ బూత్ లో 300 మంది సాధారణ సభ్యులను నమోదు చేయాలని కోరారు. పట్టణంలో 30 వేల సభ్యత్వము చేయాలని నిర్దేశించారు. అదేవిధంగా క్రియాశీలక సభ్యులు కాదల్చుకున్నవారు 100 మంది సభ్యులను చేర్చాలని అన్నారు. బిజెపిలో ప్రతి ఆరు సంవత్సరాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మొదలుకొని కిందిస్థాయి కార్యకర్త వరకు కొత్తగా సభ్యత్వాలు తీసుకోవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్లమెంట్ కన్వీనర్ ఏవి రమణమూర్తి, తిరుపతి జిల్లా ఇన్చార్జి పిడి పార్థసారథి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అర్జున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుని సమక్షంలో పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కొంతమంది మహిళలు పార్టీలోకి చేరారు.

## గిరిజనులు తమ హక్కులను గురించి తెలుసుకోవాలి

### తొట్టంబేడు తహశీల్దార్ మధుసూదన్ రావు



**తొట్టంబేడు, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** గిరిజనులు తమ హక్కులను గురించి తెలుసుకోవాలనితొట్టంబేడు తహశీల్దార్ మధుసూదన్ రావు అన్నారు. తొట్టెంబేడు మండలంలోని కొణతనేరి పంచాయతీ లోని గాంధీ యానాది కాలనీలో సివిల్ రైట్ డే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. తొట్టంబేడు తహశీల్దార్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. గాంధీ సెంటర్లో గిరిజనుల సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొణతనేరి సర్పంచ్ బాలాజీ నాయుడు , పలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులకు అండగా కూటమి ప్రభుత్వం : కోట చంద్రశేఖర్

**శ్రీకాళహస్తి, ఆగస్టు 30 (ఆంధ్ర పత్రిక):** నాయి బ్రాహ్మణులకు అండగా కూటమి ప్రభుత్వం ఉందని తిరుపతి పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ అన్నారు. నాయి బ్రాహ్మణుల కనీస వేతనం రూ. 25



వేలు పెంచినందుకు ప్రభుత్వానికి టిడిపి తిరుపతి పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,పార్టీ యువ నాయకుడు దేవరాజులు పాండీదుర్ కృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కరే అన్నారు. దేవాలయాలలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు రూ. 25వేలు కనీస వేతనంగా ప్రకటించడం దేవాలయాల పాలక మండలాలలో నాయి బ్రాహ్మణులకు స్థానం కల్పించినందుకు కృతజ్ఞత తెలియజేశారు. బీసీ డిక్లరేషన్ ను బీసీలకు రక్షణ చట్టంను త్వరగా అమలుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. క్షవ్రశాలలో 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్,స్థానిక ఎన్నికలలో నాయి బ్రాహ్మణులకు పోటీపడే శక్తి లేనందున వారికి నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యం ఇవ్వాలని, బీసీలకు 50 సంవత్సరాలకే పింఛన్ సౌకర్యం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు.

## పాఠశాల తొలి అద్దెను చెల్లించిన బద్వేలు ఎంఆర్ఓ ఉదయ భాస్కర్ రాజు



**బద్వేలు ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** బద్వేలు మండలం చెన్నంపల్లె ప్రాథమిక పాఠశాల భవనం నేషనల్ హైవే విస్తరణలో భాగంగా తొలగించుటకు అధికారులు అనుమతించిన సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. చక్రపాణి, విద్యా కమిటీ చైర్మన్ కె. శ్రీవేణి మండల విద్యాశాఖ అధికారులు యన్. చెన్నయ్య, డి. ప్రమీల అలాగే క్లస్టర్ హెచ్ఎం జి. వెంకటసుబ్బారెడ్డి సహోపాధ్యాయులు చెన్నుపల్లి రమణారెడ్డి, కె. శారద, ఉపాధ్యాయులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి మరియు గ్రామ పెద్దల అభ్యర్థన మేరకు మండల తహసిల్దార్ డి. ఉదయ భాస్కర్ రాజు వెంటనే స్పందించి హైవే విస్తరణ అధికారులతో మాట్లాడి మేము తాత్కాలికంగా అద్దె భవనంలోకి మారేంతవరకు డెమోలిషన్ ఆపాలని కోరిన మీదట భవన కూల్చివేతను ఆపడం జరిగింది. తదుపరి స్థల సేకరణ కోసం తహసిల్దార్ సిబ్బంది మరియు తాసిల్దారు గ్రామ పరిశీలన చేసి కొన్ని స్థలాలను గుర్తించడం జరిగింది. అలాగే అద్దె భవనం కోసం విచారించి కనిశెట్టి ఈశ్వరయ్య అను భవన యజమాని ఒప్పించి నెలకు ?2000 లను చెల్లించే విధంగా అద్దెను ఖరారు చేసుకోవడం జరిగింది. అంతేకాకుండా మొదటి నెల అద్దెను తానే స్వయంగా తన జేబు నుంచి అందించడం జరిగింది. 64 మంది పిల్లలు ఉన్న ఈ పాఠశాల పట్ల తాసిల్దారుగా ఉదయ భాస్కర్ రాజు చూపిన చొరవను, ధాతృత్వాన్ని మరియు వేగంగా స్పందించిన తీరును పాఠశాల కమిటీతోపాటు గ్రామస్తులు, తోటి అధికారులు వారి యొక్క ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే కొంతమంది దాతలను కూడా రెండు మూడు నెలల అద్దెలను చెల్లించేందుకు ఉపాధ్యాయులు యస్. రమేష్ రాజా, సి. రామచంద్రారెడ్డి టి. వెంకటసుబ్బయ్య పిజిటి ఫిజిక్స్ లను ప్రోత్సహించడం జరిగింది. అలాగే ఈ పాఠశాల నిర్మాణం మరియు అభివృద్ధి కోసం గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు, దాతలు, విద్యావేత్తలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పాఠశాల నిర్మాణం కేవలం ఆరు నెల లోపల పూర్తి చేసే విధంగా పై అధికారులతో మాట్లాడి త్వరితగతిన కొత్త భవనాన్ని విద్యార్థులకు అందుబాటులోనికి తేస్తామని హామీ ఇచ్చారు.

## 2న జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

### ఘనంగా నిర్వహించడం జరుగుతుంది: జనసేన సమన్వయకర్త బసవి రమేష్




**బద్వేలు ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** :బద్వేలు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలో బద్వేలు నియోజకవర్గం సమన్వయకర్త(పి.ఓ.సి) బసవి రమేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 2వ తారీకు మా పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు మాకు పండగ రోజు అన్నారు జనసేన నాయకులు కార్యకర్తలు మేమంతా ఉమ్మడిగా చెట్లు నాటడం క్లీన్ అండ్ గ్రీన్ కేకు కటింగు అన్నదాన కార్యక్రమాలు బ్లడ్ డొనేషన్ క్యాంపులు నియోజకవర్గ మంతా నిర్వహించడం జరుగుతుందని. బద్వేలు నియోజకవర్గంలో ఉన్న 86 గ్రామ పంచాయతిల లో చెట్లు నాటడం క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ప్రతి జన సైనికుడు వీర మహిళలు పంచాయతీ ఇన్చార్జి లు మండలం అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేయాలని జనసేన సమన్వయకర్త బసవి రమేష్ తెలియజేశారు. మున్సిపల్ 35 వార్డ్ ఇన్చార్జి లు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలియజేయడం జరిగినది అలానే బద్వేలు నియోజకవర్గం అంత చెట్లు నాటడం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని. ప్రతి గ్రామాల్లో ఉన్న జనసైనికులు వీర మహిళలు చెట్లు కావాలని అంటే బద్వేలు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయానికి తెలియజేస్తే జనసేన నాయకులు మీ గ్రామాలకు చెట్లు పంపడం కూడా జరుగుతుందన్నారు అలానే జనసేన నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా జనసేన నాయకులు కార్యకర్తలు పార్టీ కండువాలు జండాలు పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని మనము చేసే ప్రతి కార్యక్రమంలో కచ్చితంగా మన పార్టీ కండువాలు వేసుకొని కార్యక్రమాలు చేయాల్సిందిగా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ సురేంద్ర తరుణ్ పాల్గొనడం జరిగింది

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి





**హిందూపురం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని డిఎస్పీ మహేష్ కోరారు. శుక్రవారం ఆర్.ఎమ్.ఎస్. ఫంక్షన్ హాలులో వినాయకుల నిర్వాహకులతో, సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి వినాయక మండపానికి కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా కమిటీ పర్యవేక్షించాలన్నారు. కమిటీ వివరాలు తమకు అందజేయాలన్నారు. మండపాలకు విద్యుత్ శాఖతో పాటు అగ్నిమాపక శాఖ నుంచి ఎలాంటి ప్రమాదం లేదని అనుమతి తీసుకోవాలని కోరారు. ప్రమాదాలు చెప్పి రావని, తగిన జాగ్రత్తలతో మండపాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినాయక విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం ఎన్ని రోజులు నిర్వహిస్తారో తెలపాలన్నారు. నిమజ్జనానికి ఉపయోగించే వాహనాల వివరాలు అందజేయాలన్నారు. మండపాల వద్ద ఉదయం 6 గంటల నుంచి 10 లోపు, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలన్నారు. రాత్రివేళల్లో ఎవరి మండపానికి వారే కాపలా ఉండాలన్నారు. వీధుల్లో ఏర్పాటు చేసే మండపాలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఉత్సవాల్లో శబ్ధ కాలుష్యాన్ని నియంత్రించుకోవాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉత్సవాలు నిర్వహించు కోవాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డిఈ భూపతి రాజు, సీఐలు రాజగోపాల్ నాయుడు, జనార్ధన్, ఆంజనేయులు, ఖరీమ్,మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులతో పాటు పుర ప్రముఖులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ విద్యాసాగర్, డిఈ రమేష్, వైటిపి శ్రీనివాసులు, జిసి శ్రీధర్,రమేష్ రెడ్డి, చారు కీర్తితో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

## అన్నిదానాలలో నేత్రదానం గొప్పది: మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర రెడ్డి

### ఒకరి నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు






**కడప ఆగస్టు 30(ఆంధ్రపత్రిక):** దానాలలో అన్ని దానాల కంటే నేత్రదానం గొప్పది అని స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర రెడ్డి పేర్కొన్నారు. 39 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రంల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థినిలకు ఏర్పాటు చేసిన నేత్రదానంపై అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన నేత్ర సేకరణ కేంద్రం మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కంటికి గాయం లేదా ఏదైనా కారణం చేతనో చూపు కోల్పోయి చీకటి జీవితం అనుభవిస్తున్న అంధులకు చూపు ఇచ్చి మరణం తరువాత కూడా ఈ ప్రపంచాన్ని చూసే పుణ్య కార్యం గొప్పదని ప్రతి ఒక్కరు నేత్రదానం చేసేందుకు అంగీకార ప్రతిజ్ఞ పత్రాల నేత్రదానం చేసేందుకు అంగీకారం తెలియజేయవచ్చు అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా ఇద్దరు అంధులకు చూపు ఇచ్చే బృహత్కార్యం ఈ నేత్రదానం అని దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ నేత్రదానం చేసేందుకు పేర్లు నమోదు చేసుకోవచ్చు అన్నారు. ముందుగా విద్యార్థినిలకు కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే కుటుంబం లో లేదా సన్నిహితులు మరణించిన అనంతరం నేత్రదానం చేయదలచుకున్న వారు 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇవ్వడంతో పాటు పార్థివ దేహం గది యందు ఫ్యాన్ ఆఫ్ చేయడం, కళ్ళు మూయడం, కళ్ళ పై తడి గుడ్డ వేసి పెట్టాలని, అలా పెట్టడం ద్వారా నేత్రాలలోని తేమ ఆరి పోకుండా ఉంటాయన్నారు. పార్థివ దేహం వద్దకే వచ్చి నేత్రాలు సేకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్,కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ శ్రీనీత, వైస్ ప్రిన్సిపల్ సుదీర, బాలనారాయణ,షిప్ కో ఆర్డినేటర్ డాక్టర్ విజయలక్ష్మి, వాణి తదితరులు పాల్గొన్నారు.

## అభినవ దాన కర్ణుడు పాల కొండు రాజశేఖర్ రెడ్డి



**అట్లూరు, ఆగస్టు 30(ఆంధ్రపత్రిక):** అట్లూరు మండలం కుంభగిరి గ్రామ పంచాయతీ ఎస్. వెంకటాపురందళిత కాలనీలలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,ప్రజలకు ఏ కష్టం వచ్చినా, ఏమి జరిగినా ఆపద్బాంధవుడిగా ఆదుకుంటూ ఆపన్న హస్తమిస్తూ మరో అభినవ దానకర్ణుడిగా పేరు తెచ్చుకున్నారని ఎన్నారై తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకుడు పాల కొండు రాజశేఖర్ రెడ్డి అని ఎస్. వెంకటాపురం గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. వివరాల్లోకి వెళ్ళితే గురువారం ఎస్. వెంకటాపురం ఉప్పుటూరు కాలనీకి చెందిన కోట నరసయ్య కుమారుడు వరుడు కోట నరేష్, వధువు లక్ష్మీ ప్రసన్న ల వివాహ మహోత్సవం సందర్భంగా రాజశేఖర్ రెడ్డి సతీమణి తాళిబొట్టు, పట్టుచీర పసుపు కుంకుమ గాజులు పాలకొండు కుటుంబ సాంప్రదాయాన్ని పాటిస్తూ వివాహం చేసుకుంటున్న నూతన వధువు వరుడు కుటుంబ సభ్యులకు అందించారు. పాల కొండు. రాజశేఖర్ రెడ్డి చిన్నతనంలోనే విదేశాలకు వెళ్లి కష్టపడి తన స్వయం శక్తితో ,స్వయంకృషితో డబ్బు సంపాదించి తన పుట్టిన స్వగ్రామానికి కాస్తోకుస్తూ మేలు చేయాలనే ఉద్దేశంతో కుంభగిరి పంచాయతీలోని ఎస్ వెంకటాపురం దళిత కాలనీ లోకార్యకర్తలు అనారోగ్యానికి గురైన కుటుంబానికి ఉచితంగా పదివేల రూపాయలు, ఎవరైనా పెళ్లిళ్లు చేసుకుంటే వారికి తాళిబొట్టు, చీర, జాకెట్టు ,గాజులు, పసుపు ,కుంకుమ ఏర్పాటు చేస్తున్నారు. ఎవరైనా కాలనీలలో అకాల మరణం చెందితే దహన సంస్కారాల కోసం పది వేల రూపాయల ఉచితంగా ఇస్తూ వారి కుటుంబాలను ఆదుకుంటున్నారు. అలాగే కుంభగిరి గ్రామ పంచాయతీలో ఏ కాలనీ లో నైనా ఆలయాల నిర్మాణాల కోసం రెండు లక్షలు రూపాయలు వరకు ఇస్తూ ఆ గ్రామాలలో ఆధ్యాత్మిక చింతనలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తులను మండలంలోని కొందరు స్పూర్తిగా తీసుకొని వారి వారి గ్రామాలలోని కార్యకర్తలకు సహకరించాలంటు మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## శతాధిక విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

**హిందూపురం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** పట్టణంలోని ఎంజీఎం పాఠశాలలో



హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేసి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన శేషు శర్మ 100 సంవత్సరాల విశ్రాంత ఉపాధ్యాయులు శుక్రవారం మృతి చెందారు. ఆయన మహా పండితుడు కావడంతో పాటు ఉపాధ్యాయుడిగా పని చేస్తూ హిందూపురం ప్రాంతంలో పేరు కలిగిన మహాత్మా గాంధీ మునిసిపల్ పాఠశాలలో పనిచేశారు. ఆయన వద్ద విద్యను అభ్యసించిన శిష్యులు అనేకమంది ఉన్నత స్థానాలను అధిరోహించారు. ఆయన అంత్యక్రియలను శుక్రవారం పట్టణంలో దహన వాటికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిజిపి అరవిందరావు, అనేకమంది ఎంజీఎం పాఠశాల పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై అంతిమ వీడుకోలు పలికారు. తమ గురువుతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నాం. ఆయన నేర్పిన విద్యాబుద్ధులు క్రమశిక్షణతో తాము ఎంతో ఎదిగామని పేర్కొన్నారు.

## 1వ తేదీన జిల్లా జట్టు క్రీడాకారుల ఎంపిక

**కడప, ఆగష్టు 30 (ఆంధ్రపత్రిక):** కడప జిల్లా ఫుట్ బాల్ అసోసి యేషన్ వారి ఆధ్వర్యంలో సీనియర్ మెన్, ఉమెన్ జిల్లా జట్టు ఎంపిక సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటలకు స్థానిక డాక్టర్ వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ నందు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సెక్రటరీ సుధీర్, వైస్ ప్రెసిడెంట్ థామస్ జీవన్ బాబు లు ఒక ప్రకటనలో తెలిపారు ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికేట్ జి రాక్స్ కాపీలతో పాటు మూడు పాస్ పోర్ట్ సైజ్ పోటోలు వెంట తీసుకు రావాలని కోరారు

## మండల మీటింగ్‌కు దుమ్మా కొట్టిన సర్పంచులు

### ప్రజా సమస్యల పైన స్పందించని సర్పంచులు



**అట్లూరు ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** అట్లూరు మండలంలో మండల సమావేశానికి సర్పంచులు దుమ్మా కొట్టడంతో ప్రజా సమస్యలను మండల సమావేశంలో సమస్యలు పరిష్కరించు కోవాల్సిన సర్పంచులే దుమ్మా కొట్టడంతో మండల సమావేశం సభ నిర్వీర పోయింది. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సర్పంచులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సర్పంచులకే అధికారాలు ఉండే విధంగా ఒకపక్క ప్రభుత్వం కృషి చేస్తుంటే అట్లూరు మండలంలోని కామసముద్రం , వరికుంట సర్పంచ్ మినహా మండలంలోని పదిమంది సర్పంచులు బాధ్యతగా పనిచేయకుండా మండల సమావేశానికి హాజరు కాకుండా గైర్ హాజరు కావడం అట్లూరు మండల ప్రజలు నిర్వీర పోయారు. మండల అధికారులు కూడా ప్రింట్ మీడియా పాత్రికేయులను కానీ ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందిని గాని పిలవకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అట్లూరు మండల ప్రజలు అనుకుంటున్నారు.

## ఆ.కే .రవి కృష్ణ ఐపీఎస్ జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన గ్రామ ప్రజలు





**దేవనకొండ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక)**దేవనకొండ మండల కప్పట్రాళ్ల గ్రామంలోని తాన శ్రీ శక్తి భవనంలో ఆంధ్రప్రదేశ్ యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ఐజి ఆకె రవి కృష్ణ ఐపీఎస్ జన్మదిన సందర్భంగా కర్నూల్ బ్లడ్ బ్యాంక్ వారికి తల సేమియా పేషంట్ల నిమిత్తం గ్రామ ప్రజలు మరియు యువత అధిక సంఖ్యలో రక్తదానం చేశారు. అనంతరంఈ సమావేశంలో సే ట్రీస్ ప్రోగ్రాం మేనేజర్ బండమీది నారాయణ మాట్లాడుతూ గ్రామ ప్రజలు మరియు యువత కలిసి ఈ విధంగా ఆకె రవి కృష్ణ ఐపీఎస్ జన్మదిన వేడుకలు జరపడం హర్షించ దగ్గ విషయమని , ఆయన గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. ఈరోజు కప్పట్రాల గ్రామం సశ్యాశమలంగా ఉంది అంటే ఆయన చొరవనే, గ్రామంలోని మహిళలు రైతులు మరియు విద్యార్థులు అభివృద్ధి పథంలో నడుస్తున్నారు. మండల నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున మరియు గ్రామ సర్పంచ్ చెన్నం నాయుడు పాల్గొని ఆయన జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని హర్ష వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఐజి త్వరలో గ్రామానికి విచ్చేస్తున్నట్లు తెలియజేశారు. కప్పట్రాల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం తానా శ్రీ శక్తి భవనం ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సే ట్రీస్ ప్రోగ్రామ్ మేనేజర్ బి నారాయణ, మండల నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, గ్రామ సర్పంచ్ చెన్నం నాయుడు, పోలీస్ అధికారి భాస్కర్, కర్నూల్ బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు మహేష్, రాఘవేంద్ర, సే ట్రీస్ సిబ్బంది సుధాకర్, కత్తి మద్దయ్య, గ్రామ ప్రజలు చింతామాను రవికుమార్, చాకలి లక్ష్మన్న, గొర్ల సుంకన్న, మంగలి వెంకన్న, వారం వెంకట రమణయ్య మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో పచ్చదనాన్ని పెంపొందించాలి

## - టీటీడీ ఇఓ జె.శ్యామలరావు



**తిరుమల, ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక) :** తిరుమలలో భక్తులకు మరింత ఆహ్లాదకర ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు పచ్చదనాన్ని పెంపొందించాలని టీటీడీ ఇఓ జె.శ్యామల రావు పిలుపునిచ్చారు. టీటీడీ అటవీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన వన మహోత్సవంలో ఇఓ, అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం నాడు తిరుమల శ్రీ పద్మావతి విశ్రాంతి భవనం ప్రాంగణంలో మాను సంపంగి "స్థల వృక్షం" నాటారు. ఈ సందర్భంగా ఇఓ మీడియాతో మాట్లాడుతూ, టీటీడీ అటవీ విభాగం పరిధిలో రెండు వేలు, రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో 12 వేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. తిరుమలలో "సీడ్ బౌల్ కాన్సెప్ట్" ద్వారా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని శాశ్వతంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. టీటీడీ ఆయుర్వేద కళాశాల మరియు ఆసుపత్రి ఉన్నందున, ఈ సంస్థలకు అవసరమైన ఔషధ మొక్కలను ప్రత్యేకంగా తిరుమలలోని కాటేజీల సమీపంలో అభివృద్ధి చేస్తాం "అని కూడా ఆయన తెలిపారు. కాగా టీటీడీ అటవీ విభాగం ఆధ్వర్యంలో తిరుమలలోని వివిధ ప్రదేశాలలో వందలాది మాను సంపంగి (మాగ్నోలియా చంపాకా), చందనం (సంతాలమ్ ఆల్బమ్) మరియు సీతా అశోక (సరకా అసోకా) మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీనివాసులు, డిప్యూటీ ఇఓలు భాస్కర్, ఆశాజ్యోతి, హెల్త్ ఆఫీసర్ మధుసూధన్ ప్రసాద్, ఇతర అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పరకామణి భవనాన్ని తనిఖీ చేసిన టీటీడీ ఇఓ



**తిరుమల, ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక) :** తిరుమలలోని పరకామణి భవనాన్ని టీటీడీ ఇఓ జె శ్యామలరావు, అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఇందులో భాగంగా హుండీల తరలింపు, నాణేలు, కరెన్సీల విభజన ప్రక్రియ, పరకామణి లెక్కింపు, లెక్కింపు ప్రక్రియ, డ్రెస్ కోడ్‌లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. తరువాత ఈవో సీసీటీవీ గదిని కూడా పరిశీలించారు. అంతకుముందు కట్టుదిట్టమైన భద్రత నడుమ తిరుమల ఆలయం నుంచి పరకామణి భవనానికి హుండీల తరలింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం తిరుపతి పరకామణి, పరకామణి సేవకులు, ఉద్యోగులతో పాటు బ్యాంకు అధికారులతో చర్చించారు. హుండీల్లో బంగారం, ఇతర విలువైన వస్తువులు, విరాళాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు, ఇతర సంబంధిత సమాచారాన్ని ఇఓకు వివరించారు. ఇఓ వెంట ఏస్ ఈ-2 సత్యనారాయణ, డిప్యూటీ ఇఓ ఇంచార్జ్ పరకామణి విజయలక్ష్మి, పరకామణి, ఇంజనీరింగ్, విజిలెన్స్ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## మృత్యుంజయని దర్శించుకున్న పుంగనూరు న్యాయమూర్తి కృష్ణవంశీ



**చౌడేపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** స్థానిక మృత్యుంజయశ్వర స్వామిని, పుంగనూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణవంశీ, దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు రాజశేఖర్ దీక్షితులు, కుమారస్వామి, మహేష్ లు, జడ్జి కృష్ణవంశీ, ఆయన కుటుంబ సభ్యులను సాదరంగా ఆహ్వానం పలికి. శ్రీ అభీష్టద మృత్యుంజయశ్వర స్వామి, ప్రసన్న పార్వతీ దేవిల, దర్శన భాగ్యం కల్పించారు. మండపంలో వేద ఆశీర్వా దం తర్వాత స్వామి వారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశమే శిరోధార్యం

### జన సేన పార్టీ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్



**వేంపల్లి (ఆంధ్రపత్రిక) ఆగస్టు 30:** తమ జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, గ్రామీణాభివృద్ధి,అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశమే శిరోధార్యమని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గం సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ తెలిపారు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు 30వ తేదీన వనమ హోత్సవంలో భాగంగా ఇప్పటివరకు ఉన్న 29% పచ్చదనం 50% తీసుకెళ్లాలి అనేది ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉద్దేశమన్నారు ఇందులో భాగంగా స్వదేశీ వృక్షజాతులను ఎంపిక చేయడం చాలా అవసరం అని పవన్ కళ్యాణ్ తెలియజే శారని చెప్పారు.వన మహోత్స వంలో భాగంగా శుక్రవారం వేంపల్లిలోని అగ్నిమాపక కేంద్రం దగ్గర పులివెందుల నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకుడు డా దాసరి రవిశంకర్ లు మొక్కలు నాటారు ఈ కార్యక్రమం లో అగ్నిమాపక అధికారి కె .వెంకటసు బ్బయ్య, సిబ్బంది,జనసేన కార్యకర్తలు సుదర్శన్,గంగిరెడ్డి, రామాంజనేయులు, లక్ష్మీ నారాయణ రెడ్డి,కృష్ణారెడ్డి,రమణ తదితరులు పాల్గొన్నారు. వీరందరూ పర్యావరణ పరిరక్షణ హరితాంధ్ర కోసం మొక్కలు నాటడం జరిగిందని రవిశంకర్ తెలిపారు.

## జానపద సాహిత్య పురస్కారం అందుకోనున్న 'ఆచార్య మూల'

### హర్షం వ్యక్తం చేసిన సాహితీ వేత్తలు



**కడప (ఆంధ్రపత్రిక) ఆగస్టు 30:** జానపద సాహిత్య పరిషత్ హైదరాబాద్ వారు గత 50 సంవత్స రాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వ హించే వార్షికోత్సవాల్లో భాగంగా 20 24 సెప్టెంబర్ రెండవ తేదీన హైదరా బాద్ కూకట్ పల్లి కృష్ణ సింధూరి సంకల్ప లలిత కళా నిలయం లో జరుగు కార్యక్రమంలో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్య క్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డికి 'జానపద సాహిత్య పురస్కా రాన్ని 'ఇవ్వనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ సి వసుంధరా రెడ్డి ప్రకటన చేసినట్లు వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం తెలియజేశారు. కవిగా,రచయితగా, సాహిత్య విమర్శకునిగా,నాటక కర్తగా, నటునిగా, నాటక ప్రయోక్తగా 'మూల' సాహిత్య నాటక రంగాలకు చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రకటించడం ఎంతో అభినందనీయం , హర్షనీయ మని ఆ సంఘం గౌరవాధ్యక్షులు షేక్ హుస్సేన్ సత్యాగ్ని,గౌరవ సలహాదారులు డాక్టర్ నరాల రామారెడ్డి,డాక్టర్ పి సంజీవమ్మ,అలపర్తి పిచ్చయ్య చౌదరి,షేక్ అబ్దుల్ సత్తార్ ఫైజీ ఉపాధ్యక్షులు విద్వాన్ గానుగ పెంట హనుమంతరావు, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, కోశాధికారి డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, సంయుక్త కార్యదర్శులు భూమిరెడ్డి స్వరూపారాణి, షేక్ షబ్బీర్ హుస్సేన్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ జి వెంకట సాయి ప్రసాద్, డాక్టర్ అనుగూరు చంద్రశేఖర రెడ్డి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి, డాక్టర్ పాలెం వేణుగోపాల్, డాక్టర్ సిద్ధ మూర్తి రాజగోపాల్ రెడ్డి, డాక్టర్ తవ్వా వెంకటయ్య, డాక్టర్ పొదిలి నాగరాజు, డాక్టర్ కోడూరు స్వతంత్ర బాబు లు శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటం ఉండాలి

### పంపిణీ చేసిన మాల మహానాడు నాయకులు



**చౌడేపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** ప్రభుత్వ కార్యాలయాల్లో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్, చిత్రపటం ఉండాలని, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ప్రభుత్వ సకల కార్యాలయాలకు మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాలను అందించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్, మార్గంలో అధికారులు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ మాల మహానాడు ఇన్చార్జి కృపామని, మాల మహానాడు మండల అధ్యక్షుడు కొత్తపల్లి మనీ, ఉపాధ్యక్షులు కూరపర్తి ఈశ్వర్, నాయన వారి పాలెం రెడ్డి ప్రసాద్ శ్రీరాములు, మండల యూత్ ప్రెసిడెంట్ ముకుంద, యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎల్లకుంట్ల మని, వేణుగోపాల్, జనరల్ సెక్రటరీ ఎల్లకుంట్ల సురేష్, ప్రచార కార్యదర్శి రాజశేఖర్ గంగులప్పా, చరణ్ పాల్, మండల నాయకులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ అధికారుల తనిఖీలు



**చౌడేపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** మండల కేంద్రమైన చౌడేపల్లి లోని పలు ప్రాంతాల్లో కార్మిక శాఖ, అధికారులు తనిఖీలు నిర్వహించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా పుంగనూరు, చౌడేపల్లిలో, కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు. కార్మిక శాఖ పుంగనూరు, పీలేరు, అధికారులు మధుబాబు, ఆనందబాబులు, తెలిపారు. దుస్తులు, హోటల్లు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు కార్యాలయాల్లో బాల కార్మికులను ఉంచుకోరాదు అన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలోని పలు బేకరీ, దుస్తులు, హోటల్లో, దుకాణాలలో వారు రికార్డులను పరిశీలించారు. బాలలను పనుల్లో ఉంచుకోరాదని దుకాణదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారిని సవిత, స్థానికులు పాల్గొన్నారు.




## ఉత్తమ మహిళా పోలీసు అవార్డు అందుకున్న అనితకు సన్మానం



**బంగారుపాళ్యం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా పనిచేయుచున్న అనితకు చిత్తూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఎస్పీ మణి కంఠ చందోలు చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. అనితకు అవార్డు రావడం పట్ల నలగాంపల్లి పంచాయతీకి చెందిన సర్పంచి స్వామి దాస్, మాజీ ఎంపిటిసి సుజాత గిరి, అన్నాదొరై నల్లగాంపల్లి గ్రామానికి చెందిన కొంతమంది అనితను పూలమాలతో సత్కరించి ఆమెకు స్వీట్లు తినిపించి అభినందించారు.

## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

### - యు.టి.ఎఫ్ నాయకులు డిమాండ్




**గూడూరు, ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రప్రభుత్వం సి.పి.ఎస్ , యు.పి.ఎస్ లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సుధీర్ డిమాండ్ చేశారు.శుక్రవారం గూడూరు పట్టణంలోని ఎం. ఈ.వో కార్యలయం ఎదుట నిరసన చేపట్టి అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం కి ర్యాలీగా బయలు దేరి వెళ్ళారు.అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి సుధీర్ మాట్లాడుతూ సిపిఎస్ ,యు.పి ఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ నుకొనసాగించాలని పేర్కొన్నారు.అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వాసుదేవరావు మాట్లాడుతూ ఈ విధానం వల్ల ఉపాధ్యాయులు ఉద్యోగులు తీవ్ర నష్ట కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా సానుకూలంగా స్పందించి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు . లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు రవి , మురళి మోహన్, ప్రాణేష్ ,వరప్రసాద్, మురళి సింగ్ ,నాగేశ్వరరావు గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీకి 16 ద్విచక్ర వాహనాలు విరాళం



**తిరుమల, ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక) :** తిరుమల శ్రీవారికి చెన్నైకి చెందిన టివిఎస్ మోటార్స్ ఎండి వేణు సుదర్శన్ శుక్రవారం టీటీడీకి 16 ద్విచక్ర వాహనాలను విరాళంగా అందించారు. ముందుగా ఆలయం వద్ద ఈ వాహనాలకు జరిగిన పూజలో టీటీడీ ఇఓ జె శ్యామలరావు, అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. అనంతరం దాత వారికి వాహనాల తాళాలను అందజేశారు. 16 ద్విచక్ర వాహనాలలో 15 ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. ఈ వాహనాల ధర దాదాపు రూ.22 లక్షలు అని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల డిఐ సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల జీతాలను వెంటనే ఇవ్వాలి



**గూడూరు ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక) :** గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు వెంటనే ఇవ్వాలని ఏ.ఐ.టి.యు.సి నియోజకవర్గ అధ్యక్షులు ఎంబేటి చంద్రయ్య, నియోజక వర్గ కార్యదర్శి నారాయణ లు డిమాండ్ చేశారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్నిడెంట్ డాక్టర్ షరీనా కి ఏ. ఐ.టి.యు .సి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ. ఐ.టి.యు.సి నియోజక వర్గ అధ్యక్ష , కార్యదర్శులు ఎంబేటి చంద్రయ్య, నారాయణలు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వలేదు అన్నారు. వారు పస్తులు ఉంటూ జీవనం సాగిస్తున్నారు అన్నారు. వారి పిల్లల కు పాటశాల ఫీజులు కట్టుకొలేక బడి మానేస్తున్నారు అన్నారు. వారి పి.ఎఫ్ ఖాతాలోని డబ్బులను చెల్లించాలన్నారు. వారికీ పని భద్రత కల్పించాలి అన్నారు.కాంట్రాక్ట్ మారినా ఇప్పుడు పనిచేస్తున్న కార్మికులను కొనసాగించాలి అన్నారు.ఇకనైనా ప్రతి నెల జీతం సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ ,గూడూరు నియోజక వర్గ కార్య వర్గ సభ్యులు శశి,గూడూరు పట్టణ కార్యదర్శి కాలేషా, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించాలి



**గూడూరు ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక) :** ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని దీనిపై రైతు లందరూ సమిష్టిగా పోరాటం చేయాలని ఆక్వా రైతుల ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆక్వారైతు శ్రీనాథ్ రెడ్డి కోరారు. గూడూరు పట్టణంలోని టౌన్ హా ల్లో గూడూరు డివిజన్ ఆక్వా రైతుల సమా వేశం జరిగింది. రైతులు, తమ ఎదుర్కొం టున్న సమస్యలను చర్చించారు. ఈ సందర్భంగా ఆక్వా రైతు శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ రొయ్యల ధరలను ఎక్స్పోర్టర్లు సిండికేట్ గా మారి ప్రతిరోజు తగ్గిస్తున్నారని తెలిపారు. దీనివల్ల ఆక్వా రైతు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .నాణ్యమైన సీడ్ వ్యాపారస్తులు అమ్మేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాసిరకం సీడ్ అమ్మితే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం సి.పి. ఐ పట్టణ కార్యదర్శి కాలేషా మాట్లాడుతూ రైతులంతా సమిష్టిగా పోరాటం చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్దామని సూచించారు. ఈ సమావేశంలో ఆవుల మనోహర్ రెడ్డి , రవీంద్ర రెడ్డి, సురేంద్ర రెడ్డి, సి.పి. ఐ పట్టణ కార్యదర్శి కాలేషా ,తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి. పర్యావరణాన్ని కాపాడండి

### - ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



**గూడూరు, ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక) :** పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంత ప్రాముఖ్యత ఉంది అన్న విషయం విద్యార్థి దశ నుండి విద్యార్థులకు తెలియజేయాలని మన మహోత్సవం కార్యక్రమం నిర్వహించ డం జరుగుతుందని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు. తిరుపతి డివిజన్ నాయుడుపేట రేంజ్ గూడూరు సెక్షన్ అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. విద్యార్థిని విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రాష్ట్ర పరిధిలో అనేక చెట్లను నరికి వేయడం జరిగిందని విమర్శించారు . మానవజాతి మనగడకు చెట్లు ఎంతో ముఖ్యమని మొక్కల పెంపకం మన అందరి సామాజిక బాధ్యత అని తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో వెంకటగిరి రేంజ్ సబ్ డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ జ్ఞాన ప్రకాష్ నాయుడుపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమణయ్య, అడవి శాఖ అధికారులు కోటేశ్వరరావు మురళి రవి గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, టిడిపి నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## అప్పుస్మా తిరుపతి జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక



**తిరుమల, ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ యునైటెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక నలంద స్కూల్ నందు జరిగినది.ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా రాయలసీమ రీజియన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్. విశ్వనాథరెడ్డి హాజరయ్యారు. నియోజకవర్గ అధ్యక్షులుగా ఎస్. భాస్కర రాజు, ఉపాధ్యక్షులుగా ఆర్. శ్రీధర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యక్షులుగా ఓం ప్రకాష్ రెడ్డి, సెక్రటరీగా ఎస్.మ్. భాషా,జాయింట్ సెక్రటరీగా రామకృష్ణా రెడ్డి, ట్రెజరీ గా ఎన్. సుబ్రమణ్యం రెడ్డి, ఈసీ మెంబర్లుగా మదన మోహన రెడ్డి, వెంకటరమణ, డాక్టర్.హర్షిణి, తులసీరాంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అపుస్మా నాయకులు రవీంద్ర రెడ్డి, హరినాథ్ శర్మ, శేష రెడ్డి, ఓబుల వెంకటరమణ రెడ్డి తో పాటు పలు పాఠశాలల అధినేతలు పాల్గొన్నా

# ఏకీకృత పెన్షన్ విధానం అమలు తగదు....!

## నిరసన ప్రదర్శనలో యుటిఎఫ్





**బద్వేలు ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఏకీకృత పెన్షన్ స్కీమ్ (యుపిఎస్) పథకం అమలు తమకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, దానిని అంగీకరించే ప్రశ్నే లేదని యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి. శివప్రసాద్ బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. దేవానందం , కె. సుధాకర్, గోపవరం మండలం అధ్యక్షుడు వీరదాసరి క్రిస్టఫర్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాలూకా కేంద్రాలలో నిరసన ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా బద్వేలులోని స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం కేవలం ఎన్పీఎస్ పేరును యూపీఎస్‌గా మార్చిందని ఆరోపించారు. 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50 శాతం పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60 శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని యుపిఎస్ పెన్షన్ విధానంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ తో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ఇందులో ప్రస్తావించకపోవడం, పైగా ఈ పథకం అమలు ఐచ్ఛికం అని పేర్కొనడంలోనే అసలు మోసం దాగి ఉందన్నారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ లేకుండా సర్వీసును బట్టి 50 శాతం పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే తమకు ఆమోదయోగ్యమని వారు పేర్కొన్నారు. యుపిఎస్ అనేది కేవలం ఆంధ్రప్రదేశ్ యొక్క అష్యూర్డ్ పెన్షన్ స్కీమ్ యొక్క కాపీ అని, నూతన పెన్షన్ పథకం యొక్క సంస్కరణకు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తుందని,ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని వారు పేర్కొన్నారు. పాత పెన్షన్ పథకానికి ప్రత్యామ్నాయంగా ఏకీకృత పెన్షన్ పథకం అమలు ఆమోదయోగ్యం కాదని, పాత పెన్షన్ పథకాన్ని పూర్తిగా పునరుద్ధరిడమే ఏకైక పరిష్కారమని వారు తెలిపారు. పాత పెన్షన్ అమలయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని వారు హెచ్చరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు అసంబద్ధంగా ఉందని వారు ఆరోపించారు. ఉపాధ్యాయ సంఘాల సూచనలను అమలు చేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం తగదన్నారు. పని సర్దుబాటు ప్రక్రియను మండల పరిధి వరకే పరిమితం చేయాలని, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయ పోస్టులను విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ధర్నా అనంతరం ఆర్డిఓ కార్యాలయ సూపరిండెంట్ కు వినతి పత్రం సమర్పించారు. ఈసమావేశంలో యుటిఎఫ్ బద్వేలు మండల సహాధ్యక్షుడు ఎం. నరేష్, ట్రెజరర్ ఎ. గుర్రయ్య, గోపవరం మండల ట్రెజరర్ ఎం. రామచంద్రయ్య జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎన్. పవన్ కుమార్, ఎస్. మస్తాన్ వలి, కె. ఈశ్వరయ్య, ఎం. శివకుమార్, టి. పెంచలయ్య, ఓబయ్య, నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవరు, కండక్టర్, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**హిందూపురం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక)** నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆందోళన కార్యక్రమాలలో భాగంగా ఆర్టీసీ ఉద్యోగులకు నైట్ అవుట్ అలవెన్స్ లు కలపడంలో ట్రెజరీ ఉన్నతాధికారుల ఉదాసీన వైఖరికి నిరసనగా డిపో గేట్ ముందు డిపో కమిటీ ఆధ్వర్యంలో గేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హిందూపురం డిపోలో ఎక్కువ కలెక్షన్లు వస్తున్న సర్వీసులను, కండక్టరు, డ్రైవర్లతో ఏమాత్రం చర్చించకుండా, ఏకపక్షంగా సుమారుగా 12 సర్వీస్ లను రద్దు చేయడం జరిగిందన్నారు. వాటిని వెంటనే పునరుద్ధరించాలని, కండక్టర్లు, డ్రైవర్ల డ్యూటీ చార్టు వెంటనే వేయాలని, చాలాకాలంగా పెండింగ్లో ఉన్న ఏ డి సి షఫ్లింగ్ జరపాలని పలుమార్లు డిపో మేనేజర్ కు విన్నవించుకున్నప్పటికీ డి.ఎం ఏమాత్రం పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా డిపోలో ఉన్న సమస్యలను పరిష్కరించి భవిష్యత్తులో నేషనల్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమంలోనికి వెళ్లకుండా ఆపాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి. రాజారెడ్డి ,జిల్లా వైస్ ప్రెసిడెంట్ పి. వలి సాబ్ , డిపో కార్యదర్శి ఆర్. రంగనాథ్ ,జిల్లా సంయుక్త కార్యదర్శి విజయలక్ష్మి , గ్యారేజ్ కార్యదర్శి రవికుమార్ ఎంసీ మెంబర్ కే . గోపాలప్ప టీ.ఎస్ నాథ్ ,షబ్బీర్ శ్రీకాంత్ ప్రసాద్, పాల్గొన్నారు,గేట్ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ చాలాకాలంగా జీతంలో కలుపుతున్న డ్రైవర్ కండక్టర్ నైట్ అవుట్ అలవెన్సును తిరిగి పునర్దించాలని, సిక్కులకు జీతాలు, ఇవ్వాలని, ఏ ఏ ఎస్ ఇంక్రిమెంటల్ అరియర్స్ చెల్లించాలని, ట్రెజరీ అధికారుల ఉదాసీన వైఖరి విడనాడాలని, తదితర డిమాండ్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నాయకులు, గ్యారేజ్ కమిటీ సభ్యులు, గ్యారేజ్ లో ఉన్న మన అసోసియేషన్ మిత్రులు మహిళా సోదరీమణులు ,ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్న బాలయ్య బాబు

## 50 వసంతాల సంబరాలు జరుపుకున్న టిడిపి శ్రేణులు



**హిందూపురం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక)** సినీ రంగంలో నటుడుగా నందమూరి బాలకృష్ణ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని హి తెలుగు తమ్ముళ్లు, నందమూరి అభిమానులు ఘనంగా వేడుకులు జరుపుకున్నారు. తొలుత ఎమ్మెల్యే కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టినారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సినీ నటుడు గా నందమూరి బాలకృష్ణ హీరోగా విభిన్న పాత్రలు పోషించారు. తాను నటించిన పాత్రలకు ప్రాణం పోసి నటనలోనే జీవించే నటనా చాతుర్యం బాలయ్య బాబు సొంతమన్నారు. అందుకే ఆయనకు ప్రపంచ వ్యాప్తంగా లక్షల్లో అభిమానులు ఉన్నారన్నారు.

50 సంవత్సరాల ప్రస్థానంలో బాలయ్య బాబు బాల నటుడు నుండి ఇప్పటి వరకు అనేక జానపద, పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో నటించి సినీరంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించారని అందుకే ఆయన తండ్రి నందమూరి తారక రామారావు తగ్గ తనయుడిగా సినీరంగంలో పేరు తెచ్చుకోవడం అందరికి గర్వకారణం అన్నారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ నందు ఆర్. ఎం. ఎస్ షఫీ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. నందమూరి బాలకృష్ణ చిత్రపటానికి పలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు ఢిఈ రమేష్ కుమార్,నాయకులు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శులు రామంజినమ్మ, పరిమళ, తెలుగుదేశం పార్టీ నాయకులు అశ్వర్థ రెడ్డి, భాస్కర్, అమర్నాత్, భేవనహల్లి ఆనంద్, వెంకటరమణ,అజ్మతుల్లా, రవి,నాయుడు, నబి రసూల్, దేశాయ్ మురళి,నజీర్ అహ్మద్, నాగేంద్రమ్మ, వెంకటలక్ష్మి, అరుణమ్మ, మల్లికార్జున, శ్రీధర్, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# రీ సర్వేలో రైతుల భూముల విస్తీర్ణం తగ్గడంపై విచారణ చేసిన రెవెన్యూ అధికారులు

## రైతులకు సంబంధించిన భూములుకు కొలతలు వేసి, హద్దులు చూపించిన రెవెన్యూ అధికారులు

**తొట్టంబేడు, ఆగస్టు 30 (ఆంధ్ర పత్రిక):** తొట్టంబేడు మండలంలోని చియ్యవరం గ్రామ నివాసి కే సరసమ్మ, భర్త లేట్ కే. ఢిల్లీ అనువారు చియ్యవరం గ్రామ రెవెన్యూ లెక్క దాఖల సర్వేనెంబర్ 356/6 లో ఏ 1.41 ఎకరాల విస్తీర్ణం గల భూమిని రీ సర్వే (జగనన్న భూ రక్ష మరియు శాశ్వత భూ హక్కు పథకం) కింద చియ్యవరం గ్రామం సర్వే జరిపినారని , సదరు సర్వే అనంతరం మాకు కేటాయించబడిన ఎల్ పి ఎం విస్తీర్ణం తగ్గిందని తమకున్న రికార్డుల మేరకు భూమిపై హద్దులు చూపించమని జిల్లా కలెక్టరు కు ఫిర్యాదు చేశారు 6-8-2024 తేదీన ఫిర్యాదు చేశారు. సదరు ఫిర్యాదు విషయమై విచారణ నిమిత్తం భూమిపైన సర్వేకు వచ్చు విషయమును అర్జీదారునికి, ఎనిమిది మంది పట్టాదారులకు నోటీసు ద్వారా తెలియపరచి శుక్రవారం డిప్యూటీ ఇన్స్పెక్టర్ , రెవెన్యూ అధికారులు రెవెన్యూ రికార్డుల మేరకు పరిశీల చేశారు. సర్వేనెంబర్ 356 లో పూర్తి విస్తీర్ణం 11.22 ఎకరాల విస్తీర్ణం ఉన్నది. కానీ సర్వే సబ్ డివిజన్ సర్వేనెంబర్ 356 /1 లో 6.36 ఎకరాల విస్తీర్ణం, 356/2లో 4.86 ఎకరాల విస్తీర్ణం రెండు సబ్ డివిజన్లు కాబోయే ఉన్నది. సదరు పూర్తి విస్తీర్ణాన్ని 8 మందికి దరఖాస్తు పట్టాలిగా ఇచ్చి, ప్రస్తుత వెబ్ ల్యాండ్ నందు కూడా పొందుపరిచి ఉన్నారు. దీనికి సంబంధించి ఎటువంటి సర్వే సబ్ డివిజన్ స్కెచ్ తయారు చేయలేదని రైతులకు తెలిపారు. అర్జీదారునికి మరియు అనుభవ దారులకు మధ్య వ్యాజ్యం జరిగినందున అనుభవదారులు భూమిని ఇచ్చుటకు గాని అర్జీదారులు ఆ భూమిని తీసుకొనుటకు గాని నిరాకరించినట్లు రెవెన్యూ అధికారులు తమ విచారణలు తెలిపారు. తమ అనుభవంలో ఉన్న డీకేటీభూములకు కూడా రెవెన్యూ అధికారులు పట్టాలు ఇప్పించాలని, లేకపోతే బిజెపి భూమి అందరి పట్టాలు రద్దు చేయాలని అధికారులు దృష్టికి రైతులు తీసుకెళ్లారు. దీనిపైన తొట్టంబేడు తహశీల్దార్ మధుసూదన్ రావు రైతులు చెప్పిన విషయాలను వివరణ తీసుకుని జిల్లా ఉన్నతాధికారులకు తుది నివేదికను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐ గురవయ్య, తహశీల్దార్ మధుసూదన్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజ్ , వీఆర్వో మధు, విలేజ్ సర్వేయరు సూర్య, అర్జీదారులు నరసమ్మ, రైతులు పాల్గొన్నారు.



# విష ప్రచారాలతో ఉక్కు మనిషి ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయడం ఎవ్వరి తరం

**వైసిపీ నుండి మార్పులను ప్రోత్సహించడం ద్వారా వైసిపీని దెబ్బ తీయాలనుకోవడం పగటికలే**

**జగన్ జన ప్రభంజనాన్ని అడ్డుకోవడం పచ్చ మీడియాకు సాధ్యమా..!**

**వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం ఎద్దేవా**

**ఖాజీపేట, ఆగస్టు30 (ఆంధ్రపత్రిక):** రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు వైసిపి అగ్ర నేతలు,తెదేపా భాజపా జనసేన కూటమిలోకి వలసలు వెళ్తున్నారని కూటమి నేతలు గేట్లు తెరిస్తే వైసిపీ ఏమి మిగలదని ఆ పార్టీని మూసుకోవాల్సి వస్తుందని పచ్చ మీడియా కూటమి నేతలు అసందర్భ ప్రేలాపణలు, విష ప్రచారాలతో ఉక్కు మనిషి వైసిపీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ని దెబ్బ తీయాలనుకోవడం ఆకాశానికి నిచ్చన వేయడం లాంటిదే అని వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్య%శీ% వెంకట సుబ్బారెడ్డి ఎద్దేవా చేశారు. ఖాజీపేట మండలం దుంపలగట్టు లోని వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్య%శీ% చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి శుక్రవారం సాయంత్రం వారి స్వగృహంలో రెడ్య%శీ% విలేకరులతో మాట్లాడుతూ..రాజ్య సభ సభ్యులు విజయ సాయి రెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి, పిల్లి సుభాష్ చంద్ర బోస్, అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి లాంటి ప్రజా ప్రతినిధులు తమ జీవితాంతం వై. ఎస్. జగన్ తోనే వైసిపీ తోనే అని చెప్పడం చూసాక నైనా పచ్చ మీడియాకు కను విప్పు కలగాలని ఆయన హితవు పలికారు. కేవలం డబ్బులతో తాయిలాలతో అధికార దర్పంతో వైసిపీ నుండి పార్టీ మార్పులను ప్రోత్సహించి వైసిపి ని దెబ్బ తీయాలనుకోవడం పగటి కలేనన్నారు. వైసిపీ అధికారం కోల్పోయి అతి తక్కువ సమయం అయినప్పటికి జగన్ ఎక్కడకు వెళ్లినా జనం ప్రభంజనంలా తరలి వస్తూ..బ్రహ్మ రథం పడుతుంటే గ్లోబల్స్ ప్రచారాలతో వాటిని అడ్డు కోవడం పచ్చ మీడియా కు సాధ్యమా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. వైసిపీ నుండి కొందరు రాజ్య సభ సభ్యులను, ఎమ్మెల్సీ లను, నేతలను కూటమి నేతలు ప్రోత్సహి%శీ%చి చేర్చు కోవడం ద్వారా వైసిపీ ని దెబ్బ తీయాలనుకోవడం ఆకాశం పైకి ఉమ్మి వేయడం లాంటిదే నని రెడ్య%శీ% విశ్లేసించారు. ఈ కార్యక్రమం వైసిపీ మండలం నేత రెడ్య%శీ% నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# పత్తి పంటను ఆశించే క్రీములు, తెగుళ్ల బారినుండి పాటించాల్సిన జాగ్రత్తలు



**దేవనకొండ ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** దేవనకొండ మండలంలో పత్తి పంటను దాదాపు 30000 ఎకరాలలో సాగు చేయడం జరిగింది. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులకు పత్తి పంటలో ఆకుమచ్చ తెగులు, పేను,పచ్చ దోమ, తెల్ల దోమ గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువగా కనిపిస్తుంది. ఆకుమచ్చ తెగులు నివారణకుకాంటాఫ్ 1ml/ఒక లీ,,నీటికి మరియు 19:19:19 5 గ్రా" ఒక లీటర్ నీటి కలుపుకొని పిచికారి చేసుకోవాలి.పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణకు మొదటగా లింగాకర్షక బుట్టలను ఎకరాకు 5 నుండి 6 వరకు అక్కడక్కడా ఏర్పాటు చేసుకోవాలి.వేప నూనె 1000ppm 5 ml/ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. 60 రోజుల పంటకు ప్రొఫెనోఫాస్ ఏ 2 ml/లీటర్ నీటి కలుపుకొని పిచికారీ చేసుకోవాలి. 70 రోజుల పంటకు క్లోరోపైరీఫాస్ 2.5 ml/లీటర్ నీటి కలుపుకొని పిచికారీ చేసుకోవాలి. 80 రోజుల పంటకు క్వినాల్ పాస్ 1.5 ml/లీటర్ నీటి కలుపుకొని పిచికారీ చేసుకోవాలి. 100 రోజుల పంటకు క్లోరంత్రినిప్రోల్ 0.3 ml/లీటర్ నీటి కలుపుకొని పిచికారీ చేసుకోవాలని సలహా సూచనలు తెలిపారు.

# ఘనంగా శ్రీకాళహస్తి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఢిల్లీ బాబు



**శ్రీకాళహస్తి ,ఆగస్టు 30 (ఆంధ్ర పత్రిక):** శ్రీకాళహస్తి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఢిల్లీ బాబు జన్మదిన సందర్భంగా టౌన్ తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ వంకాయల సిద్దలయ్య ఘనంగా శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు వాకచర్ల గుర్రప్ప శెట్టి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అంధకారంలో శ్రీకాళహస్తీశ్వరాలయం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** వర్షం కారణంగా శుక్రవారం సాయంత్రం శ్రీకాళహస్తి పట్టణంలో పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఆలయం ప్రాంతంలో కూడా విద్యుత్ సరఫరా ఆగిపోయింది. విద్యుత్ సరఫరా లేని సమయంలో జనరేటర్లను ఉపయోగించాల్సి ఉంటుంది. అయితే సిబ్బంది జనరేటర్లను ఆన్ చేయలేదు. దీంతో సాయంత్రం 6.40 గంటల నుంచి 7 గంటల వరకు సుమారు 20 నిమిషాల పాటు ఆలయంలో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. ఏడు గంటలకు తిరిగి రావడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఏడాదికి 150 కోట్ల రూపాయల ఆదాయం వచ్చే ఆలయంలో సుమారు 20 నిమిషాల పాటు విద్యుత్ సరఫరా ఆగిపోయినా ఎవరూ పట్టించుకోలేదు. ఎలక్ట్రిషన్లకు ఇతర పనులు అప్పగించడం వల్ల ఈ పరిస్థితి వచ్చినట్లు సిబ్బంది చెబుతున్నారు. ఆలయం వద్ద ఈరోజు ఉదయం నుంచి పలుసార్లు విద్యుత్ సరఫరా ఆగిపోయింది. అయినా సిబ్బంది జాగ్రత్త చర్యలు తీసుకోలేదు. అధికారులయినా సకాలంలో స్పందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఇటువంటి పరిస్థితి తిరిగి రాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని రద్దు చేయాలి

## యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కె ఎస్ బి సూర్యప్రకాష్



**శ్రీకాళహస్తి, ఆగస్టు 30 (ఆంధ్ర పత్రిక):** యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ విధానాన్ని రద్దు చేయాలనీ యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కె ఎస్ బి సూర్యప్రకాష్ అన్నారు. యుటిఎఫ్ శ్రీకాళహస్తి డివిజన్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. జిల్లా సహాధ్యక్షులు కె ఎస్ బి సూర్యప్రకాష్ మాట్లాడుతూ యుపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఇటు యుటిఎఫ్ అటు జాతీయ స్థాయిలో ఎస్ టి ఎఫ్ ఐ వ్యతిరేకిస్తున్నదని, దీనివల్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు ఒరిగేదేమీ లేదని, ఓ పి ఎస్ అమలయ్యే వరకు యుటిఎఫ్ పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు. ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేస్తూ... ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తూ యుపిఎస్ బాగుందని ప్రచారం చేస్తున్నారే తప్ప యూపీఎస్ విధానంలో పాత పెన్షన్ విధానంలో ఉన్న సౌలభ్యాలు లేవని చెప్పారన్నారు. యుపిఎస్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం శ్రీకాళహస్తి డిప్యూటీ తాసిల్దార్ రూప్ చంద్ కి యుపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికిజిల్లా కార్యదర్శులు కే మోహన్ బాబు, ఓ విజయ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ వై విజయ శ్రీ, యుటిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు జి శ్రీనివాసులు, ఆడిట్ కమిటీ సభ్యులు శివకుమార్, ఓ దీపిక, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ మునెయ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్లు హేమాంబరధరరావు, భక్తవత్సలం, మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శిలు ఈశ్వరయ్య, అబ్దుల్ సమాద్, బి రవికుమార్, గుణశేఖర్, పురుషోత్తం, రుక్మాంగద రెడ్డి, బెల్లం సుధాకర్, ఈశ్వర్ రెడ్డి, హరిబాబు, ఢిల్లీ బాబు,బి శిరీష, శ్రీదేవి, హేమలత, రాణి, మమత, విజయ శేఖర్, నాగార్జున, రమేష్, సతీష్ కుమార్, సతీష్, నారాయణ, కోదండన్, సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ, సతీషు, వెంకటరమణ, సర్వేశ్వరరావు, ప్రసాదు తదితరులు హాజరయ్యారు.

# పవిత్ర జగజ్జననీ మరియ మాత



**కడప, ఆగస్టు 30 (ఆంధ్ర పత్రిక) :** మరియ మాత సకల మానవాళికి తల్లి లాంటిదని కడప కతోలిక మేత్రాసన కోశాధికారి, సంబటూరు సురేష్, ఫాదర్ బాకీ రవీంద్ర లు అన్నారు. శుక్రవారం ఆరోగ్యమాత ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఫాదర్ సురేష్ దివ్యబలి పూజను సమర్పించారు ఫాదర్ రవీంద్ర మరియ తల్లి సందేశాన్ని అందించారు మనుషులను లోకానికి పరిచయం చేసేది మన తల్లులైతే! ఆరోగ్య మాత దీవెనలు, వరములను అనుగ్రహించి సన్మార్గంలో నడిపిస్తుందని తెలిపారు అడిగిన ప్రతిఒక్కరికీ సహాయం చేసే సహాయ మాతగా ప్రపంచ మానవాళి చే కీర్తింప బడుతోందని చెప్పారు, సంతానం లేని వారికి సంతానాన్ని దయచే స్తుందన్నారు కార్యక్రమంలో పుణ్యక్షేత్ర డైరెక్టర్ రెవ ఫాదర్ ఎండి ప్రసాదరావు, వికర్ జనరల్ ఫాదర్ బాలరాజు, ఫా విజయరావు, మరియాపురం, మాసాపేట, డాన్ బోస్కో, పాస్టరల్ సెంటర్, గురువులుఆరోగ్యమాత, జే యం జె, క్రీస్తు జ్యోతి సిస్టర్స్ సహాయ డైరెక్టర్ పిల్లి మహేష్,ఆరోగ్యమత మదర్ జనరల్ సుపీరియర్ మదర్ సెల్వి రాయపన్, వారి బృందం,చర్చి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఆనందరావు, రాజన్, సభ్యులు, రాజేంద్ర కుమార్, రాజ్ కుమార్, ఏంజెలినా, శ్యామలమ్మ, హరి ప్రసాద్, మ్యాథ్యూ, అశోక్, విక్టర్, జయరాజు,యూత్ కమిటీ సభ్యులు, విన్సెంట్ ది పాల్ సంఘం, మరియదళం సంఘం, మౌలిక సంఘం, శాంతి సేవా సొసైటీ సభ్యులు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ జ్వరాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలి



**దేవనకొండ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** దేవనకొండ మండల కేంద్రంలోని రెండవ సచివాలయం లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఫ్రైడే డ్రై డే మరియు ప్రత్యేక జ్వరం దినం కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా జ్వరం వచ్చిన వారికి రక్త పూతలు తీసుకున్నారు. అలాగే నీరు ఉన్న డ్రమ్ములో ,నీరు నిల్వ ఉన్నప్రాంతాలలో లార్వాను గుర్తించి వాటిని అబేట్ ద్వారా నిర్మూలించారు. అంతేకాకుండా మీరు నిల్వ ఉన్న డ్రమ్ములను వారానికి ఒకసారి శుభ్రం చేసుకొవాలి. గ్రామస్తులకు సీజనల్ వ్యాధుల గురించి మరియు డెంగ్యూ మలేరియా వ్యాధుల గురించి తీసుకోవాల్సినజాగ్రత్తలు వారికి తెలియజేశారు. ఇందులో మలేరియా సభ్యులు ఆఫీసర్ సాయిబాబా సూపర్వైజర్లు రంగస్వామి జయలక్ష్మి శ్రీధర్ మరియు ఆ ఏరియా ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

**కర్నూలు ఆగస్టు 30(ఆంధ్రపత్రిక):** విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి అంజిబాబు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 5.వ తేదీన తిరుపతి నందు ఎస్ పీడీసీఎల్ ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని ఆయన తెలిపారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ మీటర్ రీడర్స్ స్టోర్ హమాలిస్ బిల్ కలెక్టర్లు తదితర కార్మికుల సమస్యల కోసం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. వాచ్మెన్ నుండి షిఫ్ట్ ఆపరేటర్లుగా చేరిన కార్మికులకు పాత ఆపరేటర్లతో సమానంగా 27,953.వేల రూపాయలు వేతనం ఇవ్వాలని కోరారు. ఐ.టి.ఐ విద్యార్హత ఉన్న వాచ్మెన్ అందరికీ ప్రమోట్ చేసి స్కిల్డ్ వేతనం ఇవ్వాలని కోరారు. నూతనంగా చేరిన ఆపరేటర్లను పాత ఆపరేటర్లతో సమానంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పీస్ రేటు విధానంతో పని చేస్తున్న కార్మికులైన మీటర్ రీడర్స్ స్టోర్ అమాలీలు బిల్ కలెక్టర్స్ వారికందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని ఏ ప్కో అకౌంటు ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. 10.సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి కార్మికుడికి 2018.కి ముందు టిడిపి ప్రభుత్వంలో ఇచ్చిన విధంగా హై స్కిల్డ్ కార్మికుడికి 1000.రూపాయలు స్కిల్డ్ కార్మికుడికి 800.రూపాయలు అన్ స్కిల్ కార్మికుని 500.రూపాయలు ఇన్సెంటివ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్మెన్ ను తప్పక నియమించాలని పెండింగ్ లోఉన్న కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికునికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద 10.లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కోసిగి మండల కార్యదర్శి రాముడు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మిన్నప్ప శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు అంటే చంద్రబాబు, చంద్రబాబు అంటే మహిళా సంఘాలు




**సోమల ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) ;** సోమల మండలంలోని నలభై ఒక్క గ్రామ సమాఖ్యలో ఉత్తమ వివోలకు బహుమతులు ఇస్తామని కూటమి నాయకులు ప్రకటించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో సోమల మండల మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన పుంగనూరు నియోజకవర్గ కూటమి నాయకులు మాట్లాడుతూ ఆహ్లాదకర పోటీ తత్వం కోసం ఉత్తమ వివో లకు బహుమతులు అందజేస్తామని కావున పోటాపోటీగా ప్రతి వివో లీడర్లు మరియు సంఘమిత్రలు పనిచేసే ఉత్తమ వివోలుగా నిరూపించుకున్న వారికి బహుమతులు ఇస్తామని వివరించారు అంతేకాకుండా సంఘాలకు సహాయకులుగా ఉన్నటువంటి సంఘ మిత్రులు బాగా పనిచేసే మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఎటువంటి ఆరోపణలకు తావు లేకుండా పని చేయాలని పేర్కొన్నారు అవినీతి ఆరోపణలు వస్తే చర్యలు తీసుకోనడానికి వెనకాడ పోమని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ కూటమి తరపున ఉత్తమ వివో లకు మూడు బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. మహిళా సంఘాలకు ఇస్తున్నంత విరివిగా రుణాలు ఆస్తిపాస్తులున్న రైతులకు కూడా అందడం లేదని వివరించారు మహిళ సంఘాలు అంటేనే చంద్రబాబు ,చంద్రబాబు అంటేనే మహిళా సంఘాల అనే విధంగా సంఘాలను ఏర్పాటు చేసి ఇంత



ఉన్నతమైన స్థాయికి ప్రస్తుత ముఖ్యమంత్రి అభివృద్ధి చేశారని తెలిపారు ఇంత అద్భుతమైన అవకాశం కేవలం మహిళలకు మాత్రమే ఉందని ఇటువంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో నడవాలని సూచించారు రైతులకు అప్పు కావాలంటే మొదటగా ఇంటిలో మహిళను తో చర్చించి సంఘాల ద్వారా అప్పు తీసుకుని రావాలని ఉన్నత స్థాయికి సంఘంలోని మహిళలు ఎదిగారని దీనిని ఇలాగే కొనసాగించి ఇంకా ఉన్నత స్థాయికి ప్రతి మహిళ ఎదగాలని తద్వారా కుటుంబం సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఎంపీడీవో నారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ కార్యక్రమం ద్వారా ప్రతి చేతువృత్తిదారులు దరఖాస్తు చేసుకొవాలని సూచించారు అంతేకాకుండా కేంద్ర పథకాలు అయినటువంటి ఇన్సూరెన్స్ పథకాలు కావచ్చు రుణ సౌకర్యాలు కావచ్చు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకొని ఉపయోగించుకోవాలని వివరించారు. ఏటీఎం శివ మాట్లాడుతూ ఇప్పటివరకు వెలుగు కార్యక్రమాలలో జిల్లాలో సోమల మండలం టాప్ లో ఉండేదని ప్రస్తుతం ఇటీవల కాలం లో జరిగిన కొన్ని పరిణామాల వలన మండలం జిల్లాలో కింద స్థాయికి పడిపోయిందని కావున నాయకులు సంఘ సభ్యులు సంఘమిత్రలు అందరూ సహకరించి మళ్లీ సోమల మండలాన్ని జిల్లాలో టాప్ లో నిలపడానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సీసీలు నరసింహులు గంగోజి శ్రీనిధి మేనేజర్ రమ్య మండల సమైక్య నూతన అధ్యక్షురాలు భార్గవి కార్యదర్శిగా కావ్య కోశాధికారిగా మణి కుమారీలు ఎంపికయ్యారు అనంతరం మాజీ అధ్యక్షురాలు రెడ్డమ్మ కార్యదర్శి గౌరీ లకు సన్మాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ పి ఓ దినకర్ ,కూటమి నాయకులు మండలంలోని 41 గ్రామ సంఘాల నుంచి ఓబీలు మరియు సంఘమిత్రలు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించాలి



**కడప (ఆంధ్రపత్రిక) ఆగస్టు 30 :** నేటికీ కుల వృత్తినే నమ్ముకొని సమాజంలో జీవిస్తు అనేక అసమానతలు , ాంగ్మతాలకాం , అంటరానితనానికి గురౌతూ ఉన్న వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా అందరూ కలిసి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ గొర్రెలు,మేకల పెంపకం దారుల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు డి ఎం ఓబులేసు, యాదవ నాయకులు బుర్రి రెడ్డెయ్య యాదవ్, తెల్ల దార్ల విజయ కుమార్ యాదవ్, త్రివిక్రమ్ యాదవ్, గంగా దేవి గంగయ్య యాదవ్, కొప్పుల శివ యాదవ్ లు అన్నారు శుక్రవారం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఆ సమాఖ్య ఆవిర్భావ సభ జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలు గొర్రెలు , మేకలు లాంటి మూగజీవులే తమ పిల్లలుగా భావించి వాటికి కాపరులు గా తండ్రి పాత్ర పోషిస్తున్నారని అలాంటి వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహాయ సహకారాలు అవసరం ఎంతైనా ఉందన్నారు అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందకుండా దళారీలు దోచు కుంటున్నారని విమర్శిం చారుఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి, అయ్య వారయ్య, నాగ మల్ల య్య, పార్లశ్రీనివాసులు,ఉక్కాయ పల్లి శ్రీనివాసులు, కిరణ్, శరత్, నాగార్జున, రాజన్న, మల్లికార్జున, పుల్లయ్య, బాలకృష్ణ, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

## హంద్రీనీవా ద్వారా నేలతరమరిచెరువుకు నీటిని మళ్లించేందుకు ప్రయత్నం

### – టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్



**దేవనకొండ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** దేవనకొండ మండలం అత్యధికంగా వెనుకబడిన ప్రాంతం సకాలంలో వర్షాలు కురియక రైతుల వేసుకున్న పంటలు చేతికందక రైతులు అప్పుల్లో కూరకపోయి దయనీయమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని టిడిపి మండల కన్వీనర్ విజయ భాస్కర గౌడ్ నేలతరమరి చెరువుకు హంద్రీ నీవా ద్వారా నీటిని మళ్లించెందుకు ఇరిగేషన్ అధికారులను చెరువు దగ్గరకు రప్పించి చెరువును పూర్తిగా నింపాలని అధికారులను కోరారు. నీటిని నింపడం ద్వారా చుట్టూ భూగర్భ జల పెరగడమే కాకుండా చెరువు కింద ఉన్న ఆయకట్టు రైతులు రెండు పంటలు పండించి వారి కళలలో ఆనందం చూడాలన్న దే నా సంకల్పమనివారు తెలిపారు.

## జాతీయ స్థాయి క్రీడల్లో మూడు పథకాలు సాధించిన విద్యార్థులు



**కర్నూలు ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా కోసిగి మండల కేంద్రమైన కోసిగిలో బాలుర ఉన్నత పాఠశాల జిల్లా స్థాయిలో మూడవ స్థానంలో నిలిచిన సందర్భంగా శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ.కె.ఖలీల్ అహ్మద్ అధ్యక్షతన ఉపాధ్యాయుల విద్యార్థుల సమక్షంలో పీయిటి జి.శ్రీరాములు గారిని శాలువా మెమెంటో తో ఘనంగా అభినందించి సన్మానించారు. మరియు జాతీయ స్థాయిలో జార?ండ్ రాష్ట్రం రాంచి లో ఖో ఖో కబడ్డీ త్రోబాల్ క్రీడల్లో పాల్గొని 3.పథకాలు రాష్ట్ర స్థాయిలో క్రీడా అస్సోసియేషన్ లో 4.పతకాలు సాధించి జాతీయ రాష్ట్రస్థాయిలో కోసిగి బాలుర ఉన్నత పాఠశాల పేరు కీర్తి పతాకాన్ని నిలిపిన విద్యార్థులను కూడా మెమెంటోలతో ఘనంగా సత్కరించడం జరిగింది. కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఫియోనా రిఫైన్డ్ అయిల్‌ను మార్కెట్‌లో విడుదల చేసిన లావణ్య త్రిపాఠి

**నెల్లూరు, 30 ఆగస్ట్, (ఆంధ్రపత్రిక) :** 2004 ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), ఫియోనా రిఫైన్డ్ సన్ వర్ ఆయిల్ బ్రాండ్, ఫియోనాను సినీ నటీ లావణ్యా త్రిఫాఠి విజయవాడలో ప్రారంభించారు. రిఫైన్డ్ స్కివర్ అయిల్లో పాష్టికాహారానికి కీలకమైనవవిటమిన్ ఎడిఇలు ఉన్నాయి. అయినప్పటికీ, పాత ప్రక్రియలో ఈ విటమిన్లు గణనీయమైన మొత్తంలో నాశనమవుతాయని, సరైన మొత్తంలో ఆహారాన్ని చేరుకోలేనిని చాలామందికి తెలియదు. దీనిని గుర్తించిన బంగే ఇండియా, కొత్త ఓప్రటియో పార్ములాతో సియోనాను వంటచేయడానికి ఒక అత్యుత్తమ ఎంపికగా ప్రారంభించింది. మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇతర సన్ ఫ్లవర్ ఆయిల్స్ లో వంటచేయడం ద్వారా ఆహారంలోకి చేరుకునే విటమిన్లలో పోలిస్తే, ఫియోనా యొక్క ప్రత్యేకమైన కాన్సెప్ట్ ద్వారా విటమిన్లు 50% ఆధికారికంగా మీ ఆహారానికి చేరుతాయి. ఈ సంవత్సరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు మార్కెట్లలో పోషకమైన వంట నూనెను ప్రారంభించడంతో బ్రాండ్ తన పరిధిని మరింత విస్తరించింది. ఫియోనా రిఫైన్డ్ అయిలను ఆంధ్రప్రదేశ్ కు తీసుకురావడం పట్ల తన హర్షం వ్యక్తం చేస్తూ, మిస్టరీ వినయ్ శ్రీవాస్తవ- వైస్ ప్రెసిడెంట్ బీజినెస్ హెడ్,బిబిసి, బంగే ఇండియా ఇలా అన్నాడు. "బంగి ఇండియాలో, "శిష్టత భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అత్యుత్తమ నాణ్యత ఉత్పత్తులను అందించాలనే మా నిబద్ధత దృఢంగా ఉంది. ఇది







వంట నూనెల్లో అత్యుత్తమ ఎంపికగా ఫియోనా రిసైస్ట్ సన్ ఫ్లవర్ ఆయిల్ ను ప్రారంభించడం ద్వారా నిరూపించబడింది. "ఆంధ్రప్రదేశ్ తెలంగాణాలు సన్ వర్ అయిలేకు కిందు పెద్ద మార్కెట్లు అయినపదుని వినియోగదారుల డిమాండ్ లలో స్థిరమైన పెరుగుదలను చూస్తున్నాయి. ఈ రెండు ముఖ్యమైన మార్కెట్లలో పియోనాను విస్తరించాలనే మా నిర్ణయం వెనుక ఇది ప్రధాన కారణం. పియోనా రిఫైన్డ్ సన్నవర్ అయిల్ యొక్క ఏ కిష్టమైన ప్రయోజనాలను ఆంధ్రప్రదేశ్ అందించడం మాకు చాలా సంతోషంగా ఉంది. పెరుగుతున్న ఈ మార్కెట్లో దీనికి నుంచి ఆదరణ లభిస్తుందని విశ్వసిస్తున్నారు. ఈ లాంచ్ గురించి మాట్లాడుతూ, ప్రఖ్యాత తెలుగు నటి లావణ్య త్రిపాఠీ ఇలా అన్నారు. "ఫియోనా రిఫైన్డ్ సన్నవర్ ఆయిల్ లాంటిలో భాగమైనందుదు నాడు చాలా ఆనందంగా ఉంది. నాకు, వంట అనేది నా కుటుంబానికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారం అందించడం. ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి ఇంట్లో పియోనా ప్రధాన ఎంపికగా మారుతుందని నేను విశ్వసిస్తున్నన్నారు.

### జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా

# కర్నూలులో ప్రత్యేక పూజలు

### జనసేన పార్టీ రాయలసీమ జోన్ కన్వీనర్ పవన్ కుమార్





**కర్నూలు, , ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సెప్టెంబర్ 2.న కావటంతో శుక్రవారం నుండి సెప్టెంబర్ రెండు వరకు కర్నూలు పట్టణంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా బళ్లారి చౌరస్తాలోని శ్రీ ఆంజనేయ స్వామి



దేవాలయం మరియు అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు రాయలసీమ జోన్ కన్వీనర్ పవన్ కుమార్ మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా రాయలసీమ జోన్ కన్వీనర్ మాట్లాడుతూ.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి జన్మదినం సందర్భంగా కర్నూలు పట్టణంలో నాలుగు రోజులు పాటు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు ఇందులో భాగంగా శనివారం క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణ ప్రాంత పరిసరాలను శుభ్రం చేయటం జరుగుతుందన్నారు ఆదివారం ఉదయం పది గంటల నుండి బ్లడ్ డొనేషన్ కార్యక్రమం గర్భిణులకు శ్రీమంతం వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు సోమవారం ఉదయం 7 గంటల నుండి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారుఒక కార్యక్రమంలో జనసేన కర్నూల్ నియోజకవర్గ పార్టీ ఐటి కోఆర్డినేటర్ అమర్ మరియు జనసేన పార్టీ నాయకులు రాజేష్ శ్రీకాంత్ హరి రవీంద్ర మౌలాలి సాయి రాము వెంకట్ సతీష్ వంశీ మరియు జనసైనికులు అందరూ పాల్గొన్నారు

## ఎటిఎం కార్డు మార్చేసి, నగదు డ్రా



**కల్లూరు, ఆగస్టు 30 (ఆంధ్రప్రతిక) ;** ఎటిఎం కేంద్రంలో ఏటిఎం కార్డు మర్చేసి రూ. 86వేల అపహరించిన ఘటన. ఈ నెల 22న కల్లూరు రాజారెడ్డి కథనం మేరకు.. మండలలోని కట్టాకిందపల్లికు చిందిన గురుమూర్తి నాయుడు ఈ నెల 22న కల్లూరులోని ఇండియన్ బ్యాంకు ఎటిఎంలో నగదు తీసేందుకు ప్రయత్నం చేయగ రాలేదు. పక్కనే ఒక గుర్తు తెలియని వ్యక్తి సహాయం చేసినట్టు నటించి ఎటిఎం కార్డు మార్చాశారు. మరుసటి రోజు 86 వేల రూపాయలు డ్రా చేసుకున్నాడు

### డ్రగ్స్, సైబర్ క్రైమ్స్, ఈవ్ టీజింగ్‌పై

## విద్యార్థులకు అవగాహన



**సోమల. ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) ;** సోమలమండలంలోని కె.వి.ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శివ శంకర్ విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ యు టీజింగ్ డ్రగ్స్ వాటి పట్ల అవగాహనాన్ని వాటికి గురి అయితే టోల్ ఫ్రీ నెంబర్స్ ని గురించి విద్యార్థులకు అవగాహనాన్ని కలుగజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి గంగాధర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ క్రైమ్ పట్ల ఈవ్ టీజింగ్ పట్ల డ్రగ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని వాటి బారిన పడకుండా వారి జీవితాలను కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్.ఎస్.పి.ఓ. జి గౌతమ్ మరియు కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### శ్రీవారి ఆలయ నాలుగు

## మాడ వీధుల తనిఖీ



**తిరుమల, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** తిరుమల శ్రీవారి ఆలయ నాలుగు మాడవీధులను టిటిడి ఇఓ జె శ్యామలరావు, అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, సివిఎస్ఓ శ్రీధర్ మరియు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం బ్రహ్మోత్సవాల్లో విశేషమైన గరుడసేవకు ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా, జిల్లా పోలీసులతో పాటు టీటీడీ ఉన్నతాధికారులు వాహన మండపం నుండి తనిఖీలు ప్రారంభించి, వివిధ గ్యాలరీల్లోని ప్రవేశ నిష్క్రమణ మార్గాలను, గరుడ సేవలో గ్యాలరీలను రెండవసారి నింపడం, తదితర భద్రతా అంశాలు పరిశీలించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజున చక్రస్నానం, ఇతర సంబంధిత అంశాలపై స్వామి పుష్కరిణి లోపలికి మరియు వెలుపలికి వచ్చే మార్గాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ఇఓ మాట్లాడుతూ, అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నాయని తెలిపారు. టిటిడి నిఘ మరియు భద్రత విభాగము, పోలీసుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా తిరుమలకు వచ్చే భక్తులను ఉచితంగా చేరవేసే ధర్మ రథాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఈ నాగేశ్వరరావు, ఎస్ఈ 2 సత్యనారాయణ, డిప్యూటీ ఇఓ హెల్త్ ఆశాజ్యోతి, హెల్త్ ఆఫీసర్ మధుసూధన్ ప్రసాద్, విజిఓలు సురేంద్ర, రామ్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు భద్రత ఏదీ..?

(మొదటిపేజీ తరువాయి)

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఒక ఆడబిడ్డ తల్లిగా ఈ ఘటన నన్ను తీవ్ర భయాందోళనకు గురిచేసిందని తెలిపారు. చదువు, సం స్కారం నేర్పాల్సిన విద్యాసంస్థలు.. పిల్లలకు ఏం నేర్పుతున్నాయోనన్న ఆలోచనలో పడేసిందని అన్నారు. ఉన్నత చదువుల కోసం ఆడపిల్లలను కాలేజీలకు పంపితే వారి మాన ప్రాణాలకు రక్షణ లేదనడానికి ఈ ఘటనే మరో నిదర్శనమని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. కాలేజిల్లో పర్యవేక్షణ కొరవడిందనడానికి ఇదే సజీవ సాక్ష్యమని అన్నారు. యాజ మాన్యాల నిర్లక్ష్యానికి నిలవెత్తు దర్పణమని అన్నారు. కాసుల కక్కుర్తి తప్పా.. భద్రత ప్రమాణాలు గాలి కొదిలేశారనే దానికి ఈ ఘటనే ఉదాహరణ అని మండిపడ్డారు. ఈ ఘటనపై సాధారణ విచారణ కాదు. ఫాస్ట్రాక్ విచారణ జరగాలని అభిప్రాయపడ్డారు. తక్షణమే ఉన్నత స్థాయి కమిటీ వేసి సీనియర్ ఐపీఎస్ అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బాత్ రూముల్లో కెమెరాలు పెట్టింది ఎవరో వెంటనే తేల్చాలని షర్మిల అన్నారు. రాజకీయ నాయకుడి కొడుకా.. కూతురా కాదు.. కెమెరాలు పెట్టింది ఎవరైనా.. ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాం టి అఘాయిత్యానికి ఒడిగట్టాలంటే భయపడేలా చర్యలు ఉండాల్సిందేనని అన్నారు. బాత్ రూముల్లో రికార్డ్ అయిన ఏ వీడియో కూడా పబ్లిక్ కాకుండా చూడాలని పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేశారు. వచ్చేవా రం లోపు చర్యలు చేపట్టకపోతే కాలేజీని సందర్శించి.. విద్యార్థినులతో మాట్లాడుతానని తెలిపారు. వా రు కోరుకున్నట్లు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ తరఫున హామీ ఇచ్చారు.

# విచారణ కమిషన్ ముందు నటి జత్వానీ

(మొదటిపేజీ తరువాయి)

స్రవంతిరాయ్ నేతృ త్వంలో ప్రత్యేక బృందం.. జత్వానీ నుంచి వివరాలు తీసుకున్నారు. అత్యాచారం కేసు నుంచి అన్ని పరి ణామాలను ఆమె వివరించారు. వీటీపీఎస్ గెస్ట్‌హౌస్‌లో బంధించిన సమయంలో ఏయే పోలీ సులు ఎలా ఇబ్బంది పెట్టారో చెప్పిన నటి జత్వానీ కన్నీళ్లు పెట్టుకున్నారు. 2023 డిసెంబర్ నుంచి కేసు పెట్టి.. 2024, మార్చి వరకూ జరిగిన ఘటనలు ఆమె వివరించారు. జత్వానీ వివరణను స్టేట్‌మెంట్, వీడియో రూపంలో కేసు విచారణాధికారులు తీసుకున్నారు. సాంకేతిక పరి జ్ఞానం ఉపయోగించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు, ఆమెపై నమోదు చేసిన ఫోర్జరీ కేసు నూ విచారణాధికారి పరిశీలించనున్నారు. ఏపీ పోలీసులు అక్రమ కేసులు పెట్టి తనను అనేక విధాలుగా వేధించారని నటి జెత్వానీ ఆరోపించారు. ఆ అధికారులకు సంబంధించిన అన్ని ఆధా రాలు తన దగ్గర ఉన్నాయని.. వీటన్నింటినీ ఏపీ ప్రభుత్వానికి అందిస్తానని చెప్పారు. తన కుటుంబ సభ్యులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని.. ఇప్పుడు సర్కారు తనకు సపోర్ట్ చేస్తుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో కొందరు తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని.. డబ్బుల కోసమే ఇలా మాట్లాడాతున్నానని తన వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపి న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వంపై తనకు పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశారు.

# పట్టా భూముల నుండి ఇసుక సేకరణకు త్వరలో జిఓ..

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. వర్షాకాలం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే, తరువాతి కాలంలో ఇసుక లభ్యత పెరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు ఆదేశాలతో శుక్రవారం జిల్లా కలెక్టర్లతో అమలులో ఉన్న ఉచిత ఇసుక విధానం, 11 తేదీ నుండి రానున్న నూతన విధానంలపై సచివాలయం నుండి వీడియో కాన్సరెన్స్ నిర్వహించారు. గనుల శాఖ సంచాలకులు ప్రవీణ్ కుమార్ ఇబ్రహింపట్నం కమీషనరేట్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ రాష్ట్ర స్దాయి కమాండ్ కంట్రోల్ సెంటర్ తరహాలోనే జిల్లా స్దాయిలో కూడా జిల్లా స్దాయి కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని మీనా అదేశించారు. కలెక్టర్లు ఎటువంటి రాజకీయ వత్తిడులకు లోనుకావలసిన అవసరం లేదని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చాలా స్పష్టంగా చెప్పారని. పట్టా భూముల నుండి ఇసుక సేకరణకు త్వరలోనే జిఓ ఇవ్వనున్నామని, రవాణ చార్జీలు మినహాయించి రాష్ట్ర వ్యాప్తంగా ఏకీకృత ధర అమలులో ఉండేలా ప్రయత్నిస్తున్నామన్నారు. అన్ లైన్ విధానంలో ఇసుక బుకింగ్ ప్రక్రియ ద్వారా ఎవరికి వారు తమ ఇంటి నుండే బుక్ చేసుకుని, జిపిఎస్ విదానంలో తమ వాహనం లోకేషన్ ను కూడా తెలుసుకోవచ్చున్నారు. అన్ లైన్ విధానం పట్ల అవగాహన లేని గ్రామప్రాంతాల వారి కోసం సచివాలయంలో శిక్షణ పొందిన ఉద్యోగి అందుబాటులో ఉంటారన్నారు. జిల్లా స్దాయిలో కలెక్టర్లు ఇసుక లభ్యత, ధరలపై నిత్యం మీడియాకు బులెటిన్ విడుదల చేయాలని మీనా అదేశించారు. జిల్లా స్దాయి వ్యవహారాలకు జాయింట్ కలెక్టర్ ను బాధ్యునిగా చూస్తామన్నారు. గనుల శాఖ సంచాలకులు, ఎపిఎండిసి ఎండి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ త్వరలో అందుబాటులోకి రానున్న శాండ్ పోర్టల్ విభిన్న అంశాలకు మార్గనిర్దేశకత్వం వహిస్తుందన్నారు. సమస్త సమాచారాన్ని దానిలో అందుబాటులో ఉంచుతామన్నారు. రవాణా వాహనాల ఎంపానల్ మెంట్ ను వేగంగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి ప్రతి రోజు ఇసుక పరిస్దితిపై సమీక్ష చేస్తున్నారని, సిఎం అకాంక్షల మేరకు పనిచేయవలసి ఉందన్నారు. వంద శాతం వినియోగదారులు ఇసుక రవాణా విషయంలో తమ సంతృప్తిని వ్యక్తం చేయటమే ద్యేయంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ వ్యవస్దలకు భిన్నంగా దర్డ్ పార్టీ ఫీడ్ బ్యాక్ ను తీసుకుంటున్నామన్నారు. వీడియో కాన్సరెన్స్ లో అయా జిల్లాల కలెక్టర్లు, గనుల శాఖ రాష్ట్ర స్దాయి అధికారులు, ఎడిలు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

(మొదటిపేజీ తరువాయి)

వాయుగుండంగా మారే అవ కాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో దక్షిణ ఒడిశాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వెల్లడించింది. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నట్లు అమరావతి వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సముద్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని.. మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. శుక్ర, శని, ఆదివారాల్లో ఉత్తర కోస్తాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. అటు, దక్షిణ కోస్తాలోనూ భారీ వర్షాలు, రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడొచ్చని అంచనా వేస్తున్నారు. ఆదివారం వరకూ సముద్రం అలజడిగా ఉంటుందని గరిష్టంగా గంటకు 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. సెప్టెంబర్‌లో ఒకటి లేదా రెండు అల్పపీడనాలు ఏర్పడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. వర్షాల సమయంలో కొన్ని చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అల్పపీడన ప్రభావంతో అటు తెలంగాణలోనూ రాబోయే 3 రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సెప్టెంబర్ 3 వరకూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అటు, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. వర్షాలతో పాటు ఉరుములు, మెరుపులు గంటకు 40 - 50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నారు.

# నేడు పులివెందులకు జగన్

(మొదటిపేజీ తరువాయి)

ఖరారైంది. నేటి నుంచి మూడురోజుల పాటు సొంత నియోజకవర్గంలో పర్యటించనున్నారు. శనివారం ఉదయం 11 గంటలకి కడప ఎయిర్ పోర్ట్‌కి చేరుకుని అక్కడ పార్టీ కార్యకర్తలు, నాయకులను కలవను న్నారు. పెండ్లిమర్రి మండలం మాచనూరులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పార్టీ మండల అధ్యక్షుడిని మాచనూరి చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. అక్కడి నుంచి అదే మండలంలోని గొందిపల్లి చేరుకుని ఇటీవల వివాహం చేసుకున్న కడప మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చంద్రహాస్ రెడ్డి కుమార్తె అశారెడ్డి, శివారెడ్డి దంపతులను ఆశీర్వదిస్తారు. అనంతరం పులివెందులలో తన నివాసానికి చేరుకుని కార్యకర్తలకు, నాయకులకు వైఎస్ జగన్ అందుబాటులో ఉంటారు.

# గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గేనా

(మొదటిపేజీ తరువాయి)

ధర రూ.60 నుంచి రూ.70 వరకు తగ్గుతుందని నేషనల్ మీడియా కథనాలు స్పష్టం చేస్తున్నాయి. ఆగస్టులో బిజినెస్-గ్రేడ్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల ధర రూ.8.50 పెరిగింది, జూలైలో రూ.30 తగ్గింది. గతేడాది రాఖీ, ఈ ఏడాది మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.300 తగ్గించింది. ఇప్పుడు దాని ధర మరో రూ.50 తగ్గితే.. రూ.760కే అందుబాటులోకి వస్తుంది. పీఎం ఉజ్వల యోజ కింద రాయితీ పొందేవారు రూ.460కే సిలిండర్‌ని ఇంటికి తీసుకెళ్లవచ్చు. గ్యాస్ సిలిండర్ రేట్లతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలు కూడా తగ్గనున్నట్లు సమాచారం. పెట్రోల్ లీటర్‌పై రూ.6, డీజిల్ లీటర్‌పై రూ.5 వరకు తగ్గనున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో పెట్రోల్ ధర లీటర్ రూ.100 దాటగా.. డీజిల్ ధర రూ.90 దాటింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు రేట్లు తక్కువగా ఉండటంవల్లే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# భావితరాల కోసం మొక్కలు నాటాలి



(మొదటిపేజీ తరువాయి)

సాంకేతిక శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి ఎకో పార్కులో జరిగిన వన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. దేశీయ జాతులైన వేప, గానుగ, రావి చెట్లను కలయికగా చేసి నాటారు. మొక్కలను పెంచి, వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకుంటామని ప్రతినబూనారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.... “పర్యావరణాన్ని ప్రేమించి, దాన్ని పరిరక్షించడం నా మనసుకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది. ఓ మొక్కను నాటి, దాని పరిరక్షణ బాధ్యతలు తీసుకోవడం అదృష్టంగా భావిస్తాను. ప్రతి ఏటా నేను సొంతంగా మొక్కలు నాటి, వాటి పరిరక్షణ చూసేవాడిని. ఇప్పుడు ప్రభుత్వం తరఫున రాష్ట్రం మొత్తం మీద కోటి మొక్కలు నాటే మహా క్రతువును ప్రారంభించడం సంతోషంగా ఉంది. వన మహోత్సవ సమయంలో వరుణుడు కూడా కరుణ చూపడం మరింత ఉత్సాహాన్ని ఇస్తోంది. ఒక చెట్టును కూల్చడం తేలిక. కాని అది పెరడగానికి ఏళ్లు పడుతుంది. మూడు కాళ్ల ముదుసలి అని చిన్నప్పుడు పాఠం ఉండేది. ఓ ముదుసలి వ్యక్తి తినేసిన మామిడి టెంకను ఓ దారిలో నాటుతుంటే అటువైపుగా వెళ్తున్న మహారాజు ఆ ముదుసలిని చూసి నవ్వుతాడు. ఈ వయసులో కూడా మామిడి ఫలాలు అనుభవించడానికి చెట్లను నాటుతున్నాడని అవహేళన చేస్తాడు. కాని ముదుసలి తాత నవ్వుతూ నేను మొక్కను నాటుతోంది ఫలాల కోసం కాదు... భావితరాల కోసం అని చెబుతాడు. ఆ మాట సత్యం. ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి ద్వారా వన మహోత్సవ ప్రతిజ్ఞ చేయాలని భావించాము. గౌరవ ముఖ్యమంత్రి గారు పాఠశాల విద్యార్థుల ద్వారా చేయి ద్దాము. భావి తరాలకు పచ్చదనం ప్రాముఖ్యం తెలుస్తుందనే ఆలోచనతో చేశారు. భావి తరాలు ఉన్నతంగా ఉండాలనే ఆలోచన ఉంది. మనం ఎంత జాగ్రత్తగా గత తరాల నుంచి ప్రకృతిని పొందామో.. అంతే జాగ్రత్తగా భావి తరాలకు అందించాలి. గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా చెట్లు నరికేసింది. చెట్టు నరకడం తేలికే. అయితే ఒక చెట్టు పెరగడం ఎంతో కష్టం. ఆ చెట్టు ఇచ్చే ఫలితాలు ఎంతో విలువైనవి. మన రాష్ట్రంలో 29 శాతం పచ్చదనం ఉంది. దీన్ని 50 శాతానికి పెంచాలి. దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. నవంబరు నెల కార్తీక వనసమారాధనల వరకు ఈ వన మహోత్సవం సాగుతుంది. అప్పటి వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను పెంచి, అవి పెద్దవి అయ్యేలా సంరక్షణ కూడా తీసుకోవాలి. సమష్టిగా మొక్కలను పెంచడం మేలు. మొక్కలను నాటిన వెంటనే పెద్దవి కావు కానీ... వాటి ఫలాలు వచ్చే తరానికి అందుతాయి. కూటమి ప్రభుత్వంలో మొక్కల పెంపకం మీద ఎక్కువగా దృష్టి పెడతాం.

తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు నాటేలా చూడాలి. తక్కువ స్థలంలో, అడవులు పెంచే పద్ధతిని అవలంభించాలి. జపాన్ కు కెందిన మియావకీ ఫారెస్ట్ మెథడ్ లో తక్కువ విస్తీర్ణంలో, తక్కువ ఖర్చుతో అడవుల్ని పెంచే పద్ధతి ఉంది. ఈ పద్ధతి వల్ల వేగంగా అడవులు, పచ్చదనం పెరుగుతుంది. రాబోయే అయిదేళ్లలో అడవులను తలపించే వనాలు సిద్ధం అవుతాయి. వీటిపై ప్రతి ఒక్కరం దృష్టిపెడదాం. దీనిపై ఓ విధానాన్ని, సూచనలను ప్రభుత్వం తరఫున ఎప్పటికప్పుడు ప్రజలకు చెబుతాం” అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీఏసురత్నం, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంత రాము, అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చిరంజీవి చౌదరి, జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# ఆందోళన కలిగిస్తున్న ఎంపాక్స్

(మొదటిపేజీ తరువాయి)

మంకీ పాక్స్ భయం పుట్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఎంపాక్స్ కేసులు పెరుగుతున్నాయి. దీంతో ఆరోగ్య నిపుణులు సైతం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంపాక్స్ విజృంభణ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ రెండోసారి హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. ఆ తర్వాత ఎంపాక్స్ కొత్త స్ట్రెయిన్, క్లాడ్ ఐబీ గుర్తించారు. ఇదే కేసుల పెరుగుదలకు దారితీసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మధ్య, పశ్చిమ ఆఫ్రికా దేశాల్లో జూనోటిక్ వైరల్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం కాంగో దేశంలో ఎంపాక్స్ కేసులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వైరస్ సోకిన వారి సంఖ్య ఇటీవల భారీగా పెరిగింది. కాంగో ఆరోగ్యశాఖ మంత్రి రోజర్ కంబా ప్రకటన ప్రకారం.. ఇప్పటి వరకు 18వేల మందికిపైగా కేసులు రికార్డయ్యాయి. ఇందులో కనీసం 610 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రకటించారు. విస్తరిస్తున్న వైరస్ మధ్య ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపాక్స్ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వైరస్ ప్రధానంగా లైంగిక సంబంధాలు, వైరస్ సోకిన వ్యక్తులకు దగ్గరగా ఉండడం, రోగులు వాడిన దుస్తులు వాడడం వల్ల వైరస్ సోకుతుందని నిపుణులు సూచించారు. కాంగోతో సహా అనేక దేశాల్లో కొత్త ఎంపాక్స్ స్ట్రెయిన్‌పై అధ్యయనం చేస్తున్న శాస్త్రవేత్తలు వైరస్ ఊహిం చినదానికంటే చాలా వేగంగా వ్యాప్తి చెందుతుందని, రూపంలోనూ మార్పులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే, వైరస్‌ను సరిగ్గా ట్రాక్ చేసేందుకు అనువైన సౌకర్యాలు లేకపోవడం, వైరస్ తీవ్రత, వ్యాప్తి చెందుతున్న మార్గాలు వంటి ఎన్నో తిలయని విషయాలు ఉన్నాయని.. వీటన్నింటిపై అధ్యయనం నిర్వహించాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# విద్యా ప్రమాణాలు మెరుగుపరచండి

(మొదటిపేజీ తరువాయి)



శాఖల మంత్రి నారా లోకేష్ పాఠశాల ప్రాంగణంలోని సరస్వతి విగ్రహానికి పూలమాలను వేసి నమస్కరించిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం పాఠశాలలో విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నరు. విద్యా ప్రమాణాలు మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేసారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును విద్యా ర్థులను అడిగి తెలుసుకున్నరు. నాణ్యమైన భోజనం వండి వడ్డించాలని ఆద శించారు. వడ్డించే ముందు అన్ని తనిఖీ చేయాలని సూచించారు. ఈపర్యట నలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, పల్లా శ్రీనివాస రావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయు లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపికి వరుస షాక్‌లు

(మొదటిపేజీ తరువాయి)

చెబుతున్నారు. తాజాగా ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ్ చక్రవర్తి గుడ్ బై చెప్పారు. వీరిద్దరు ఏ పార్టీలో చేరుతారో అన్నదానిపై ప్రకటన చేయలేదు. వైసీపీతో పాటు ఎమ్మెల్సీ పదవులకు కూడా రాజీనామా చేశారు. బల్లి కల్యాణ చక్రవర్తి నెల్లూరు కు చెందిన వారు. ఆయన మాజీ ఎంపీ బల్లి దర్గాప్ర సాదరావు కుమారుడు. తిరుపతి ఎంపీగా ఉంటూ బల్లి దుర్గా ప్రసాదరావు చనిపోయారు. ఉపఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ దుర్గా ప్రసాదరావు కుటుం బానికి టిక్కెట్ కేటాయించలేదు. సాధారణంగా పదవిలో ఉంటూ ఎవరైనా చనిపోతే ఆ కుటుంబానికి టిక్కెట్ కేటాయిస్తారు. కానీ పాదయాత్రలో తనకు ఫిజియోగా పని చేసిన వైద్యుడు గురుమూర్తికి టిక్కెట్ ఇచ్చారు. బల్లి దుర్గాప్రసాదరావు కుమారుడు కల్యాణ్ చక్రవర్తికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. ఆయన పదవి కాలం ఇంకో మూడేళ్లు ఉంది. మరో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అయ్యారు. ఆమె భర్త నారాయణరావు వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్య దర్శిగా ఉన్నారు. ఆమె బీజేపీ అనుబంధ సంస్థల్లో చురుగ్గా ఉండేవారు. మత్స్యకారుల్లో వాడబలిజ సామాజికవర్గానికి చెందిన ఆమె జాతీయ మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షు రాలిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఆమెకు బీజేపీకి చెందిన కొంత మంది కీలక నేతలతో సంబంధాలు ఉన్నాయని భావిస్తున్నారు. ఆయితే ఆమెకు వైసీపీలో ఎమ్మెల్సీ రావడమే ఆ పార్టీలో ఆశ్చర్యానికి కారణం అయింది. ఇప్పటికీ ఆమెకు మరో ఐదేళ్ల వరకూ పదవి కాలం ఉంది. ఇప్పుడు రాజీనామా చేసి బీజేపీలో చేరే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. ఇప్పటికే చీరా లకు చెం దిన ఎమ్మెల్సీ పోతుల సునీత రాజీనామా చేశారు. అలాగే మరికొంత మంది ఎమ్మెల్సీలు ఇప్పటికే నారా లోకేష్‌ను కలిశారు. శాసనమండలిలో మెజార్టీ వైసీపీకే ఉంది. ప్రతి పక్ష నేతగా ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన బొత్సను నియ మించారు. ఇప్పుడు వరుసగా ఎమ్మెల్సీలు అంతా రాజీనామాలు చేస్తూండ టంతో ఆయన ప్రతిపక్ష నేత హోదా కూడా పోయే అవకాశాలు ఉన్నా యని భావిస్తున్నారు. ఇప్పుడు ఎవరు రాజీనామా చేసినా ఉపఎన్నికల్లో వైసీపీ గెలిచే అవకాశం లేదు.

# అమ్మాయిల వాష్‌రూమ్‌లో రహస్య కెమెరాలు

(మొదటిపేజీ తరువాయి)

బిజినెస్ మోడల్‌గా చేసుకొని అబ్బాయిలు తమకు నచ్చిన వ్యక్తుల వీడియోలు తెప్పించుకున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రతిష్టాత్మక కాలేజీల్లో ఒకటి గుడ్లవల్లేరు ఇంజి నీరింగ్ కాలేజ్. ఇలాంటి కాలేజీలోనే ఈ దారుణం వెలుగు చూసింది. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కళాశాలలో సీక్రెట్ కెమెరాల కలకలం రేగింది. కళా శాలలో గురువారం అర్ధరాత్రి దాటాక విద్యార్థినులు ఆందోళన చేపట్టారు. బాలికల హాస్టల్ వాష్‌రూమ్‌లో సీక్రెట్ కెమెరాలు పెట్టారని వారు ఆరోపిస్తున్నారు. తెల్లవారు జామున 3.30 గంటల వరకు హైడ్రామా కొన సాగింది. వీడియోలు విక్రయిస్తున్నాడంటూ బీటెక్ విద్యార్థిపై సహచర విద్యార్థులు దాడికి యత్నించారు. విషయం తెలుసుకుని పోలీసులు కళాశాల హాస్టల్‌కు చేరుకున్నారు. పోలీ సులను విద్యార్థులను అదుపు చేశారు. అనం తరం ఫైనల్ ఇయర్ విద్యార్థి విజయ్‌ని ప్రశ్నిం చారు. అతడి ల్యాప్‌ట్యాప్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కెమెరా ఏర్పాటులో విజయ్‌కు మరో విద్యార్థిని సహకరిస్తోందంటూ పలువురు ఆరోపిస్తున్నారు. బాలికల హాస్టళ్లలో హిడెన్ కెమెరా గుర్తించా రంటూ 'ఎక్స్' వేదికగా విద్యార్థుల పోస్టులు పెట్టారు. వారం క్రితమే ఘటన వెలుగు చూసినా యాజమాన్యం పట్టించు కోవడంలేదని చెబుతున్నారు. ఇంజినీరింగ్ కళా శాల లో అర్ధరాత్రి విద్యార్థినుల ఆందోళనపై అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నానని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. విద్యార్థినుల హాస్టల్‌లో సీక్రెట్ కెమెరాల ఆరోపణలపై విచారణకు ఆదేశించామన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు కళాశాలల్లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికా రులను ఆదే శించారు. కళాశాలల్లో ర్యాగింగ్, వేధింపులు లేకుండా యాజమాన్యాలు ముందస్తు చర్యలు తీసుకో వాలన్నారు. అయితే ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన అమ్మాయిల హాస్టల్ బాత్రూం లో ఓ కెమెరా ఉండటాన్ని విద్యార్థులు గుర్తించామంటు న్నారు. దీనిపై హాస్టల్ వార్డెన్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇదంతా చేసింది ఓ అమ్మాయే అన్న విషయం తెలిసిన వారంతా ఆశ్చర్యా నికి గురవుతున్నారు.

# నాలుగోసారీ విజయం మాదే..!

(మొదటిపేజీ తరువాయి)

వైవిధ్యాన్ని చూసి ఆశ్చర్యపోయేవారు. కానీ, ప్రస్తుతం మాత్రం ఫిన్‌టెక్ పురోగతి చూసి ఆశ్యర్యపడుతున్నారు' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విపక్షాలపైనా ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. గ్రామాల్లో ఇంటర్నెట్, విద్యుత్ కనెక్షన్లు లేవని, దేశ పురోగతి గురించి అనేక మంది అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ.. గత దశాబ్ది కాలంలో భారత్ గణనీయ పురోగతి సాధించి ందని అన్నారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా పూర్తి మెజార్టీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ, ఇటీవల ఎన్నికల్లో (2024) మాత్రం మెజార్టీ మార్కును (272 సీట్లు) సాధించలేకపోయింది. దీంతో ఎన్డీఏ భాగ స్వామ్యపక్షాలతో కలిసి భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. వచ్చే లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్-మే 2029లో జరగనున్నాయి.

# శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటన..

## శిరస్సు వంచి క్షమాపణలు కోరిన ప్రధాని మోదీ

**ముంబయి, ఆగస్టు 30 :** మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటనపై విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఘటనపై తాజాగా ప్రధాని మోదీ క్షమాపణలు తెలియజేశారు. 'నేను ఇక్కడ దిగిన వెంటనే.. విగ్రహం కూలడంపై శివాజీకి క్షమాపణలు చెప్పాను. ఈ ఘటన వల్ల బాధకు గురైన వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను' అని వెల్లడించారు. 'ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను తమ దైవంగా భావించేవారు ఈ ఘటనతో తీవ్ర వేదనకు గురయ్యారు. నా తలవంచి వారికి క్షమాపణలు చెబుతున్నా. మనకు ఈ దైవం కంటే గొప్పది ఏమీ లేదు' అని మోదీ మాట్లాడారు. శుక్రవారం మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో పర్యటించిన సందర్భంగా ఆయన ఈ విధంగా స్పందించారు.

# మరింత కఠినంగా చట్టాలు

(మొదటిపేజీ తరువాయి)

యోచన చేస్తోందని అన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. 'అత్యాచారం వంటి నేరాలకు మరణశిక్ష విధించేలా చట్టాలను సవరించాం. ఆ చట్టాలను కఠినంగా అమలుచేయాలి. దేశంలో మహి ళలపై జరుగు తోన్న అఘాయిత్యాలు, నేరాలు చూస్తుంటే.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని పిస్తోంది. మహి ళలపై జరుగుతోన్న నేరాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబిస్తోంది. ఆ దిశగా కొన్ని రాష్ట్రాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. ఇటీవల కోల్‌కతాలో జరిగిన ఘటన అమానవీ యమైనది' అని మంత్రి పోస్టు పెట్టారు. అలాగే తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాజ్‌నాథ్.. మహిళల భద్రత అంశాన్ని ప్రస్తావించారు. అభివృద్ధిలో స్త్రీల భాగస్వా మ్యం తమ ప్రభుత్వ హయాంలో భారీగా పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమం గురించి ప్రస్తావించారు. తమ ప్రభుత్వం తీసుకున్న చొరవ వల్ల హరియాణా వంటి రాష్ట్రాల్లో లింగనిష్పత్తిలో మెరుగుదల కనిపించిదని చెప్పారు.

## మీరు నాటిన మొక్కలకు సంబంధించి

# రికార్డు ఉందా?





**అనకాపల్లి. ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్‌లో చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సభా వేదికపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మొక్కలు, లెక్కలు సరి పోతే స్పీకర్ పదవికి రాజీనామా చేస్తా. అయ్యన్న పాత్రుడు ఐదు నెలలలో 60 లక్షలు మొక్కలు నాటే మని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ వ్యాఖ్యలపై.. సభా వేదికపై శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఘాటుగా స్పందించారు. మీరు నాటిన మొక్కలకు సంబంధించి రికార్డు ఉందా అంటూ కలెక్టర్‌ను స్పీకర్ ప్రశ్నించారు. సోషల్ ఆడిట్ చేయిస్తే ఫారెస్ట్ అధికారులు పనితనం తెలుస్తుంది అంటూ చురకలాంటించారు. తప్పుడు నివేదికలు వద్దంటూ అధికారులకు సూచించారు. 60 లక్షలు మొక్కలు ఎక్కడ నాటారు. చూపించాలని కలెక్టర్ ని ప్రశ్నించారు. కాగితాలపై లెక్కలకు వాస్తవ పరిస్థితులకి చాలా వ్యత్యాసం ఉందని అని వ్యాఖ్యానించారు. మీరు చెప్పినట్లుగా 60 లక్షల మొక్కలు, లెక్కలు సరిపోతే తన స్పీకర్ పదవికి రాజీనామా చేస్తానని అయ్యన్న అధికారులకు సవాల్ విసిరారు. అటవీశాఖ అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ రైతు పొలాల్లో నాటుకున్న మొక్కలను కోత సమయం వచ్చేసరికి తొలగించుకోవాలంటే అనుమతి తప్పనిసరి అని వారిని ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. దీనివల్ల రైతుని ఇబ్బంది పెట్టడం తప్ప వేరే ప్రయోజనం లేదన్నారు. సామిల్లిల యాజమాన్యం చేత స్మగ్లింగ్ చేస్తున్నది ఫారెస్ట్ అధికారులు కాదా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా సంఘాలతో నర్సరీలు ఏర్పాటు చేయడం చాలా శుభ పరిణామం అన్నారు. ప్రతి పాఠశాలలోనూ 50 మొక్కలకు తక్కువ లేకుండా వాటి పరిరక్షణ బాధ్యత ప్రధానోపాధ్యాయులకు అప్పచెప్పాలన్నారు. గతంలో హైస్కూలు విద్యార్థులకి ఎన్‌సిసి, రెడ్ క్రాస్ వంటి సేవలు అలవర్చేవారుమని ఇప్పుడు అది క్రమీపు పూర్తిగా తగ్గిపోయిందని విద్యార్థి దశలోనే అందరికీ అలవర్చుకోనేలా చేయాలన్నారు. సంవత్సరానికి 10 శాతం చొప్పున మొక్కలు రాష్ట్ర మొత్తం నాటితే ఐదు సంవత్సరాలలో 50% దేశంలోనే అత్యున్నత గ్రీనరీ ఉన్న ప్రాంతంగా అభివృద్ధి చెందుతుంది అన్నారు. రాష్ట్ర పచ్చదనం అభివృద్ధికి జిల్లాలో ఉన్న ప్రతి మహిళా సంఘం నుంచి మొక్కలు నాటాలని ఆదేశిస్తే ఆరు లక్షల మొక్కలు అవుతాయన్నారు. అనకాపల్లి, ఎలమంచిలి ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడమే కాకుండా పరిరక్షించే కార్యక్రమాన్ని చేపట్టేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజునాటి నుంచి మరింత వనమోత్సవ కార్యక్రమాలను భారీ ఎత్తున చేపట్టనున్నామన్నారు. అందులో అదే రోజు అనకాపల్లి నియోజకవర్గం మొత్తం పెద్ద ఎత్తిన పారిశుధ్య పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం మొక్కలు నాటేందుకు బదులుగా పెద్ద చెట్లను అక్రమంగా తొలగించారని ఫారెస్ట్ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. మనుషులపై క్రిమినల్ కేసులకు ఎటువంటి చర్యలు చేపడుతున్నాము అదే విధంగా మొక్కల, భారీ వృక్షాల తొలగించిన వారిపై కఠిన శిక్షలు విధించి చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా రోడ్ల నిర్మాణం చేసేటప్పుడు ఇరువైపులా మొక్కలు కూడా వేయటానికి ఎస్టిమేషన్ వేసి వాటి అభివృద్ధి చేసి తీరాలని నిబంధన ఏర్పాటు చేశామన్నారు. అనకాపల్లి నుండి అచ్యుతాపురం విస్తరణ తర్వాత వెళ్లే రహదారిలో భారీ వృక్షాలను పరిరక్షించి వాటిని నాటేందుకు సరైన చర్యలు చేపట్టాలన్నారు. మార్కెట్ యార్డ్ నందు అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ, మల్ల సురేంద్ర, దొడ్డి శ్రీను, బిఎస్ఎం కె.జోగి నాయుడు, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తుల తాతయ్య బాబు, జనసేన పార్టీ నాయకులు తాడి రామకృష్ణ, శ్రీరామదాసు గోవిందా, దూలం గోపి, మార్కెట్ యార్డ్ కళాసిలు, కొలగార్లు, జిల్లా అటవీశాఖ అధికారి పి.జగన్నాథ్ సింగ్, డివిజనల్ అటవీశాఖ అధికారి సామాజిక వన విభాగ అధికారి జి.లక్ష్మణ్, సబ్ డివిజనల్ అధికారి సునీల్, వీ.లావణ్య ఎలమంచిలి ఫారెస్ట్ రేంజ్ అధికారులు జిల్లాలో గల ఫారెస్ట్ అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఫారెస్ట్ అధికారులే సామిల్ యాజమాన్యాలతో స్మగ్లింగ్ చేస్తున్నారు**

**మొక్కల లెక్కలు సరి పోతే స్పీకర్ పదవికి రాజీనామా చేస్తా...**

**శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

# క్రీడలతోనే శరీర దారుఢ్యం

**స్పీకర్ అయ్యన్నపాత్రుడు**




**అనకాపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో ఈరోజు జగన్నాథ్ థియేటర్ వద్ద గల రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి 11వ సీనియర్, జూనియర్ మరియు సబ్ జూనియర్ (పురుషులు,మహిళలు) వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభోత్సవ ప్రారంభోత్సవం చేస్తారు. కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మరియు ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ శరీర దారుణ్యానికి మేధాశక్తికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు అనకాపల్లి జిల్లా క్రీడలకు పుట్టినిల్లు వంటిదని క్రీడాకారులు క్రీడల పట్ల మరింత ఆసక్తిని పెంపొందించుకొని మన రాష్ట్రము మన జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు అభిమానులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రావణమాసంలో మహిళలు ప్రత్యేక పూజలు



**అనకాపల్లి, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** పట్టణం గవరపాలెం శ్రీశ్రీశ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా అనకాపల్లి మాజీ శాసనసభ్యులు, పీలా గోవింద సత్యనారాయణ అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, కేంద్ర జిల్లా గౌరీ సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ, తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర కన్వీనర్ మల్ల సురేంద్ర, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు, అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా పీలా గోవింద్ మాట్లాడుతూ శ్రావణమాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నందుకు కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దాడి వాసు, పోలవరపు త్రినాథ్, దాడి బుజ్జి,సత్యనారాయణ, వల్లూరి సూరప్పారావు, ఆళ్ల జగన్, ఆకుల నానాజీ, భాను చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు లోతట్టు ప్రాంతాల నివాసులు

# అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే గణబాబు, జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ పర్యటన...**

**విశాఖపట్నం ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ పి. సంపత్ కుమార్ 8వ జోన్ 89, 92 వార్డుల పరిధిలోని చంద్ర నగర్, కొత్తపాలెం, గోపాలపట్నం తదితర ప్రాంతాలలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు)తో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో కమిషనర్ కు స్థానిక సమస్యలను శాసనసభ్యులు వివరించారు. ముందుగా 89 వ వార్డు చంద్ర నగర్‌లో న్యూ అండర్ పాస్ బ్రిడ్జి ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు. అండర్ పాస్ బ్రిడ్జి వద్ద వర్షపు నీరు నిల్వ లేకుండా ఆ నీటిని వెంటనే పంపింగు జరిపే విధాన ప్రక్రియ బాగుందని ఇదే మాదిరిగా మర్రిపాలెం 104 ఏరియా, రామ్మూర్తి పంతులుపేట అండర్ పాస్‌ల వద్ద కూడా ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు, వాహన రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అండర్ పాస్ బ్రిడ్జిలు నిత్యం పరిశుభ్రంగా ఉంటాయని



శాసనసభ్యులు కమిషనర్‌ను కోరగా, ఆయా ప్రదేశాలను పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. కొత్తపాలెం ప్రధాన రహదారి ప్రాంతం లో డ్రైనేజీ వ్యవస్థ లేనందున వర్షపు నీరు, మురుగు నీరు చేరి రోడ్డు పై గుంతలు ఏర్పడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగడమే కాకుండా, ద్విచక్ర వాహనదారులు, ప్రజలు ప్రమాదాల గురవుతున్నారని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని శాసనసభ్యులు కమిషనర్‌కు తెలిపారు. స్పందించిన కమిషనర్ ప్రస్తుతం తాత్కాలికంగా నీరు పోయే మార్గాన్ని ఏర్పాటు చేయాలని, అవసరమైనచో రైల్వే అధికారులతో చర్చలు జరిపి ఆ ప్రాంతంలో మురుగు నీరు, వర్షపునీరు పోయేందుకు కల్వర్టు లేదా శాశ్వతంగా కాలువలను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రధాన ఇంజినీర్ వినయ్ కుమార్ ను కమీషనరు ఆదేశించారు. అనంతరం గోపాలపట్నం ప్రాంతంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా హరితాంధ్ర కోసం అడుగేద్దాం అనే నినాదంతో స్కూల్ ఆవరణలో శాసనసభ్యులు కమీషనర్ సంయుక్తంగా మొక్కను నాటి అందరికీ స్ఫూర్తినిచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు, విశాఖ నగరంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు, అందంగా తీర్చిదిద్దేందుకు, నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. స్కూల్ ప్రాంగణంలోనున్న క్రీడా మైదానాన్ని పరిశీలించి వాకింగ్ ట్రాక్, లైటింగ్, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని శాసనసభ్యుల విజ్ఞప్తి మేరకు వాటిని పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రధాన ఇంజినీర్ కు కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడి రమణ, మొల్లి ముత్యాలు, జీవీఎంసీ జోనల్ కమిషనర్ హేమావతి, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్ కుమార్, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ రామమోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు కమిషనర్‌కు వినతి పత్రం



**అనకాపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** జీవీఎంసీ జోన్ 84వ వార్డులో దీర్ఘకాలిక సమస్యల మీద అభివృ ద్ధి పనులకు నిధులు మంజూరు కోసం 84వ ఇంచార్జ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీలాబాబు శుక్రవారం విశాఖపట్నంలో జీవీఎంసీ ప్రధాన కమిషనర్ సంపత్ కుమార్‌ని కలుసుకొని వినత పత్రం అందించారు. ఈ సందర్భంగా నీలాబాబు మాట్లా డుతూ, వీలిన గ్రామాల్లో ప్రధానంగా కొత్తూరు నర్సింగరావుపేట నుండి కొప్పాక వరకు ఎన్ హెచ్ ప్రధాన రహదారి పక్కనుండి మురుకు కాలువ లేకపోవడం వల్ల రోడ్లపై నీరు ఉంటుందని కొప్పాక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ఇంజనీరింగ్ అధికారులు దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని నీలాబాబు కమిషనర్‌ని కోరారు. అలాగే అనకాపల్లి టౌన్‌లో చిన్న నాలుగు రోడ్ల జంక్షన్ నుండి గూడ్స్ రోడ్డు రహదారి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మార్కెట్‌కు వచ్చే ప్రజలు వాహనాలు రద్దీ వల్ల నానా ఇబ్బందులు పడుతున్నారని దీనిపై అనకాపల్లికి విచ్చేసి సదరు రహదారి పనులను పర్యవేక్షించవలసిందిగా నీలాబాబు కోరారు.

## నూకంబిక దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీదేవి వ్రతాలు



**అనకాపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన నూకంబిక అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం నాలుగవ శుక్రవారం వరలక్ష్మి దేవి పూజ సందర్భంగా, బాలాలయంలో సామూహిక వరలక్ష్మి దేవి వ్రతాలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రతి పుట్టినరోజు నాడు ఒక మొక్కను నాటాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమ కుమార్**



**వేపాడ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** విద్యార్థులు తమ ప్రతి పుట్టినరోజు నాడు ఒక మొక్కని నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమ కుమార్ విద్యార్థులకు తెలిపారు. మండలంలోని సోంపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి.పి.ఎ రాజు,ఎన్.జి.సి,భారత్ స్కౌట్స్,గైడ్స్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పరిసర ప్రాంతాలలో మామిడి, జామ, తదితర పండ్ల మొక్కలను నాటారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న సెల్ఫ్ అసెస్మెంట్ పరీక్షలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్.జి.సి,సెల్ఫ్ అసెస్మెంట్, ఆట స్థలం మొదలైన అంశాల్లో పలు సూచనలను అందించారు. అదే విధంగా పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న తిది భోజన కార్యక్రమానికి అరటి పండ్లను విరాళంగా అందించిన పాఠశాల గణిత ఉపాధ్యాయుడు ఆతవ రవిశంకర్‌ను డీఈవో ప్రేమ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను పెంచడం వలన మానవళి ఆరోగ్యం మెరుగుపడుతుందని, కాలుష్యం నుండి వాతావరణాన్ని కాపాడుకోవడానికి చెట్లు ఎంతగానో దోహదపడ తాన్నారు. అందుకే విద్యార్థులు తమ పుట్టినరోజు నాడు ఒక మొక్కను నాటడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట ఎంఈఓ సి.హెచ్ కూర్మారావు,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలి: సిపిఎం



**అనకాపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** జిల్లాలో మూసివేసిన తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ షుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకరించి తెరిపించాలని, ప్రధాన పంటగా వుండే చెరుకు సాగు నేడు తగ్గిపోతున్న తరుణంలో షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించి చెరుకు పండిరచే రైతులకు భరోసా కల్పించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. జిల్లాలో వరి పంట తరువాత రెండో అతి ప్రధాన పంటగా వున్న చెరుకు సాగు తగ్గడం ఆందోళన కలిగిస్తుంది. ప్రభుత్వం తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ షుగర్ ఫ్యాక్టరీల క్రషింగ్ నిలిపివేయడంతో చెరుకు సాగుపై రైతులు ఆసక్తి చూపడంలేదు. దీంతో జిల్లాలో ఈ ఏడాది తుమ్మపాల, తాండవ, ఏటికొప్పాక సుగర్ ఫ్యాక్టరీల క్రషింగ్ ప్రభుత్వం నిలిపివేయడంతో చెరకు సాగు పడిపోయింది. ఈ ఏడాది 47 వేల ఎకరాల్లో సాధారణ సాగు విస్తీరణానికి ఇప్పటివరకు 13,735 ఎకరాల్లో రైతులు చెరకు సాగు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మూడు షుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకరించి పునరుద్ధరించాలి. గోవాడ షుగర్ ఫ్యాక్టరీని ఆధునీకరించి క్రషింగ్ సామర్థ్యాన్ని పెంచాలి. రైతుల పెట్టుబడులకు అనుగుణంగా మద్ధతు ధర, ప్రోత్సాహక ధర చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. క్రషింగ్ నిలిపివేసిన మూడు షుగర్ ఫ్యాక్టరీల ప్రాంతాల్లో చెరుకు సాగు తగ్గింది. ఆహార పంటలు పండిరచాల్సిన పొలాల్లో ఆహారేతర పంటలు పండిరచుకోవల్సిన పరిస్థితి ఏర్పడిరది. ఫ్యాక్టరీలను తెరిపించి రైతులను ఆదుకుంటామని గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలి. చెరుకు రైతులను ఆదుకోవాలి.

**గిరిజనుల సమస్యలపై స్పందించిన క్వారీల యజమానులు**

**నమోదు చేసుకున్న జేసి, డిఆర్వోలు, మైనింగ్ అధికారులు**

## సానుకూలంగా పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ




**వేపాడ,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** మండలంలోని వీలుపర్తి శివారు పెదదుంగాడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 07లోని రెండు హెక్టార్లలో 75వేల క్యూబిక్ మీటర్లు రోడ్ మెటల్ త్రవ్వకం కొరకు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణలో శుక్రవారం జరిగిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జనరంజకంగా జరిగింది. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.మాధవన్,డీఆర్వో అనిత, మండల తహసీల్దార్ సన్యాసి నాయుడు, మైనింగ్ అదికారుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ వేచలపు వేంకట చినరాము నాయుడు, గ్రామ పెద్దలు శానాపతి అప్పారావు,వార్డు మెంబర్ కాపు వెంకటేశ్వరరావు, గోకేడ సత్యంనాయుడు, గోకేడ నాగభూషణం,గోకేడ అచ్చంనాయుడు,కొప్పల అప్పారావు, వరపుల సన్యాసిరావు,పలువురు (ఎన్జీఓలు) పర్యావరణ కార్యకర్తలు మాట్లడుతూ మెస్సర్స్ గండి సన్యాసినాయుడుకు క్వారీ తవ్వకానికి అనుమతులు మంజూరు చేసేందుకు ఎటువంటి అభ్యంతరాలు లేవని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి సహకారంతో సిఎస్సార్ నిధులను రాబట్టి రోడ్డును అభివృద్ధి చేస్తామని చెప్పారు. దీనిపై జేసి మాధవన్,డీఆర్వో అనిత తదితరులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు టీడీపీ, వైసీపీ నాయకులు, సీఐ కె.రవికుమార్,ఎస్సై కోనేటి రాజేష్, పంచాయతీ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమాలు



**వేపాడ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వన మహోత్సవ కార్యక్రమాలను గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.అదేవిధంగా మండలంలోని ముకుందపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి కనకరాజు,మాజీ సర్పంచ్ జామి అప్పలనాయుడుల సారథ్యంలో వన మహోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో పలు రకాల మొక్కలను నాటారు.అలాగే సింగరాయి గ్రామ సర్పంచ్ నిరుజోగి వెంకటరావు,ఉపాధిహామీ సిబ్బంది,కూలీలతో కలిసి గ్రామంలోని తమ్మయ్య ట్యాంకు వద్ద మొక్కలను నాటారు. అదే విధంగా పెద్ద కృష్ణ రాజపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ ముమ్ములూరి జగన్నాథం గ్రామ పరిసర ప్రాంతాల్లో పలు మొక్కలు నాటారు.నల్లబిల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్,కూటమి నాయకులు భోజంకి మహేష్ గ్రామంలో గల చెరువు గట్టుపై పలు మొక్కలు నాటారు.అదేవిధంగా వేపాడలో గల మూడు అంగన్వాడీ కేంద్రాలు, నీలకంఠ రాజపురం, అరిగిపాలెం గ్రామాల్లో గల అంగన్వాడీ కేంద్రాల్లో ఆయా అంగన్వాడి కార్యకర్తలు మంగలక్ష్మి, రాజేశ్వరి, దేవి, మూకల రాంబాయ్, జొన్నపల్లి కనకమహాలక్ష్మిలు వన మహోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి విద్యార్థుల సమక్షంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బొద్దాం, నీలకంఠ రాజ పురం క్లస్టర్ల సూపర్వైజర్లు కామేశ్వరి, బాగ్యవతి,ఉపాధి హామీ సిబ్బంది,

## గురుకులంలో ఆదర్శప్రాయంగా

# వనమహోత్సవ కార్యక్రమం



**ఉపాధి హామీ ఏపీఓ సమకూర్చిన 50 మొక్కలు**

**పాల్గొన్న ఎంపిడిఓ, ఎంఈఓ, ప్రిన్సిపాల్, టీచర్లు, విద్యార్థులు**

**వేపాడ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రం వేపాడ శివారు బక్కునాయుడుపేటలో గల డాక్టరు బాబా సాహెబ్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమం అద్భుతంగా, ఆదర్శప్రాయంగా చేపట్టారు. మండల ఉపాధి హామీ ఏపీఓ ఆదిలక్ష్మి ముందస్తుగా 50మొక్కలు సమకూర్చడమే కాకుండా సిబ్బంది పర్యవేక్షణా సహకరంతో గోతులు కూడా తీయించారు. శుక్రవారం ఉదయం ఎంపిడిఓ పట్నాయక్, మండల విద్యాశాఖాధికారి జి.జగదీశ్వరరావు తదితరులు పాఠశాలకు విచ్చేయగా ప్రిన్సిపాల్ ఉషారాణి సారథ్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయని సారథ్యంలో ముందుగా మొక్కలు నాటడం,పెంపకం,వాటి ప్రయోజనానికి సంబంధించి విద్యార్థులు ప్లెకార్డులు చేత పట్టుకొని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పట్నాయక్ మాట్లడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎంఈఓ జగదీస్వరరావు మాట్లడుతూ భూభాగంలో 33శాతం ఉండాల్సిన అడవులు మనిషి స్వార్థం కారణంగా 23శాతానికి పడిపోవడం వల్ల పర్యావరణ పరిరక్షణ దెబ్బతినడం వర్షాలు పుష్కలంగా కురవక పోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టిన రోజు నాడు ఒక మొక్కను నాటుతూ జీవిత కాలంలో ఒక్కొక్కరు 60మొక్కలు చొప్పున నాటి ఆక్సిజన్ శాతం పెరగడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెలిపాక అర్జునమ్మ,మండల వ్యవసాయాధికారి సీ.బీ యశ్వంతరావు,ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యవతి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ,ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,టీచర్లు, విద్యార్థులు, వైద్యసిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పచ్చదనంతో పర్యావరణ సమతుల్యత

## మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## వనం - మనం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం,ఆగస్ట్ 30 (ఆంధ్రపత్రిక):**మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. పచ్చదనంతో పర్యావరణం సమతుల్యత లభిస్తుందని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు. శుక్రవారం ఆంధ్ర యూనివర్సిటీ లోని ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వనం - మనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎస్.ఎస్.శ్రీధర్‌తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మైదానంలో మొక్కలను నాటి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, చాలాకాలం తర్వాత వనం-మనం కార్యక్రమం ప్రారంభించు కోవడం ఆనందంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో కోటి మొక్కలు నాటి ఆంధ్ర ప్రదేశ్‌ను హరితాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం సంకల్పించినట్లు చెప్పారు. దానికి శ్రీకారం చుట్టే విధంగా విశాఖపట్నం నగరంలో నేడు వనం-మనం కార్యక్రమాన్ని నిర్వహించు కుంటున్నామని అన్నారు. మీ పరిధిలో, మీ వీధిలో, మీ ఇంటి ముందు, పార్కులో మొక్కలను వేసి పెంచడమే దీని లక్ష్యమన్నారు. అలాగే మీ దృష్టిలో ఉండే ఖాళీ స్థలంలో కూడా మొక్కలను పెంచవచ్చని తెలిపారు. పచ్చదనంతో పర్యావరణ సమతుల్యత లభిస్తుందని అన్నారు. ఎక్కువ చెట్లు ఉన్న చోట చల్లదనం ఉంటుందని, తద్వారా వాతావరణంలో మార్పులు ఉంటాయన్నారు. అందువలన మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, వేసిన మొక్కలను సంరక్షించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సాధారణ పౌరులతో పాటు ఎన్.జి.ఓలు, పారిశ్రామిక వేత్తలు కూడా భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.

ఈ ఏడాది కోటి మొక్కలు నాటే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా తరపున దాదాపు మూడు లక్షల మొక్కల ను నాటేందుకు అంచనా వేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

ఇందుకు అటవీ, డ్వామా,పంచాయతీ రాజ్, విద్యా శాఖ, పరిశ్రమల శాఖల ద్వారా మొక్కలను వేసి పెంచే బాధ్యతను తీసుకోబోతున్నామని అన్నారు. మొక్కలను సంపదగా భావించాలని, అందుకే దాన్ని కాపాడు కోవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎం.శ్రీభరత్, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, ప్రిన్సిపల్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా.ఎస్.ఎస్.శ్రీధర్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీకాంత నాథ రెడ్డి, జీవిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్, ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్ క్యూరేటర్ డా.నందనీ సలారియా, డిప్యూటీ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ జి.మంగమ్మ, జిల్లా అటవీ శాఖాధికారి సీహెచ్. ధర్మరక్షిత్, అటవీ రేంజ్ అధికారి బి.రామ్ నరేష్, 22వ వార్డు కార్పొరేటర్ పీవిఎల్ ఎన్.మూర్తి యాదవ్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలుపత్ర కషాయంతో వరి పంటకు ఎంతో మేలు

## మాస్టర్ ట్రైనర్ సన్యాసమ్మ



**వేపాడ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**పలుపత్ర కషాయంతో వరి పంటకు ఎంతో మేలు కలుగు తుందని ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ సన్యాసమ్మ అన్నారు. మండలంలోని నీలకంఠరాజుపురం గ్రామంలో పలుపత్ర కషాయం తయారిపై రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంద శుక్రవారం అవగాహన కల్పించారు. అలాగే ఈ కషాయం ఎలా ఉపయోగించాలన్నది,కషాయం వరిపంటకే కాకుండా అనేక పంటలకు, అన్ని రకాల తెగుళ్ళను నివారించుటకు ఉపయోగపడుతుందని మాస్టర్ ట్రైనర్ సన్యాసమ్మ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల యాంకర్ సన్యాసమ్మ,ఐ.సి ఆర్.పిదుంగల దేముడు, డ్వాక్రా మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మత్తు పదార్థాలను అరికట్టేందుకు పోలీస్ జాగిలాల ద్వారా పట్టిష్ట తనిఖీలు





**అనకాపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**గంజాయి ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందు కు జిల్లా ఎస్పీ ఎం.దీపి ఆదేశాల మేరకు పోలీస్ జాగిలాలు ద్వారా అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం మరియు పరవాడ తదితర ప్రదేశాలలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ మరియు ప్రైవేట్ పార్సిల్ సర్వీస్‌లు వద్ద గంజాయి, ఇతర మత్తు పదార్థాలను వాసనను గ్రహించి పసికట్టే పోలీస్ జాగిలాలు ద్వారా పటిష్ట తనిఖీలు నిర్వహించిన జిల్లా పోలీసులు.అంతేకాకుండా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ నందు మరియు చెక్ పోస్ట్‌ల వద్ద ఇతర రవాణా మార్గాల గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు వాహన తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత అక్రమ సంపాదనకు ఆశపడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, గంజాయిని సేవించేవారు మానసికంగా శారీరకంగా దుష్పరిణామాలకు గురవుతున్నారని, దాని కారణంగా సమాజంలో వారికి, వారి కుటుంబ సభ్యులకు తలవంపులు తెస్తుందని, మత్తులో నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందని అన్నారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే వారికి 10 నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని మరియు వారి కుటుంబాలు విచ్ఛిన్న మవుతాయిన్నారు. యువత ముఖ్యంగా విద్యార్థు లు ఇటువంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుం డా కష్టపడి చదువుకోవడం మరియు క్రీడలలో కెరీర్ నిర్మించుకుని ఉద్యోగం సంపాదించి కుటుంబానికి ఆసరా కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ ఎస్సై అలీ షరీఫ్, చోడవరం ఎస్సై శేఖరం, నర్సీపట్నం టౌన్ ఎస్సై సుధాకర్, పరవాడ పోలీసులు పోలీస్ జాగిలాలు టీం లతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

# మొగల్తూరులో మొక్కలు నాటిన పంచాయతీ పాలకవర్గ సభ్యులు



**మొగల్తూరు, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**మొగల్తూరు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు శుక్రవారం "హరితాంధ్ర కోసం అడుగు వేద్దాం" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ చెరువు చుట్టూ 70 కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మొక్కలు పెంపకంపై వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు గ్రామ సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, ఉప సర్పంచ్ బోనం నరసింహారావు, వైస్. ఎంపీపీ కైలా సుబ్బారావు, పంచాయతీ వార్డు సభ్యులు మెట్ల రాంబాబు, ముక్కు గోపాలకృష్ణ, ఎల్లమెల్లి గణేష్,మద్దూరి మాణిక్యం పెద్దిరాజు, కొండ ఆదాం, పంచాయతీ కార్యదర్శి జి గంగన్న, మొగల్తూరు మండల బిజెపి నాయకులు దొంగ రామారావు, కాసాని చిన్నబాబు, సానా నరసింహారావు, జనసేన పార్టీ నాయకులు లక్కు బాబి, వాటాల కృష్ణమూర్తి, వాటాల ధర్మరాజు, దేశంశెట్టి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ గుడాల వెంకటేశ్వరరావు వర్ధనపు ఆనంద్, పంచాయతీ సిబ్బంది పేరుపాలెం శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

# ముత్యాలపల్లిలో మొక్కలు నాటిన ట్రస్ట్ బోర్డ్ పాలకవర్గ సభ్యులు

**మొగల్తూరు, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో శ్రీశ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మామిడి మొక్కలను ఆలయ కార్య నిర్వహణ అధికారి రామకృష్ణంరాజు ఆధ్వర్యంలో నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కడలి మాణిక్యాలరావు, మరియు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సిబ్బంది విగ్నేశ్వర రావు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజుకు, కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు వినతి



**విశాఖపట్నం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డులో నెలకొన్న పలు సమస్యలపై, ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే పెన్మత్స విష్ణు కుమార్ రాజును జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు శుక్రవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసారు. అవార్డులో నెలకొన్నపలు దీర్ఘ కాళిక సమస్యలు పరిష్కారం చూపాలని కోరారు.వార్డు ప్రజల మౌళిక సదుపాయాలలో భాగంగా 48వ వార్డులో నివాసం ఉంటున్న సుమారు 40వేల మంది ప్రజలకు మౌళిక వసతుల కల్పన ఏర్పాటు కొరకు,వారి అవసరార్థం ఉన్నటువంటి కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. 48వ వార్డు కొండవాలు ప్రాంతంలో సీజనల్ వ్యాధు లు ప్రబలకుండా సంబంధిత అధికారులతో సమీక్షా జరపాలని, పరిసరాల అపరిశుభ్రంతో దోమలు వృద్ధి చెంది మలేరియా, డయేరియా, పైలేరియా, డెంగీ వ్యాధులు, విష జ్వరాలు అధికంగా వస్తున్నాయని ఈ విషయమై శానిటేషన్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోనేలా ఆదేశాలు జారీ చేయాల నీ, గ్రామాల్లో ప్రజలకు అధికారులతో పరిశుభ్రత,సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని,వార్డులో ఇంటింటికి జ్వరాలపై సర్వే నిర్వహించి సర్వేలో లార్వా,జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలను సేకరించి వారికి వైద్యం అందించాలని,వార్డు పరిధిలో గల ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు,వైద్యులు ఉండేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలనీ, సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ విషయమై విష్ణు కుమార్ రాజు సానుకూలంగా స్పందించారని గంకల కవిత అప్పారావు తెలిపారు.

# గ్రామభివృద్ధికి నా సహకారం ఎప్పుడూ ఉంటుంది

## - డా.పెతకంశెట్టి సతీష్ కుమార్



**మునగపాక, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**పెతకంశెట్టి జోగినాయుడు మాస్టారు గ్రంధాలయంలో 13వ వార్షికోత్సవ వేడుకలు మరియు పెతకంశెట్టి బాబు రావు 85వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకమంలో ముఖ్య అతిథులు డా.పెతకంశెట్టి సతీష్ కుమార్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కన్నతల్లి లాంటి ఊరిమీద అభిమానంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నానని, గ్రామభివృద్ధికి నా సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన ఆటల పోటిల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు.

10వతరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ విద్యార్థులు సిద్ధినాది చాందిని, పిల్లా సరయు లకు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పెతకంశెట్టి రామజోగినాయుడు మాట్లాడుతు సతీష్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల నూకరాజు, గౌరవ అధ్యక్షులు బొడ్డేడ సత్యనారాయణ, కోయిలడ దశావతారం, మల్ల వరహా నరసింగరావు, మల్ల రాజేష్, మొల్లేటి కోటేశ్వరరావు దంపతులు, సిటీ మెడికల్స్ రామారావు, కాండ్రేగుల నూకప్పారావు, పెతకంశెట్టి లీలభాస్కర్, మల్ల శేషు, మల్ల కన్నమనాయుడు, కొయిలాడ రాంబాబు, విల్లూరి ఆదిబాబు, కొణతాల రాము, కమిటీ అధ్యక్షులు మల్ల జోగినాయుడు, కమిటీ సభ్యులు మొల్లేటి రవి, మల్ల జోగినాయుడు, యల్లపు గణేష్, బత్తిన నాయుడు, కాండ్రేగుల హేమేష్, భీశెట్టి సతీష్, గుబ్బల సత్యనారా యణ, యువకులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగ బాలునికి "జూరెడ్డి"చే వీల్ చైర్ పంపిణీ



**కె.కోటపాడు, ఆగస్ట్ 30 (ఆంధ్రపత్రిక):** భగవాన్ శ్రీసత్యసాయి సేవాసంస్థలు, భక్తులు అందిస్తున్న నిస్వార్ధసేవలు అమోఘం,ఆదర్శనీయమని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షులు, ఇక్కడి జె.ఎస్.ఎం.ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్)యజమాని జూరెడ్డి రాము అన్నారు. మండలంలో కింతాడ పంచాయతీ శివారు కూండ్రపువాని పాలెం శ్రీ సత్య సాయి భజన మండలి కన్వీనరు కన్నూరు చెల్లిబాబు సమకూర్చిన వీల్ చైర్ ను దివ్యాంగ బాలుడు గొర్లి నరేష్ కి రాము చేతుల మీదుగా శ్రీ రామసత్య సాయి మందిరంలో అందచేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ భజన లు, సత్సంగాలతోపాటు నారాయణసేవ పేరిట నిరుపేదలకు ఆహారం, నిత్యావసర సరకులు పంపిణీ, ఉచిత వైద్య సేవలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ తదితర సేవా కార్యక్రమాలు చేపడుతున్న సాయి సంస్థలు, భక్తులు స్ఫూర్తిదాతలన్నారు. వైకల్యంతో తమంతట తాముగా జీవించలేక ఇతరులపై ఆధారపడే దివ్యాంగులకు ప్రభుత్వం రూ.15,000లు పెన్షన్ ఇస్తుందన్నారు.వీల్ చైర్ దానం చేసిన చెల్లిబాబుకు దివ్యాంగుడు నరేష్ తల్లిదండ్రులు గొర్లి సింహాచలంనాయుడు-రేవతి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు కశిరెడ్డి అప్పలనాయుడు, జిల్లా సేవా సహసమన్వయకర్త కన్నూరు అప్పలనాయుడు, సమితి కన్వీనరు బండారు నారాయణ పాత్రుడు, శ్రీ రావాలమ్మ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ యజమాని కన్నూరు సూర్యనారాయణ, సాయి భక్తులు జె.భీమేశ్వరరావు, సేవాదళ్ సభ్యులు నక్కెళ్ళ మల్లేశ్వరరావు, బండారు కన్నబాబు, కూండ్రపు సూరిబాబు పాల్గొన్నారు.

# హెచ్.ఐ.వి గురించి అవగాహన కార్యక్రమం




**అచ్యుతాపురం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలు మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం అచ్యుతాపురం మండలంలో "మీకు తెలుసా" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ స్కీమ్ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ ఎస్.గోవిందరావు మాట్లాడుతూ హెచ్.ఐ.వి .మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు, ప్రజల్లో అవగాహన పెంపొందించెందుకు 2 నెలల పాటు నాకో నేత్రత్వంలో "మీకు తెలుసా" జిల్లా స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐ ఇ సి క్యాంపెయిన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోంది. జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా జనాభాలో హెచ్ఐవి మరియు సుఖవ్యాధులు ఎస్టీ.ఐ.ల గురించి పరిజ్ఞానం, అవగాహన మరియు హెచ్.ఐ.వి. ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించేందుకు, ప్రజల్లో అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్.ఐ.వి.పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నేకో ఆదేశాలకనుగుణంగా, హెచ్ఐవి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం మండలంలో మల్లవరం మరియు యం.జగన్నాధపురం గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రిన్సిపాల్, హైస్కూల్ సిబ్బంది, హెల్త్ స్టాఫ్, సి.హెచ్.ఒ. బి వెంకటలక్ష్మి, ఏ.ఎన్.ఎం యర్రియ్యమ్మ, ఆశ వర్కర్స్, సచివాలయం స్టాఫ్, మహిళా పోలీస్ గీతాంజలి, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, యూత్, లింక్ వర్కర్స్ ఎమ్.సరస్వతి, మెదలగువారు పాల్గొనడం జరిగింది.

# ఫ్రైడే డ్రైడే అవగాహన కార్యక్రమం



**మునగపాక, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ వారి ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో, శుక్రవారం మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.ఎన్.విమలగిరి,మండలంలో మునగపాక మరియు పాటిపల్లి గ్రామములలో గల చెరువులు, నీటి కుంటలలో, దోమల లార్వాని తినే గంబూసియా చేపలుని విడుదల చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ గంబూసియా చేపలు దోమల లార్వాని తింటాయని, తద్వారా దోమల పెరుగుదలను నిరోధించి, దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, చికున్ గునియా వంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చని తెలియజేశారు. ఫ్రైడే డ్రైడే లో భాగంగా దోమలు పెరగకుండా ఇంటిలోనూ, చుట్టుపక్కల గల నీటి తొట్టెలు ఎప్పటికప్పుడు, మూడు రోజులకొకసారి ఖాళీ చేసుకొని మళ్ళీ నీరు పట్టుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాటిపల్లి గ్రామ సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు, ఆర్.దేవకాంత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.నాగేశ్వరరావు, హెల్త్ సూపర్వైజర్, ఎం.ఎల్.హెచ్.పి లు సంతోషి, దుర్గ, ఏ.ఎన్.ఏం లు దేవకీ, రేవతి, సుజాత, హెల్త్ అసిస్టెంట్స్ జగన్నాథరావు, జ్యోతిలాల్ మరియు ఆశా కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# ఫార్మా సంస్థల దగ్గర్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

## పరిశ్రమల్లో తక్షణమే సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలి.. కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి.. సిఐటియు డిమాండ్




**విశాఖపట్నం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** ఎసెన్షియా, సెనర్జిన్ ఫార్మా కంపెనీలలో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్మికుల ప్రాణాలు రక్షణ, భద్రత కల్పించాలని పరవాడ ఫార్మసిటీ లో శుక్రవారం గోడపత్రిక ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ, 17 మంది ప్రాణాలను బలిగొన్న ఎస్సెన్సియ యాజమాన్యాన్ని అరెస్టు చేయకపోవడం అన్యాయమని, ముగ్గురు కార్మికులు మృతికి కారణమైన సెనర్జిన్ యాజమాన్యాలకు రాయితీ ఇస్తూ కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం వల్లే తరుచు ప్రమాదాలు జరుగుతు న్నాయని విమర్శించారు. వరుస ప్రమాదాలపై తనిఖీలు లేకపోవడం వల్ల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కార్మికుల విధులకు రావాలంటే క్షణక్షణం భయాందోళన చెందుతూ, విధులు నిర్వహించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎస్ఈజెడ్, ఫార్మాసిటీ ప్రాంతంలో వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లేకపోవడం కార్మికుల ప్రాణాలు పోవడానికి కారణం అవుతుందన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత ప్రాథమిక చికిత్స అయిన చేయకపోవడం వల్ల విశాఖపట్నం వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ లోగానే కార్మికులు ప్రాణాలు గాలీలో కలిసిపోతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అన్ని పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించి ఈ ప్రాంతంలో బర్నర్ వార్డుతో కూడిన 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిగిలిన వారికి మెరుగైన వైద్య సదుపాయం ప్రభుత్వ బాధ్యత తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు పరిశ్రమలు తనిఖీ అధికారులు భద్రత ప్రమాణాలు మెరుగుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని గని శెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే అప్పలరాజు, జి చిట్టిబాబు, జి ముసలి నాయుడు, రమణ, సత్తిబాబు, చిలుకు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతిమొక్కనూ కంటికిరెప్పలా కాపాడుతూ పెంచాలి

## -మాజీ సర్పంచ్ యాళ్ల సింహాచలంనాయుడు





**కె.కోటపాడు, ఆగస్ట్ 30 (ఆంధ్రపత్రిక):** నాటిన ప్రతిమొక్కను కంటికిరెప్పలా కాపాడుకుని పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మండలంలోని సూదివలస గ్రామ మాజీ సర్పంచ్ యాళ్ళ సింహాచలంనాయుడు అన్నారు. జిల్లా జల యాజమాన్య సంస్థ(డ్వామా) ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్. ఇ.ఎస్.)వన మహోత్సవం-2024 కార్యక్రమంలో భాగంగా వనం-మనం నినాదంతో సూదివలస గ్రామంలో యాళ్లవానిచెరువు గట్టుమీద శుక్రవారం సుమారు 140కొబ్బరి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ సింహాచలంనాయుడు మాట్లాడుతూ పర్యావ రణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. పండ్ల మొక్కలను నాటి, పెంచడం వలన ఆరోగ్యకర, ఆర్ధికపరమైన ప్రయోజనాలు పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జి యాళ్లనాయుడు (జె.సి.బి.నాయుడు), మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇంజనీ రింగ్ కన్సల్టెంట్ (ఇ.సి.)రామునాయుడు, టెక్నికల్ అస్సిస్టెంట్ (టి.ఎ.)లు సత్యం, గోపాల్, వి.ఆర్.పి.యాళ్ల సాయి, మేట్స్, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మొల్లి గంగునాయుడు, మాజీ ఉప సర్పంచ్ డొక్కరి అప్పలనాయుడు, డొక్కరి చినఅప్పలనాయుడు, వర్రి వెంకట రావు, డి.సన్నిబాబు, వేతనదారులు తదితర్లు పాల్గొన్నారు.

# 'వృక్షో రక్షిత రక్షితః"

పర్యావరణ పరిరక్షణకు ప్రాణవాయువునందించే చెట్లను సంరక్షించుకుందాం

రాష్ట్రంలో వనమహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం

సెప్టెంబరు 2న నదుల పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి

మంత్రి కందుల దుర్గేష్... కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం ఆగస్టు 30(ఆంధ్రపత్రిక):**పర్యావరణ పరిరక్షణకు, మానవుని మనుగడకు ప్రాణవాయువునందించే చెట్లను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆ దిశగా ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి సంరక్షించాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. తొలుత వనమహోత్సవ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంత్రి, కలెక్టరు, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 'వృక్షో రక్షిత రక్షితః" అనే సంకల్ప దీక్షతో చెట్లను సంరక్షించడం వలన అవి మానవ మనుగడకు ప్రధానమైన ఆక్సిజన్ అందిస్తాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వన మహోత్సవం కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాన్ని 60 రోజులు పాటు నిర్వహించుకునే విధంగా కార్యాచరణను సిద్ధం చేశామన్నారు. ఈ రోజుల్లో వీలున్న అన్ని ప్రదేశాలు మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామన్నారు. నాటిన ప్రతీ మొక్కల్ని బ్రతికించడానికి అవసరమైన ట్రీ గార్డ్, నీటి సౌకర్యం వంటి జాగ్రత్తలను తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో ఒక్క కొత్తగూడెంలో మాత్రమే 45 డిగ్రీల టెంపరేచర్ నమోదు చూసేవారమని, నేడు ఆ టెంపరేచర్ రాజమండ్రి వంటి ప్రాంతాల్లో కూడా మనం చూస్తున్నామన్నారు. దీనికి కారణం చెట్లు లేకపోవడమే అని మనం గుర్తించాలన్నారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, వనం మనంను మాటలు కాదు చేతల్లో చూపించాల్సి అవసరం ఉందన్నారు. ప్రభుత్వ విధానాలకు ప్రజల భాగస్వామ్యంతో ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. నేడు మొక్కలు నరికివెయ్యడం పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంకు ప్రధాన కారణం అన్నారు. మన బాధ్యతగా ఇంటికో మొక్క నాటడంలో అందరం సమిష్టిగా అడుగులు వేయడం ముఖ్యం అన్నారు. రాజమండ్రి సీటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. మొక్కలు నాటడం కాదు వాటిని పరిరక్షించడం ముఖ్యం అన్నారు. పవన్ కళ్యాణ్ పిలుపుతో ప్రతీ ఒక్కరూ మొక్కని నాటి అభిమానాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అటవీ అధికారి బి. నాగరాజు, ఊరంతా వనం ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటాం అనే ముఖ్యమంత్రి పిలుపు మేరకు నేడూ వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది 15 లక్షలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. 230 ఎకరాల్లో నగర వనం ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరూ తప్పకుండా సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అటవీ శాఖ జిల్లా అధికారి బి నాగరాజు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ దాస్. కె.రామచంద్రరావు, ప్రజా ప్రతినిధులు బత్తుల వెంకట లక్ష్మీ, ఆర్డీఓ కే ఎల్ శివ జ్యోతి, ఐకాన్ రోటరీ క్లబ్ ప్రతినిధి తీగల రాజా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికి రెండేసి మొక్కల ను అందచేసి వాటి పరిరక్షణ కోసం పిలుపునిచ్చారు.

## మానవాళికి ఉపయోగపడే మహాశక్తి మొక్క

నాటడమే కాదు.. అందరిపైనా సంరక్షించే బాధ్యత

భూపతిపాలెంలో ఘనంగా వనమహోత్సవం

మొక్కలు నాటిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గోకవరం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**మానవాళికి ఎంతో ఉపయోగపడే మహాశక్తి మొక్క అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటటమే కాకుండా వాటిని సంరక్షించుకోవలసిన బాధ్యత తీసుకోవాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. గోకవరం మండలం భూపతిపాలెం గురుకుల పాఠశాల ఆవరణలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ గళ్ళా రామచంద్రరావు (రాము) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి హాజరై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మొక్కలు నాటారు. ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని గోకవరం మండలంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిర్వహించారు. ముందుగా విద్యార్థులతో, నాయకులతో వనమహోత్సవం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గురుకుల పాఠశాలలోని తరగతి గదులు, హాస్టల్, వంటశాలలు ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మంగా తీసుకుని హరితాంధ్రప్రదేశ్ స్థాపనే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. భూపతిపాలెం గురుకుల పాఠశాలలో 150 కొబ్బరి మొక్కలు, 50 రకాల వివిధ రకాల పండ్ల మొక్కలు నాటడం జరుగుతుందని దీనిపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకొని, బాధ్యత వహించి సంరక్షణకు కృషి చేయాలన్నారు. భూపతిపాలెం గురుకుల పాఠశాల రామరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నందున అక్కడినుండి ఉపాధి హామీ కూలీలను కనీసం ఐదు నెలలపాటు మొక్కలు సంరక్షించేందుకు ఏపీవో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వం ప్రతి ఏటా మొక్కలు నాటుతోందని, కేవలం ప్రచార ఆర్భాటం కోసం కాకుండా నాటిన ప్రతి మొక్క వచ్చే ఏడాది ఇదే సమయానికి ఈమొక్కలు ఎదిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి నాయకుడు, తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటి ఆ మొక్క సెల్ఫీ తీసి తనకు పంపించాలని సూచించారు. అంతే కాకుండా ఆ మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఏఒక్కరూ ప్రకృతి సంపదను నాశనం చేయొద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ గళ్ళా రామచంద్రరావు (రాము), తహసిల్దార్ వై సరస్వతి, ఎంపీడీవో పద్మజ్యోతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎస్ వి ఎస్ అప్పలరాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ (రాము), సీనియర్ నాయకులు అడపా భరత్ బాబు, గాజింగం సత్తిబాబు, దాసరి రమేష్, దాసరి తమ్మన్న దొర, స్కూల్ పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ రాజీవ్, రామరాజుపేట సర్పంచ్ అడపా వెంకట్రావు, ఇడుదల అర్జునరావు, సత్యం రాజా, పిల్లా చంటిబాబు, మండిగ గంగాధర్, మండల విద్యాశాఖ అధికారి బి.గౌరమ్మ, ఏపీవో అప్పలరాజు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవి, గురుకుల పాఠశాల విద్యా కమిటీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

రహస్య కెమెరాలతో విద్యార్థినుల జీవితాలతో ఆటలా?

బాధ్యులపై చర్యలకు జక్కంపూడి రాజా డిమాండ్



**కోరుకొండ/రాజానగరం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ వాష్ రూమ్‌లో రహస్య కెమెరా ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి విచారణ జరపాలని వైస్సార్ సిపి రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొన్ని రోజుల క్రితమే గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ వాష్ రూముల్లో కెమెరాలు పెట్టినట్టు విద్యార్థినులు గుర్తించి ఫిర్యాదు చేసినా కాలేజీ యాజమాన్యం సకాలంలో స్పందించ కపోవడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈఘటనపై పోలీసులు వెంటనే స్పందించకపోవడాన్ని ప్రభుత్వ ఘోర వైఫల్యంగా ఆయన ఆరోపించారు. ఈసంఘటన విషయంలో మా మీద రివర్స్ కేసులు ఎందుకు పెడతారు? మేమేం చేశాం, న్యాయం కోరడమే నేరమా?' అని విద్యార్థి సంఘాల నేతలు ఆవేదన చెందడం చూస్తుంటే అసలు ఈప్రభుత్వ ధోరణి ఏమిటో అర్థం కావడం లేదని ఆయన వాపోయారు. తక్షణమే ఈ ఘటనపై విచారణ జరిపించి, విద్యార్థుల మాన, ప్రాణాలను కాపాడాలని, ఈఘటనకి బాధ్యులు అయిన వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటివి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని జక్కంపూడి రాజా డిమాండ్ చేసారు.

## వాతావరణ కాలుష్య ముప్పునకు వృక్షాలే విరుగుడు



**కె.కోటపాడు, ఆగస్ట్ 30 (ఆంధ్రపత్రిక):**పెరుగుతున్న వాతావరణ కాలుష్యం ముప్పునకు విరుగుడు వృక్షాలేనని అలాంటి వృక్షాల కోసం మనం మొక్కలను విరివిగా నాటి పెంచాలని మండల విద్యా శాఖ అధికారి-1 కూనిరెడ్డి సత్యనారాయణ అన్నారు. వనమహోత్సవం,వనం మనం కార్యక్రమంలో ఇక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ నాటిన మొక్కలు పెరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ నాయకులు డోకల లక్ష్మీ నరసింహమూర్తి మాట్లాడుతూ కాలుష్య కారక వస్తువుల వినియోగాన్ని మనం తగ్గించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎస్.వి.పద్మావతి, ఉపాధ్యాయులు బోకం ఎర్రునాయుడు, స్థానికులు రాజు, సంతోష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ షాన్ మోహన్



**కాకినాడ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సంధర్భంగా జిల్లా అంధత్వ నివారణా సంస్థ, బాదం బాలకృష్ణ 'ఐ' బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రచురించిన నేత్రదాన అవగాహనా బోర్డులు, పోస్టర్లు, ప్రతిజ్ఞా పత్రాలను కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని వేల మంది కార్నియల్ అంధులు కంటిచూపు లేక చీకటిలోనే ఉండిపోతున్నారని వారందరికీ వెలుగులు ప్రసాదించాలంటే మరణానంతరం ప్రతి ఒక్కరూ నేత్రదానం చేసి, తద్వారా మన జిల్లాను అంధత్వ రహిత జిల్లాగా మార్పు చేసేందుకు ఈ విషయంపై అవగాహన కలిగించుకొనేందుకు అవగాహన బోర్డులు పత్రాలు ఎంతగానో ఉపకరిస్తున్నాయని అన్నారు. 'ఐ' బ్యాంక్ చైర్మన్ డాక్టర్ దామెర విజయలక్ష్మి మాట్లాడుతూ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ఆగష్టు 25 నుండి సెప్టెంబరు 8 వరకు విద్యాలయాలను, పలు ముఖ్య ప్రదేశాలలో నేత్రదాన అవగాహన శిబిరాలు ద్వారా లఘు చిత్రాలు ప్రదర్శించి నేత్రదాన అవగాహన పత్రాలు అందజేస్తామని, తద్వారా ప్రజలంతా అపోహలు వీడి నేత్రదానానికి ముందుకు రావాలనన్నారు. ఇప్పటి వరకు ఈ 'ఐ' బ్యాంక్ ద్వారా 7076 కార్నియాలు సేకరించి ఉపయోగించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పివి ప్రసాద్, 'ఐ' బ్యాంక్ సెక్రటరీ డాక్టర్ బాదం బాలకృష్ణ, కోశాధికారి దాసరి సాయికృష్ణ, ట్రస్టీ పైడా సోమేశ్వరరావు, 'ఐ' బ్యాంక్ సిబ్బంది నానాజీ,రవి,నాని,రామ్ కుమార్, వీరేంద్ర, జిల్లా అంధత్వ నివారణా సంస్థ సిబ్బంది చంద్రశేఖర్, యోగేశ్వరి, వనజ తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగరంలో నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలి



**దుంబ్రిగుడ,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**కోర్రాయి పంచాయితీ పరిధి గల శాంతి నగరం గ్రామంలో ప్రభుత్వం తక్షణమే నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.సూర్యనారాయణ విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో ఒకటవ తరగతి రెండవ తరగతి విద్య అభ్యసించే విద్యార్థిని విద్యార్థులు ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న కిలోగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నడుచుకుంటూ వెళ్లి విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఒరిస్సా అంతరాష్ట్ర రోడ్డు రహదారి వెంబడి విద్యార్థిని విద్యార్థులు నిత్యం బుడిబుడి నడకలతో రాకపోకలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. వాహనాలు రద్దీగా తిరిగే ఈ రోడ్డులో ఏ క్షణం ఏం జరుగుతుందోనని పిల్లల తల్లితండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వాపోయారు. తక్షణమే కూటమి ప్రభుత్వం స్పందించి గ్రామంలో పాఠశాల భవనంతో పాటు ఉపాధ్యాయుని కూడా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. సదానందం, కే. రాము, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముత్యాలపల్లిలో ఘనంగా చండీ హోమం



**మొగల్తూరు, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో చండీ హెూమం నిర్వాహకులు బ్రహ్మశ్రీ కాళ్ళకూరి అచ్యుత రామారావు శర్మ శ్రావణ మాసం శుక్రవారం చండీ హెూమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి దెందుకూరి రామకృష్ణంరాజు-నాగలక్ష్మి, మరియు పెదసింగు దుర్గారావు-దుర్గా దంపతులు చండీ హెూమం లో కూర్చుని ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత:ఎంపీడీఓ



**కె.కోటపాడు, ఆగస్ట్ 30 (ఆంధ్రపత్రిక):**మనవాళికి మేలుచేసే పర్యావరణం పరిరక్షణ మనందరి బాధ్యత అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. అప్పలరాజు అన్నారు. మిషన్ హరిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా వనం మనం నినాదంతో శుక్రవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం, సచివాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాల వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ ప్రకృతి విపత్తులనుంచి గుణపాఠాలను స్వచ్ఛమైన వాతావరణం కోసం పచ్చనైన మొక్కలను నాటి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## బండి ముత్యాలమ్మ ఆలయంలో ఘనంగా సామూహిక వ్రత కుంకుమ పూజలు



**మొగల్తూరు, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో శ్రావణ శుక్రవారం సామూహిక వ్రత పూజలు కుంకుమ పూజలు 207 మంది మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వరలక్ష్మి దేవి చిత్రపటం ఏర్పరిచి మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమం జరిపారు. దేవదయ ధర్మదాయ శాఖ ఈవో రామకృష్ణంరాజు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యాలపల్లి మోడీ గ్రామానికి చెందిన అమ్మవారి భక్తులు తోట మణిబాబు, సాధనాల రామకృష్ణ (రాము), సాధనాల రాధాకృష్ణ,వెంప సురేష్ రాజుల ఆర్థిక సహకారంతో భక్తులకు భోజన సౌకర్యం ఏర్పరిచారు. కృష్ణాజిల్లా కోరుకల్లు గ్రామానికి చెందిన కోరుకల్లు శ్రీను-అరుణ కుమారి వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి 80 కేజీలు కుంకుమ 75 కేజీలు పసుపు రెండు ఎడ్ల బండిపై డబ్బులు వాయిద్యంతో కాలినడకతో ఊరేగిస్తూ అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు రాధాకృష్ణతో ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం శుక్రవారం కావడంతో అమ్మవారి ఆలయ ప్రాంగణమంతా వేలాదిమంది భక్తులతో కిటికీటలాడుతూ కనిపించింది.

## అన్న సమారాధనతో ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



**మొగల్తూరు ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామం పెద్ద పల్లవ పాలెంలో శ్రీ కృష్ణాష్టమి మహెూత్సవములు (17వ వార్షికోత్సవం) ఘనంగా శుక్రవారంతో ముగిసాయి. శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో శ్రీకృష్ణ యువజన సంఘం మరియు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉట్టి కొట్టు కార్యక్రమంలో మొదటి బహుమతి గెలిచిన మోకా గౌతం మనోబి రామ్‌కు ఆరు 6 తులాల వెండి బహుమతిగా కమిటీ సభ్యులు అందజేసి అభినందించారు. శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ముగింపు సందర్భముగా భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. సుమారుగా 2 వేల మంది భక్తులు పాల్గొని ప్రసాదమును స్వీకరించారు. శ్రీకృష్ణ యువజన సంఘం కమిటీ సభ్యులు పట్టా దొరబాబు, తిరుమనీ వెంకటేశ్వర్లు, మోకా పవన్ కుమార్, వాటాల కనకరాజు, వాటాల పెద్ద చిట్టిబాబు, తిరుమనీ ఏసుబాబులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలి



**కె.కోటపాడు,ఆగస్ట్ 30 (ఆంధ్రపత్రిక):** క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ముత్తూట్ మినీ ఫైనాన్సియర్స్ ఏపీ స్టేట్ హెడ్ కె.కన్నబాబు అన్నారు. ఇక్కడి జిల్లా పరిషత్ పాఠశాలలోప్రధాన ఉపాధ్యాయురాలు ఎస్.వి.పద్మావతి ఆధ్వర్యంలో ఇక్కడి ముత్తూట్ మిని బ్రాంచ్ వారు 3 నుండి 5 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బ్యాగులు, గొడుగులు మండల విద్యాశాఖ అధికారి-1 కూనిరెడ్డి సత్యనారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ డోకల లక్ష్మీనరసింహమూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ప్రతిభ కనబర్చాలన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి పాఠశాలలో మరిన్ని సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని కోరారు. అలాగే ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థిని ఎస్.కె. ఫాతిమాను ముత్తూట్ మినీ ఫైనాన్షియర్ సంస్థ వారి ఆర్థిక సహాయంతో ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించాలని ఉపాధ్యాయులు కోరారు. స్పందించిన ముత్తూట్ బ్రాంచ్ స్టేట్ హెడ్ కన్నబాబు మా బ్రాంచ్ ప్రధాన కార్యాలయం అధికారులతో మాట్లాడి తప్ప కుండా సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్తూట్ మినీ ఫైనాన్సియర్స్ ఏరియా మేనేజర్ వి.కృష్ణారావు, రీజనల్ మేనేజర్ పి.సత్యం, మార్కెటింగ్ మేనేజర్ సిహెచ్. లోకవంశీ, బ్రాంచి మేనేజర్ బి.మంగపతి, ఉపాధ్యా యులు మండల మురళీ కృష్ణ, బోకం ఎర్రునాయుడు, మల్లాది కామేశ్వరరావు, సుజాత, స్థానికులు సంతోష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురంలో ఘనంగా సుబ్బారాయుడు తనయుడు పుట్టినరోజు వేడుకలు



**మొగల్తూరు, ఆగస్టు 30(ఆంధ్రపత్రిక):**పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు తనయుడు నరసాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి భుజంగ రాయుడు (నాని) పుట్టినరోజు వేడుకలు సందర్భంగా శుక్రవారం నరసాపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును నాని కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. కొత్తపల్లి నానికి మొగల్తూరు గ్రామానికి చెందిన అభిమానులు డాక్టర్ మెండే రాజేష్ కుమార్, లక్కు బాలాజీ, దేశంశెట్టి శ్రీనివాస్, కొత్తపల్లి బాబి, మైల బత్తుల రాంబాబు, పులపర్తి నాయుడు, కడలి జగన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.




## విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ నుంచివరద నీటిని విడుదల చేసిన ఇరిగేషన్ అధికారులు..

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్

# హిడెన్ కెమెరా..



- హిడెన్ కెమెరాలు ఉన్నాయనే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ ఎస్పీ హుటాహుటిన ఇంజనీరింగ్ కళాశాల సందర్శన.
- విద్యార్థినుల ఆందోళనపై వాస్తవ పరిస్థితులు క్షుణ్ణంగా విచారణ.
- కొల్లు రవీంద్ర హామీ మేరకు ఎట్టకేలకు ఆందోళన విరమణ.



**గుడ్లవల్లేరు, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**శుక్రవారం కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థినుల హాస్టల్‌లో రహస్య కెమెరాలు దాగి ఉన్నాయని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు ఆందోళన చేపట్టారు. దోషుల్ని వెంటనే కఠినంగా శిక్షించాలని హిడెన్ కెమెరాలు కనిపెట్టాలని విద్యార్థినులు ఆందోళన బాటపట్టారు. పరిస్థితి తీవ్ర ఉద్రిక్తక రంగా మారిన నేపథ్యంలో రాష్ట్ర గనులు భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావులు ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లి వెంటనే విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రి రవీంద్ర, జిల్లా కలెక్టర్, ఎస్పీలు కళాశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ గుడ్లవల్లేరు శేషాద్రి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీలు ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇందులో అందరూ మహిళా పోలీస్ అధికారులు మాత్రమే ఉన్నారన్నారు. గుడివాడ క్రైమ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈ.రమణమ్మను ప్రత్యేక అధికారినిగా నియమించడం జరిగిందన్నారు. ఆమెతోపాటు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఐటీ కోర్ ఎస్ఐ మాధురి, నలుగురు కమ్యూనికేషన్ పోలీస్ సిబ్బందిని, ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ విచారణ శాస్త్రీయ బద్దంగా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తు న్నారని బాధ్యులైన వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టేది లేదని రవీంద్ర స్పష్టం చేశారు.కళాశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి సంరక్షణ కల్పిస్తామని దానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని అన్నారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసతి గృహం వార్డెన్ పై,కళాశాల యాజమాన్యంపై, తప్పని సరిగా లోతుగా అధ్యయనం చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి రవీంద్ర స్పష్టం చేశారు.

ఆడబిడ్డలపై అకృత్యాలకు పాల్పడే ఎవరినైనా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని మరల ఇటు వంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా, దోషులు భయపడే విధంగా చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి రవీంద్ర ఈ సందర్భంగా విద్యార్థులకు హామీ ఇచ్చారు. మంత్రి రవీంద్ర, కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధర్ రావుల హామీ మేరకు, విద్యార్థులు చేపట్టిన ఆందోళనను విరమించడం జరిగింది. విచారణ పూర్తి అయ్యేవరకు హాస్టల్లో విద్యార్థినులకు రక్షణగా మహిళా పోలీస్ టీమ్ ను నియమించడం జరిగిందన్నారు. మంత్రి రవీంద్రతో బాటు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావులు, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలోని బాలికల వసతి గృహాల వద్ద జరుగుతున్న వాస్తవ పరిస్థితులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.



డా:పొంగూరు నారాయణ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా పదవీ భాద్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను కలిసి అభినందలు తెలియచేసిన డా: జి.విశ్వనాథన్ (ఫౌండర్ ఛాన్సలర్-విఐటి), శంకర్ విశ్వనాథన్ (వైస్ ప్రెసిడెంట్-విఐటి). ఈ సందర్భంగా రాష్ట్రంలో నాణ్యమైన ఉన్నత విద్యను అందించేందుకు విఐటి తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డా:ఎస్.వి.కోటా రెడ్డి (వైస్ ఛాన్సలర్), డా:జగదీష్ చంద్ర ముదిగంటి (రిజిస్ట్రార్) కూడా పాల్గొన్నారు.

# లక్ష కుంకుమార్చన



**తిరుమల,ఆగస్టు 31 (ఆంధ్రపత్రిక):**తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శ్రావణమాసంలో చివరి శుక్రవారం శ్రీ కామాక్షి అమ్మవారికి శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలోని మండపంలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు, శ్రీ సరస్వతి అమ్మవారు, శ్రీ కామాక్షి అమ్మవార్లను కొలువుదీర్చి కుంకుమార్చన నిర్వహించారు. ముందుగా కలశస్థాపన, గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశారాధన చేశారు. ఈ సందర్భంగా కుంకుమతో అమ్మవారికి అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో విలువలు ముఖ్యం

### వైసీపీ ఎంపి అయోధ్య



**అమరావతి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**పదిమంది రాజ్యసభ సభ్యులు బయటకి వెళ్లిపోతున్నారనే ప్రచారం అవాస్తవమని వైసీపీ ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి తెలిపారు. ఒకరిద్దరు బయటకి వెళ్లినా మాకు నష్టం లేదన్నారు. మిగిలిన వాళ్లం పార్టీ కోసం, ప్రజల కోసం కష్టపడి పని చేస్తామన్నారు. మా గురించి మేము ఇలా చెప్పుకోవాల్సి రావడం దురదృష్టకరమన్నారు. పదవి అంటే బాధ్యత, త్యాగంతో కూడుకున్నదని ఎంపీ తెలిపారు. రాజకీయాన్ని, పదవులను స్వార్థం కోసం వాడుకుంటే నష్టపోతారని వెల్లడించారు.

## ఏడుగురు ఎంఎస్పీలకు నాన్ కేడర్ ఎస్పీలుగా ప్రమోషన్లు

**అమరావతి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**ఏపీలో పలువురికి నాన్ కేడర్ ఎస్పీలుగా పదోన్నతులు రాగా.. వారికి పోస్టింగులు కూడా కేటాయించారు. ఏఎస్పీలుగా ఉన్న ఏడుగురికి నాన్ కేడర్ ఎస్పీలుగా ప్రమోషన్లు లభించాయి. ఎం.కృష్ణమూర్తి నాయుడు, శోభా మంజరి, బి.ప్రసాదరావు, వర్మ, సోమశేఖర్ రావు, కేవీఆర్కే ప్రసాద్, రాజశేఖర్ రావుకు పదోన్నతులు లభించాయి. ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీగా ఎం.కృష్ణమూర్తి నాయుడికి పదోన్నతి లభించింది. ఆర్టీసీ ఎస్పీగా శోభా మంజరి, విజిలెన్స్ ఎస్పీగా ప్రసాద రావు, మెరైన్ ఎస్పీగా వర్మ, కాకినాడ మూడో బెటాలియన్ కమాండెంట్‌గా సోమశేఖర్ రావు, ఏపీ ట్రాన్స్‌కో విశాఖ ఎస్పీగా కేవీఆర్కే ప్రసాద్, ఏసీబీ ఎస్పీగా,రాజశేఖర్‌రావు, సీఐడీ ఎస్పీగా చక్రవర్తి పదోన్నతులు పొందారు.



వనమహోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు..



## గుడ్లవల్లేరు ఘటనపై సిఎం సీరియస్



### తక్షణ విచారణకు అధికారులకు ఆదేశాలు

**అమరావతి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కళాశాలలో సీక్రెట్ కెమెరాలు ఉన్నాయనే ఆరోపణల అంశంపై సీఎం చంద్రబాబు విచారణకు ఆదేశించారు. హాస్టల్‌లో రహస్య కెమెరాలు ఉన్నాయనే విద్యార్థినుల ఆందోళనపై విచారణ జరపాలని ఆదేశించారు. ఈ మేరకు తెదేపా తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేసింది. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కళాశాలలో సీక్రెట్ కెమెరాల కలకలం రేగింది. దీనిపై స్పందిస్తూ ఎప్పటికప్పుడు ప్రతి మూడు గంటలకు రిపోర్ట్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.విద్యార్థులు అధైర్యపడొద్దని అన్నారు. తల్లీదండ్రులు ఎటువంటి కంగారు పడొద్దని అన్నారు. తక్షణమే విచారణ జరిపి నిందుతులపై కఠిన చర్యలు తీసుకుంటామన సీఎం చంద్రబాబు అన్నారు.

## సీఎం చంద్రబాబు నవ్యాంధ్ర నిర్మాత

### మంత్రి టిజి భరత్ ప్రశంసలు



**అమరావతి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**పోరాట యోధుడు, నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు అని మంత్రి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం కోసం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు మొదటిసారి సీఎంగా ప్రమాణం స్వీకారం చేసి 30 ఏళ్లు అవుతోందని తెలిపారు. చంద్రబాబు ఐడియాలజీతో ఆయనను సీఈఓ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పిలిచేవాళ్లన్నారు. చంద్రబాబు విధానాలను అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. కొత్త విధానాలను అమలు కావాలంటే బాబు నిర్ణయంతోనే అవుతుందన్నారు. చంద్రబాబు నేటి తరానికి దార్శనీయులని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

## శ్రీవారి సేవ సదన్‌ను తనిఖీ చేసిన

# టీటీడీ ఇఓ, అదనపు ఇఓ



**తిరుమల,ఆగస్టు 31 (ఆంధ్రపత్రిక):**తిరుమలలోని శ్రీవారి సేవాసదన్ 1, 2 భవనాలను శుక్రవారం సాయంత్రం టీటీడీ ఇఓ జె.శ్యామలరావు, అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇఓ, అదనపు ఇఓ రెండు భవనాలను క్షుణ్ణంగా పరిశీలించి, తిరుమలలో వివిధ విభాగాల్లో సేవలందిస్తున్న శ్రీవారి సేవకుల నమోదు, లాకర్లు, స్కార్ఫ్‌లు, బెడ్‌లు మరియు డ్యూటీల కేటాయింపు, ఆలయ విధులకు సంబంధించిన ఎలక్ట్రానిక్ డిప్ సిస్టమ్, సత్సంగం, ధ్యానం మరియు భజన కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం శ్రీవారి సేవాసదన్-2 లోని జీడిపప్పు వలుచు హాల్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. తరువాత సేవా సదన్ లలో పరిశుభ్రత, శ్రీవారి సేవకుల వసతి, అన్నప్రసాదం, దర్శనం తదితర సౌకర్యాలను ఇఓ, అదనపు ఇఓ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శ్రీవారి సేవకులతో టిటిడి అందిస్తున్న సౌకర్యాలపై వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. శ్రీవారి సేవకులు తమకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఎనలేని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ -2 సత్యనారాయణ, పిఆర్ఓ (ఎఫ్ఏసి) కుమారి నీలిమ, ఏవీఎస్ఓ సాయి గిరిధర్, శ్రీవారి సేవ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com